
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

ఆదివారం 13 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



19

ఆ తొమ్మిది గ్రామాల
సర్వేపై దృష్టి

జిల్లాలో అనాదిగా సర్వే జరగని తొమ్మిది గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొన్న రెవెన్యూశాఖ ఎలాగైనా సరే సర్వే పూర్తిచేసి రెవెన్యూ సెటిల్‌మెంట్ చేయాలని నిర్ణయించింది. డిసెంబర్ నెలాఖరుకు టైటిల్ డీడ్‌లు, పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి వెబ్‌ల్యాండ్‌లో అప్‌డేట్ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం సర్వేయర్లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. సర్వేశాఖ కమిషనర్ చల్లా విజయ్‌మోహన్ ఈ విషయంపై తరచుగా రెవెన్యూ, సర్వే శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రక్రియని వేగవంతం చేయిస్తున్నారు.

- చివరి దశలో రెవెన్యూ సెటిల్‌మెంట్
- ఐదు వేల మంది రైతులకు శాశ్వత లబ్ధికి చర్యలు
- డిసెంబర్ నెలాఖరు లక్ష్యంగా నిర్దేశించుకున్న రెవెన్యూ శాఖ

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

స్పీకర్ కోడెల శివప్రసాదరావు

'వనం మనం'లో మొక్కలు నాటిన కోడెల



19

నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో వనం మనంలో పాల్గొన్న స్పీకర్ కోడెల



రాశీఖన్నా సందడి

గుంటూరులో బిగ్ సి 5వ షోరూం ప్రారంభం

10,11

పురుగులు పట్టిన
బియ్యమా?



గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్ వద్ద గల ఎంఎల్ఎస్ గోడౌన్‌లో బియ్యం బస్తాలను తనిఖీచేస్తున్న మంత్రి పుల్లారావు, డీఎస్‌వో చిట్టిబాబు తదితరులు

19

- మంత్రి ప్రత్తిపాటి ఆగ్రహం
- డిపో నిల్వలో భారీ తరుగుదల
- ఆకస్మిక తనిఖీల్లో బయటపడిన అవకతవకలు
- డీలర్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిలపై చర్యలకు ఆదేశాలు



10,11

క్విట్ ఇండియా ఉద్యమంలో అసువులు బాసిన వీరులకు అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు ఆనందబాబు, జవహర్, ఎమ్మెల్సీ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ తదితరులు

అమరవీరులకు.. వందనం

- నివాళులర్పించిన మంత్రులు జవహర్, ఆనందబాబు
- రణరంగచౌక్‌లో అమరవీరుల సంస్మరణ సభ

ఆక్వా కల్చర్ చెరువులకు 90శాతం సబ్సిడీ

● మత్స్యశాఖ జేడీ శివసామ్రాజ్యం



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ప్రభుత్వం ఇచ్చే భూముల్లో ఎస్సీ, ఎస్టీ రైతులు ఆక్వాకల్చర్ చెరువులు వేసుకోవడానికి 90 శాతం సబ్సిడీ ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ 2017-18లో దీనిని అమలు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ రైతులు కొత్తగా ఆక్వాకల్చర్ చెరువులకు ఫారం పాండ్స్ నిర్మాణం, మరమ్మతు లకోసం 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిలో పాండ్ నిర్మాణానికి రూ. 6 లక్షలు ఇస్తారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ. 5.50 లక్షలు కేటాయించారు. పైపులైను, ఏరతోర్స్, ఇనలేట్, టౌట్లెట్‌ల కింద రూ.50 వేలు కేటాయిస్తారు. దీనిలో రూ. 45 వేలు సబ్సిడీగా ఉంది. ఇన్‌పుట్ ఖర్చుల కింద రూ. 7.75 లక్షలు కేటాయిస్తారు. సబ్సిడీ కింద రూ. 6 లక్షల 97 వేల 500 ఇస్తు న్నారు. చేపల చెరువుకు ఇన్‌పుట్ కాస్ట్ కింద రూ. 3లక్షలు కేటాయిస్తారు. దీనిలో రూ. 2.70 లక్షలు సబ్సిడీగా ఇస్తారు. పది శాతం లబ్ధిదారులు భరించాలి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఇతర పథకాల కిం ద చేపల చెరువులు, దాణా, ఇతర వసతులు కావాల్సిన మత్స్యకారులు క్షేత్రస్థాయిలోని అధికారులు, ఉద్యో గులను సంప్రదించాలి. మత్స్య సహకార సంఘాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి. సబ్సిడీ, ఇతర వివరాల కోసం సెల్ నం: 94408 14735, 79012 51722, 94408 14736, 99891 59638, 81791 79967లలో సంప్రదించాలి.

కుడి ఎడమైతే

● ఎడమ చేతివాటం వారిలోనే సృజనాత్మకత ఎక్కువ

● నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే



చిలకలూరిపేట అర్బన్ : మన సంప్రదాయంలో కుడికి ప్రాధాన్యం ఎక్కువ. ఇక్కడే కాదు..ప్రపంచమంతటా కూడా అంతే! అలాగని ఎడమనూ తీసిపారేయలేం. మానవ శరీరంలో గుండె ఎడమవైపునే ఉంటుంది. అందుకే కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నాడో సినీకవి. ఎడమచేతితో పనిచేసేవారిని తేలిగ్గా తీసిపారేస్తుంటారు. ప్రముఖ విద్య, మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ లెక్క ప్రకారం ప్రపంచంలో ఉన్నత పదవులు అలకరించినవారిలో సగానికి పైగా ఎడమచేతి వాటంవారే. ఆదివారం ప్రపంచ ఎడమచేతివాటం వ్యక్తుల దినోత్సవం (వరల్డ్ లెఫ్ట్ హ్యాండర్స్ డే)సందర్భంగా ప్రత్యేక కథనం... ప్రపంచంలో 13శాతం మంది ఎడమచేతివాటం కలిగినవారే. కుడిచేతివాటవ గల వారు 87 శాతం ఉన్నప్పటికీ ప్రతిభ, సృజనాత్మక రంగాల్లో రాణించే శక్తి సామార్థ్యాలు ఎడమ చేతి వాటం వారిలోనే ఎక్కు వగా ఉంటాయని నాడీ శాస్త్రం చెబుతోంది. జిల్లా జనాభాలో ఆరున్నర లక్షల మంది వరకు ఎడమచేతివాటం ఉన్నవారు ఉంటారన్నది ఓ అంచనా.

వీరందరూ ఎడమచేతి వాటంవారే...

ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోదీ, మహాత్మ గాంధీ, అమెరికా అధ్యక్షులుగా సేవలందించిన అబ్రహాం లింకన్, బిల్ క్లింటన్, ఒబామా, ప్రముఖ వ్యాపార వేత్తలు రతన్‌టాటా, లక్ష్మీమిత్తల్, బిల్‌గేట్స్, క్రికెట్‌లో ప్రపంచ రికార్డులు నెలకొల్పిన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, సౌరభ్‌గంగూలీ, తెలుగు, హిందీ నటీనటులు సూర్యకాంతం, సావిత్రి, బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లు ఎడమ చేతివాటం వారే.

ఇబ్బందులూ ఉన్నాయి..

ఎడచేతి వాటంవారు ఎంతటి గొప్ప వారైనప్పటికీ వారికీ కొన్ని ఇబ్బందులు తప్పవు. సాధారణంగా ఏ వస్తువైనా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేస్తుంటారు. ప్రపంచ జనాభాలో 87 శాతం కుడిచేతి వాటంవారే కావడంతో డ్రైవర్లకు కుడిచేతి వాటానికి అనుకూలంగా హారన్ మొదలైనవి ఉంటాయి. పాఠశాలల్లో విద్యార్థులు కుర్చీలకు కుడిచేతివైపు రాయడానికి వీలుగా అట్ట అమరుస్తారు. అలాంటప్పుడు ఎడమచేతి వాటంవారికి ఇబ్బందులు తప్పవు.

ఎంతో ప్రయత్నించా..

కుడిచేత్తో రాయడానికి చిన్నప్పుడు చాలా ప్రయత్నించాను. కుదరకపోవడంతో ఎడమచేతినే వినియోగించడం అలవాటైంది. ఎడమచేతితో పనులు చేయడం సౌలభ్యంగానే ఉంటుంది. దీని వలన ఎప్పుడూ ఇబ్బంది కలగలేదు.

- జి.భార్గవి, 9వ తరగతి విద్యార్థిని



అలవాటైపోయింది..

ఎడమ చేత్తో పనులు చేయడం చిన్నప్పటి నుంచి అలవాటైంది. పాఠశాలకు వెళ్లాక చేతిరాత కూడా ఎడమ చేత్తోనే అలవాటైంది. చాలా మంది కుడిచేత్తో రాయమని చెప్పినా అలవాటును మార్చుకోలేకపోయాను.

- ఎ.సుజాత, ఉపాధ్యాయురాలు





శ్రీకాంత్‌కు కారు తాళాలు అందిస్తున్న రాయపాటి రంగారావు, ఎస్. కుమార్

షట్లర్ శ్రీకాంత్‌కు కారు బహుమతి


ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆస్ట్రేలియా అస్ట్రేలియన్ ఓపెన్ సిరీస్‌లో విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రాయపాటి రంగరావు చేతుల మీదగా రూ.10 లక్షల విలువ చేసే కారును అందజేశారు. 'ధార్ సీడా' కారును గుంటూరు మహీంద్ర షోరూంలో శనివారం ఏరియా సేల్స్ మేనేజర్ ఎస్.కుమార్, టీడీపీ నాయకుడు రాయపాటి రంగారావు చేతుల మీదగా యువ షట్లర్ శ్రీకాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ మహింద్ర కంపెనీ వారు కారు బహుమతి ఇవ్వడం అభినందనీయమన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ మహింద్ర కంపెనీ తన పట్ల ఇంత అభిమానం చూపటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ తల్లిదండ్రులు రాధాముకుంద, వేంకటశేషకృష్ణ, షోరూం డీలర్ రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 22(ఆగస్టు 24, 25, 26, సెప్టెంబర్ 5, 19, 23 తేదీలు మినహా) నుంచి నవంబర్ 31వ తేదీ వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 12వ తేదీకి ఆదివారం జారీ చేస్తారు.

కాటేజీలు : అక్టోబర్ 6 నుంచి డిసెంబరు 9 వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయం త్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

ద్విచక్రవాహనం ఢీకొని తాపీ కార్మికుడి దుర్మరణం

అమరావతి: మండల పరిధిలోని ఉంగుటూరు రోడ్‌లో ద్విచక్రవాహనంపై వెళ్తూ ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడంతో కుందా పాపయ్య(45) అనే తాపీ కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... తుళ్లూరు మండలం నెక్కల్లులో తాపీ పని చేసుకుంటున్న అతడు స్వగ్రామమైన నర్సరావుపేటకు ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. మార్గమధ్యంలో 14వ మైలు - కంభంపాడు మధ్యలో ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడంతో కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం చనిపోయాడు.

నిద్రిస్తున్న మహిళ మెడలో గొలుసు తెంచుకుని పరారీ

గుంటూరు (కార్పొరేషన్): పట్టపగలు మహిళ మెడలో గొలుసు చోరీకి గురైనట్లు పాత గుంటూరు పోలీసులు తెలిపారు. పాత గుంటూరు యాదవ బజారుకు చెందిన గుమ్మా సామ్రాజ్యమ్మ శనివారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రపోతుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమె మెడలో నానుతాడు తెంపుకుని వెళ్ళిపోయాడు. బాధితురాలు కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు వచ్చారు. ఈ లోగా దొంగ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతి

గుంటూరు(సంగడిగుంట): ఏటుకూరు సమీపంలో స్పృహ కోల్పోయి ఉన్న ఓ యువకుడిని 108 సిబ్బంది గురువారం జీజీహెచ్‌కు తీసుకురాగా శుక్రవారం మృతి చెందాడు.వయసు 30 ఏళ్లు ఉండొచ్చు. 5.6 అంగుళాల ఎత్తున్న ఇతడు నీలం రంగు చొక్కా ధరించి ఉన్నాడు. గుర్తించిన వారు నల్లపాడు పోలీసులను సంప్రదించాలి.

డ్రైనేజీలో పడి యాచకుడు...

నరసరావుపేట లీగల్: చిలకలూరిపేట రోడ్డులో ఎస్‌ఆర్‌కేటీ వద్ద గల డ్రైనేజీ కాల్వలో పడి ఓ యాచకుడు మృతిచెందినట్టు రూరల్‌ఎస్‌ఐ బ్రహ్మం తెలిపారు. రూరల్ పోలీసులు మృత దేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వ్యక్తిని గుర్తించిన వారు తమను సంప్రదించాలని ఎస్‌ఐ కోరారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

అరండల్‌పేట శాఖ, డో.నెం.6-19-49, తాలూకా ఆఫీస్ ఎదురు, గుంటూరు. ఫోన్:0863-2359684

స్వాధీనతా ప్రకటన

[స్థిరాస్తి కొరకు - అనుబంధం IV - రూల్8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు : మెస్సర్స్ సస్ కాటన్ కంపెనీ (యజమానురాలు : శ్రీమతి కొత్త విజయలక్ష్మి), 2) శ్రీమతి కొత్త విజయలక్ష్మి, భర్త : కొత్త సూర్య, 3) శ్రీ కొత్త సూర్య, తండ్రి : కె. కోటేశ్వరరావు, 4) కుమారి కొత్త మాధవిలత, తండ్రి : శ్రీ కొత్త సూర్య ('ఋణగ్రహీతలు'గా పిలువబడే)** వారు చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.26-04-2017 నాటికి రూ.1,81,75,930/- (అక్షరాల ఒక కోటి ఎనభై ఒక్క లక్షల డెబ్బైఐదు వేల తొమ్మిది వందల ముప్పై రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేట్స్ ప్రకారము చెల్లించు తేది నాటికి అయ్యే రేట్స్, ఛార్జీలు మొ॥** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.26-04-2017 న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

(1) బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తులను **ఐటమ్ నెం.1 ని ది.07-08-2017న మరియు ఐటమ్ నెం.2 ని ది.08-08-2017న తేదీలలో స్వాధీనత తీసుకోవడమైనది.**

(2) ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.సదరు ఆస్తులకు సంబంధించి ఎటువంటిలావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.26-04-2017 నాటికి మొత్తం బకాయిసొమ్ము రూ.1,81,75,930/- మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥ కలిపి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏమైనా చెల్లింపులు జరిగిన అందు మినహాయించవలసి ఉన్నది. **ది.07-08-2017** ఆస్తిని స్వాధీనంలోనికి తీసుకొన్న నాటికి **ఐటమ్ నెం.1 కి రూ.1,89,22,956/- (అక్షరాల ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల ఇరవైరెండు వేల తొమ్మిది వందల యాభైఆరు రూపాయలు మాత్రము)** మరియు **ది.08-08-2017** ఆస్తిని స్వాధీనంలోనికి తీసుకొన్న నాటికి **ఐటమ్ నెం.2 కి రూ.1,89,30,551/- (అక్షరాల ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల ముప్పై వేల ఐదు వందల యాభైఒక్క రూపాయలు మాత్రము)** మరియు బకాయి చెల్లించునాటికి **కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం** తదుపరి జమకూడు వడ్డీ మరియు ఖర్చులు వగైరా కలుపుకొని చెల్లించవలసి ఉన్నది.

(3) సెక్షన్ 13 మరియు సబ్ సెక్షన్ (8) ప్రకారం తనఖా ఆస్తులను గడువులోగా విడిపించుకొనుట కొరకు ఋణగ్రహీత తమ దృష్టిని సారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 స్వాధీనత తేది : ది.07-08-2017	ఐటమ్ నెం.2 స్వాధీనత తేది : ది.08-08-2017
ది.23-05-2007 నాటి రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1674/2007 ప్రకారం గుంటూరు జిల్లా, గుంటూరు నుండి ప్రత్తిపాడు రోడ్డు, కోయవారిపాలెం గ్రామము, శ్రీరామ కాటన్ జిన్నింగ్ & ఆయిల్ మిల్స్ రోడ్డు ఎదురు,కోయవారిపాలెం గ్రామములోని డి.నెం.1099/ఏ మరియు 1100/1 నందు శ్రీ కొత్త సూర్య, తండ్రి : కె. కోటేశ్వరరావుకు చెందిన యం॥1.64 సెంట్ల విస్తీర్ణముగల వ్యవసాయేతర ఖాళీభూమికి సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** సర్కార్ డొంక రోడ్డు; **దక్షిణం :** అమ్మకముదారుడు నుండి డి.నెం.1100/1లోని ఓబులశెట్టి వెంకట నారాయణ కొనుగోలుచేసిన భూమి; **పడమర :** పోరంబోకు భూమి; **ఉత్తరం :** అమ్మకముదారుడు నుండి ఓబులశెట్టి వెంకట నారాయణ కొనుగోలుచేసిన భూమి.	ది.27-01-2005 నాటి రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1037/2005 ప్రకారం గుంటూరు, పండరీపురం, స్వాతి బిల్డింగ్స్, బ్లాక్-1, డి.నెం.5-72-58 లోని శ్రీమతి కొత్త విజయలక్ష్మి, భర్త : శ్రీ కె. సూర్యకు చెందిన (మొత్తం 382.50 చ॥గ॥ల విస్తీర్ణములో అవిభాజ్యపు భాగమైన 15 చ॥గ॥లు) కమర్షియల్ షాపుకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఉమ్మడి మెట్లు; **దక్షిణం :** మునిసిపల్ రోడ్డు; **పడమర :** మునిసిపల్ రోడ్డు; **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు షాప్ నెం.జి-1 యొక్క ఆస్తికి మధ్య ఉమ్మడిగోడ.

ప్రదేశం : గుంటూరు
తేది : 08-08-2017

అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్

D.No.3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ,హైదరాబాద్-500027. టెలిఫోన్: 040-23147107, ఫ్యాక్స్: 040-29807791, ఇ-మెయిల్: sbi.18359@sbi.co.in

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూలు 8 (1) క్రింద (స్థిరాస్తి కొరకు)

A/c నం.లు CC-30104490914/TL-30396922907/TL-31670349876

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, కాచిగూడ, హైదరాబాద్-500027 అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత **M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అన్నె నరేంద్ర కుమార్, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర).** నమోదిత కార్యాలయం & ఫ్యాక్టరి నదీంపాలెం శివారు, తుమ్మలపాలెం GP, ప్రత్తిపాడు మండలం, గుంటూరు (ఆం.ప్ర). **హామీదారులు/తనఖాదారులు (1) శ్రీ అన్నె నరేంద్ర కుమార్ తండ్రి శ్రీ కృష్ణమూర్తి,** ఫ్లాట్ నం.102, EMGEE మ్యానర్, జయప్రదాంబ డిగ్రీ కళాశాల ప్రక్కన, సదాశివనగర్, 5వ లైన్, గుంటూరు ఆం.ప్ర. **(2) శ్రీమతి హేమ సుధారాణి భర్త శ్రీ అన్నె నరేంద్ర కుమార్,** ఫ్లాట్ నం.102, EMGEE మ్యానర్, జయప్రదాంబ డిగ్రీ కళాశాల ప్రక్కన, సదాశివనగర్, 5వ లైన్, గుంటూరు ఆం.ప్ర. **(3) శ్రీ జి. శ్రీనివాసరావు తండ్రి శ్రీ పూర్ణ చంద్రరావు,** 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆం.ప్ర-522006. **(4) శ్రీమతి గుంటుపల్లి పద్మజ భర్త శ్రీ జి. శ్రీనివాసరావు,** 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆం.ప్ర-522006. **(5) శ్రీమతి గుంటుపల్లి పద్మావతి భర్త శ్రీ పూర్ణ చంద్రారావు,** 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆం.ప్ర-522006. **(6) శ్రీ N. వేణుగోపాల్‌రావు తండ్రి శ్రీ రంగనాయకులు,** 16-11-740/A/B/1, గడ్డి అన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. **(7) శ్రీ గుంటుపల్లి నాగ రాఘవేంద్రరావు తండ్రి శ్రీ సీతారామయ్య,** 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆం.ప్ర-522006లను అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొ॥వాటితో 11.04.2017 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున బవిష్యత్ వడ్డీ మరియు 10.04.2017 నాటికి నోటీసులో తెలిపిన మొత్తం **రూ.16,13,67,283 (రూపాయలు పదహారుకోట్ల పదమూడులక్షల అరవై ఏడువేల రెండువందల ఎనభై మూడు మాత్రమే)**లను తిరిగి చెల్లించమని కోరుతూ **11.04.2017 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు. **04.05.2017న 'ఆంధ్రప్రభ' మరియు 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో** ప్రచురించబడిన వాటిలో కొన్ని ఎన్వలప్‌లు అందచేయబడక/అన్ అకనాలెడ్జ్‌డ్‌తో తిరిగివచ్చినది.

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు **రూ.7,00,000 (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే)** చెల్లించారు, కాని పైన తెలిపిన నోటీసులో డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని, రూలు 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని బ్యాంక్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **08.08.2017**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు సమయం ఉన్నందున SARFAESI చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు కోరబడుతున్నారు.

"సెక్యూర్డ్ క్రెడిటార్‌చే భరించబడిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు కలుపుకుని అతని యొక్క బకాయి మొత్తాలను సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం అసైన్‌మెంట్, లీజు రూపంలో బదిలీ కొరకు ప్రభుత్వ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుతూ లేదా బహిరంగ ప్రకటన కొరకు ప్రకటన ప్రచురణ తేదీనకు ముందు ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఇవ్వవచ్చును"

I) సెక్యూర్డ్ క్రెడిటార్‌చే లీజు అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో సెక్యూర్డ్ ఆస్తులు బదిలీ చేయరాదు, మరియు

II) ఒక వేళ, ఈ సబ్ సెక్షన్ క్రింద సదరు మొత్తం ఇచ్చే ముందు ఆస్తుల యొక్క లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదేని చర్య తీసుకొనబడినచో, సెక్యూర్డ్ ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు సదరు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎటువంటి తదుపరి చర్య తీసుకొనబడదు.

దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా **06.08.2017 నాటికి రూ. 17,21,12,384/- (రూపాయలు పదిహేడు కోట్ల ఇరవై ఒక లక్షల పన్నెండు వేల మూడు వందల ఎనభైనాలుగు మాత్రమే) +** కాంట్రాక్చువల్ రేట్ వంతున 07.08.2017 నుండి భవిష్యత్ వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు, వగైరాలతో కలిపి పైన తెలిపిన మొత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించుటకు లోబడి ఉంటాయి.

తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ

1) **M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌**కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతో పాటు డి.నం.లు 232, 233/2A ఎ.6.26 సెంట్ల విస్తీర్ణపు ఫ్యాక్టరీ భూమి యావత్తు మరియు క్రింద **(i) నుండి (iv)లో పూర్తిగా వివరించబడినది.**

i) **దాక్యుమెంట్ నం.2413/2005 తేదీ08.08.2005** ప్రకారం నమోదైన **M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌**కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232 మరియు 233/2Aలో ఎ.0.83 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** క్లెయిమంట్స్(కొనుగోలుదారుని) భూమి, **దక్షిణం:** బొమ్మిడాల బ్రదర్స్ భూమి, **తూర్పు:** పొలిమేర డొంక, **పశ్చిమం:** వి. సుబ్బాయమ్మ భూమి.

ii) **దాక్యుమెంట్ నం.2414/2005 తేది: 08.08.2005** ప్రకారం నమోదైన **M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌**కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232లో ఎ.0.69 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: బొమ్మిడాల బ్రదర్స్ భూమి, **దక్షిణం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **తూర్పు:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **పశ్చిమం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి.

iii) **దాక్యుమెంట్ నం.2417/2005 తేదీ08.08.2005** ప్రకారం నమోదైన **M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌**కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232లో ఎ.0.55 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **దక్షిణం:** ఇ.ఉపదేశమ్మ, **తూర్పు:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **పశ్చిమం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి.

iv) **దాక్యుమెంట్ నం.2415/2005 తేదీ08.08.2005** ప్రకారం నమోదైన M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232లో ఎ.1.00 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** బొమ్మిడాల బ్రదర్స్ భూమి, **దక్షిణం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **తూర్పు:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **పశ్చిమం:** ఇ.ఉపదేశమ్మ భూమి.

v) **దాక్యుమెంట్ నం.2416/2005 తేదీ08.08.2005** ప్రకారం నమోదైన M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232లో a) ఎ.1.05 సెంట్లు మరియు b) ఎ.1.00 సెంట్లు మొత్తం ఎ.2.05 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఎ.1.05** సెంట్లకు **సరిహద్దులు: ఉత్తరం:** కె. కోటేశ్వరరావు భూమి, **దక్షిణం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **తూర్పు:** ప్రభుత్వ రోడ్, పశ్చిమం: క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి. **ఎ.1.00 సెంట్లకు సరిహద్దులు: ఉత్తరం:** ఐటం(a)లో ఎ.1.05 సెంట్ల భూమి, **దక్షిణం:** బొమ్మిడాల బ్రదర్స్ భూమి, **తూర్పు:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి, **పశ్చిమం:** క్లెయిమంట్స్ (కొనుగోలుదారుని) భూమి.

vi) **దాక్యుమెంట్ నం.2418/2005 తేదీ08.08.2005** ప్రకారం నమోదైన M/s GSR టెక్స్‌టైల్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన గుంటూరు జిల్లా మరియు ప్రత్తిపాడు సబ్-జిల్లా, తుమ్మలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో నదీంపల్లి గ్రామం వద్దగల దానిపై నిర్మించిన భవనాలతోపాటు డి.నం.232లో ఎ.1.14 సెంట్ల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** క్లెయిమంట్స్(కొనుగోలుదారుని) భూమి, **దక్షిణం:** ఇ.ఉపదేశమ్మ భూమి, **తూర్పు:** క్లెయిమంట్స్(కొనుగోలుదారుని) భూమి, **పశ్చిమం:** ఇ.ఉపదేశమ్మ భూమి

2) **దాక్యుమెంట్ నం.891/1999 తేది 22.04.1999** ప్రకారం నమోదైన **శ్రీమతి గుంటుపల్లి పద్మావతి**కి చెందిన గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, గుంటూరు కార్పొరేషన్ ఏరియా పరిధిలో బృందావన్ గార్డెన్స్, 6వ లైన్, బ్లాక్ నం.21, గుంటూరు మున్సిపల్ వార్డ్ నం.4/C, డి.నం.28 (ఎ.1-40 సెంట్లు), నల్లపాడు గ్రామం వద్దగల TS No.1713/2, అసెస్‌మెంట్ నం.394301, మున్సిపల్ డోర్ నం.3-28-48 కలిగిన దానిపై నిర్మించిన RCC ఇల్లు మరియు 100.2/9 చ.గజాలు లేదా 83.65 చ.మీ. విస్తీర్ణపు భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** కె. పద్మ భర్త చంద్రమౌళి ఇల్లు-26', **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్-26'-6", **తూర్పు:** వల్లభనేని రాజేంద్రప్రసాద్ ఇల్లు-34-6', **పశ్చిమం:** 40 అడుగుల వెడల్పు రోడ్-34'-3".

3) **విక్రయ డీడ్ దాక్యుమెంట్ నం.5637/2010** ప్రకారం నమోదైన **శ్రీమతి గుంటుపల్లి పద్మావతి**కి చెందిన గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణా నగర్ (కృష్ణానగర్ పార్క్ ఏరియాకు దగ్గరలో), 2వ లైన్, నల్లపాడు గ్రామం (డి.నం.32/E) వద్దగల, నం.3-29-43 కలిగిన ప్లాట్‌పై నిర్మించిన 540 చ.గజాల మొత్తంలో 72 చ.గ. అవిభాజ్య వాటా భూమితోపాటు "మహేంద్ర రెసిడెన్సి"లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో ఉన్న 600 చ.అ. విస్తీర్ణపు ఫ్లాట్ నం.001 యావత్తు మరియు **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** పి. బాలత్రిపుర సుందరి శేషమాంబ ఆస్తి, **దక్షిణం:** 30' వెడల్పు కార్పొరేషన్ రోడ్, **తూర్పు:** ఎ. సూర్యనారాయణమూర్తి ఆస్తి, **పశ్చిమం:** కోట రామారావు ఆస్తి. ఫ్లాట్ **సరిహద్దులు: ఉత్తరం:** పార్కింగ్ ఏరియా, **దక్షిణం:** అపార్ట్‌మెంట్ ఖాళీ ఏరియా, **తూర్పు:** పార్కింగ్ ఏరియా, **పశ్చిమం:** అపార్ట్‌మెంట్ ఖాళీ ఏరియా.

4) **దాక్యుమెంట్ నం.2946/2011 తేది: 06.04.211** ప్రకారం నమోదైన **శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌**కు చెందిన గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తమపట్నం గ్రామం వద్దగల డి.నం.లు 384/1C & 384/1D, ఎ. 1.00 సెంట్లు లేదా 0.405 హెక్టార్ల విస్తీర్ణపు మార్పిడి చేసిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు ఉత్తరం:** విదాదల శివ భూమి, **దక్షిణం:** బైర నాగేశ్వరరావు భూమి, **తూర్పు:** బైర జయపతి భూమి **పడమర:** అచుకోల చిన్నకేశవులు భూమి.

5) **దాక్యుమెంట్ నం.4490/2006 తేది: 0310.2006** ప్రకారం నమోదైన **శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌**కు చెందిన గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవిన్యూ డివిజన్, చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తమపట్నం గ్రామం వద్దగల డి.నం.లు 383/2A, 383/2C1, 383/2C2 మరియు 383/2C3, ఎ.2.85 సెంట్ల విస్తీర్ణపు మార్పిడి చేసిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** దేవిరెడ్డి రామచంద్రుడు & తోట కోటేశ్వరరావు భూమి, **దక్షిణం:** అచుకోల చిన్నకోశవులు & ఇతరుల భూమి, **తూర్పు:** విదాదల సాంబశివరావు & ఇతరుల భూమి, **పశ్చిమం:** పొలిమేర డొంక.

RDo, నరసరావుపేట వారిచే ప్రొసీడింగ్స్ నం.D.Dis.7966/2013-A తేది: 14.11.2013 ప్రకారం ఎ.3.85 సెంట్ల మొత్తం భూమిలో ఎ.3.76 సెంట్ల భూమి వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమికి మార్చబడింది.

6) శ్రీ జి. నాగ రాఘవేంద్రరావుకు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, రెడ్డిపాలెం GP, గుంటూరు శివారు వద్దగల, డి.నం.252/A (ఎ.3.84 సెంట్లు)లో 224 చ.గజాల విస్తీర్ణపు నివాసిత ప్లాట్ నం.8 యావత్తు మరియు క్రింద (ఎ) మరియు (బి)లో పూర్తిగా వివరించబడింది.

a) **దాక్యుమెంట్ నం.2794/1998 తేది: 08.05.1997** ప్రకారం నమోదైన **శ్రీ జి. నాగ రాఘవేంద్రరావు**కు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, రెడ్డిపాలెం GP, గుంటూరు శివారు వద్దగల డి.నం.252/A (ఎ.3.84 సెంట్లు)లో 192 చ.గజాల విస్తీర్ణపు నివాసిత ప్లాట్ నం.8 తూర్పువైపు యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.6-24అడుగులు, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు-24, **తూర్పు:** ప్లాట్ నం.లు 10 & 11-72అడుగులు, **పడమర:** సి. సత్యబాబు - 72అడుగులు, నుండి కొనుగోలు దారుచే కొనబడిన ప్లాట్.

b) **దాక్యుమెంట్ నం.2792/1998 తేది: 08.05.1997** ప్రకారం నమోదైన **శ్రీ జి. నాగ రాఘవేంద్రరావు**కు చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, రెడ్డిపాలెం GP, గుంటూరు శివారు వద్దగల డి.నం.252/A (ఎ.3.84 సెంట్లు)లో 32 చ.గజాల (64 చ.గజాల మొత్తంలో విక్రయించిన తరువాత 32 చ.గజాలు) విస్తీర్ణపు నివాసిత ప్లాట్ నం.8 పడమరవైపు యావత్తు మరియు **సరిహద్దులు ఉత్తరం:** ప్లాట్ నం.6-8అడుగులు, **ఉత్తరం:** 30అడుగుల వెడల్పు రోడ్డు-8అడుగులు, **తూర్పు:** సి.రమేష్ -72 అడుగులు, నుండి కొనుగోలు దారుచే కొనబడిన ప్లాట్. **పశ్చిమం:** కృష్ణారావు-72అడుగులు విక్రయదారుచే విక్రయించబడిన ప్లాట్ నం.9.

తేది: 08.08.2017, ప్రదేశం: క్యాంప్: గుంటూరు

నం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

న్యూటన్స్‌లో ఈసీఆర్‌టీఈఎస్‌ఎం-17 సదస్సు

మాచర్ల: పట్టణ సమీపంలోని న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో శనివారం 10వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్ ఇన్ ఇంజనీరింగ్ సైన్సు, మేనేజ్‌మెంట్ (ఈసీఆర్ టీఈఎస్‌ఎం-17)ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్ శర్మ, డాక్టర్ జీవీ ప్రవీణ్ హాజరై విద్యార్థుల్లోని మేధాశక్తి, ఆలోచనా విధానాన్ని కొత్త విషయాలను ఎన్నుకోవడం వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ నాగార్జునరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేంద్రరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దయనీయంగా బ్రహ్మానందపురం తండా

గ్రామంలో అధ్వాన పారిశుధ్యం

కనీస వసతులకు ఆమడదూరం




మురికి కూపాలుగా అంతర్గత రహదారులు

బజార్లలో నడవాలంటే నరకమే



పనిపై బజారుకు వద్దామంటేనే భయంగా ఉంది. అంతర్గత రహదారులు బురదమయంగా మారడంతో నడవాలన్నా నరకం కనిపిస్తోంది. రాత్రి వేళ బయటకు వచ్చే సాహసం చేయలేకపోతున్నాం. చిన్నారులు, వృద్ధులు జారిపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.

- మూఢావత్ స్వామి



నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంకు

(విజయపురిసౌత్)

మాచర్ల మండలంలోని బ్రహ్మానందపురం తండాలో దయనీయ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ప్రభుత్వం ప్రవేశం పెడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలు తండావాసుల దరిచరడం లేదు. కనీస వసతులకు నోచుకోక యేళ్ల తరబడి ఇబ్బందులను ఎదుర్కుంటూనే ఉన్నారు. సుమారు ఇక్కడ 500కు పైగానే జనాభా నివసిస్తున్నారు. గ్రామంలో ఒకట్రెండు సీసీ రోడ్లు మాత్రమే ఉండగా, మిగతా రహదారులన్నీ అధ్వానంగా ఉన్నాయి. మట్టి రోడ్లు కావడంతో వర్షం పడినపుడు గుంతలు ఏర్పడి మురుగు నిల్వ ఉంటుంది. కనీసం నడిచేందుకు వీలు లేకుండా ఉన్నాయి. ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సిందే. సైడు డ్రైనేజీలు లేకపోవడంతో గృహాల్లో వినియోగించిన నీరు వీధుల్లో చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని తండావాసులు అంటున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయి. కాగా, గ్రామంలోని వాటర్ ట్యాంకు నుంచే గ్రామంలో అధిక మంది నీటిని వినియోగించుకుంటుంటారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారడంతో ప్రైవేటు బోర్ల నుంచి నీటిని పట్టుకోవాల్సి వస్తోంది. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రహరీ సదుపాయం లేకపోవడంతో రాత్రివేళ పశువులు చేరుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది. వాటర్ ట్యాంకు నిరుపయోగంగా మారడంతో నీటి కష్టాలను ఎదుర్కొంటున్నాం. అధికారులు ట్యాంకును వినియోగంలోకి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించాలి. సైడు డ్రెయిన్లు లేకపోవడంతో గృహాల ముందు మురుగునీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది.

- కరెంటోత్ పాండునాయక్

చెంచుకాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి



చెంచులతో మాట్లాడుతున్న చలమారెడ్డి

న్యూచెంచుకాలనీ (విజయపురిసౌత్): మాచర్ల మండలంలోని న్యూ చెంచుకాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. శనివారం ఆయన గ్రామస్థులతో సమావేశమయ్యారు. కాలనీలో నీటి సమస్య పరిష్కారంతో పాటు నూతన గృహాలు మంజూరయ్యేలా చూస్తానని ఆయన చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిప్పించాలని చెంచులు కోరగా, ఫారెస్ట్ అధికారులతో చర్చించి తగిన న్యాయం చేస్తానని అన్నారు. అనంతరం టీడీపీ నేత చావిటి పెద అంకాలు కుమారుడు నరసింహ, లక్ష్మి తిరుపతమ్మ వివాహానికి శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, వైస్ చైర్మన్ గుండాల శ్రీను, చిన శ్రీను, వారాల రామారావు, పెరుమాల శ్రీను, ఎరుపల్లి వెంకటేశ్వర్లు, ఆడెపు కోటయ్య, దేవరశెట్టి చిన బ్రహ్మం, రామారావు, డేరంగుల కాశయ్య తదితరులున్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న శ్రీనివాసరెడ్డి

విజయపురిసౌత్: మండలంలోని పశువేముల గ్రామంలో శ్మశాన వాటిక ఏర్పాటుకు టీడీపీ యువనేత కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు. సుమారు రూ. 10 లక్షల ప్రభుత్వ నిధులతో 52 సెంట్లలో శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాంపౌండ్ వాల్, బోరు, ప్రత్యేకగది నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నేరేటి వీరాస్వామి యాదవ్, సర్పంచ్ దోసపాటి అంజయ్య, ఎంపీటీసీ గురవమ్మ, వార్డు మెంబర్ పండ్ల చిన శ్రీను, ఉప్పలపాటి దాసయ్య, పోచమళ్ల బాబు, దోసపాటి పెద కాశయ్య, కొత్తపల్లి దుర్గయ్య, కటికల రవి, పేరుమాల చిన కోటయ్య, కర్రా అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక

మాచర్ల రూరల్: పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శనివారం బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా జంగాల సింగరయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె జమాల్‌సైదా, ప్రధాన కార్యదర్శిగా కట్టమూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి, అధికార ప్రతినిధిగా చల్లా వెంకటగురవయ్య, కోశాధికారిగా జఠావత్ శ్రీనునాయక్, మహిళా అధ్యక్షురాలిగా యరమాల అచ్చమ్మ, న్యాయ సలహాదారిగా జయానందరావు ఎన్నికయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టిపాలెం వెంకటేష్ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది.



బీఎస్పీ రాష్ట్ర నూతన కార్యవర్గం

ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో శ్రీకృష్ణాష్టమి

గురజాల: పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో శనివారం యాదవ సంఘ నేతలు శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దాదిన బోయిన ఏడుకొండలు, డివిజన్ యువజన అధ్యక్షుడు జేపీ యాదవ్, మంచి కాటమరాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, మురారి, పెద్ద శ్రీను, మల్లికార్జున, సంకుల లక్ష్మినారాయణ, మంచి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న యాదవ సంఘ సభ్యులు

ఎన్‌ఎంయూ జెండా ఆవిష్కరణ

మాచర్లటౌన్: ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు శనివారం పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీ వద్ద యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌ఎంయూ ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రరెడ్డి, లక్ష్మారెడ్డి, మురారి, రత్నం, రాము, రవి, నరసింహారావు, సైదా, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసరెడ్డి



మాచర్ల రూరల్: మాచర్ల ఎంపీడీవోగా బండి శ్రీనివాసరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కృష్ణా జిల్లా మువ్వ ఈవోపీఆర్డీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు కార్యాలయ సూపరింటెండెంట్ సురేష్ విజయ్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.



ఆఫీసర్స్ వాయిస్

డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు

మున్సిపల్ కమిషనర్ గిరికుమార్



మాచర్ల రూరల్: బ్రహ్మ నాయుడు చెరువు సమీపంలోని 20 ఎకరాలలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం రెవెన్యూ శాఖాధికారులు స్థలం కూడా చూపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు దేవాళమ్మ చెరువులో నీటిని నిల్వ ఉంచేందుకు చర్యలు చేపట్టాం. పుర ప్రజలు బకాయిలను చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పాటునందించాలి.

మాచర్ల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	9849904027
ఎంపీడీవో	7032983499
ఎంఈవో	9949510713
మున్సిపల్ కమిషనర్	9849905838
మాచర్ల పట్టణ సీఐ	9440796240
రూరల్ సీఐ	9440796229
పట్టణ ఎస్ఐ	8333955962
పట్టణ ఎస్ఐ	8333014489
రూరల్ ఎస్ఐ	9440796241
ఆర్టీసీ డీఎం	9959225432
విద్యుత్ శాఖ డీఈ	9440812260
దేవాదాయ శాఖ ఈవో	9000756497
ఎక్సైజ్ సీఐ	9440902487
అగ్నిమాపక శాఖాధికారి	9701368988
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121419
ఈవోపీఆర్డీ	9848727127
ఏపీవో	8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళదుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

టీడీపీ పట్టణస్థాయి సమీక్షా సమావేశంలో చలమారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చలమారెడ్డి

మాచర్ల: ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచరాన్ని తిప్పికొట్టండంటూ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పట్టణస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులు వినియోగించుకునేలా చూడాలన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ఏదైనా సమస్యుంటే పార్టీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి పాలవుతాడనే భయంతో ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో వేముల దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్, అబ్దుల్ జలీల్, షేక్ మోసిన్, బాదన్‌బాయి, దేవరశెట్టి బ్రహ్మం, అనంతరాములు, బండ్ల బజారు జాని, ఆంజనేయులు, బాదన్‌బాయి, భాస్కరరెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల చిత్రపటాల అందజేత



చిత్రపటాలను అందిస్తున్న ఎంపీపీ పార్వతమ్మ తదితరులు

మాచర్లటౌన్: మదర్‌థెరిస్సా సేవా సమితి సభ్యులు మాచర్ల పట్టణంలోని భవితా కేంద్రానికి శనివారం స్వాతంత్ర్య సమరయోధులు, రాష్ట్ర నేతల చిత్రపటాలను అందజేశారు. ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటిరెడ్డి, అందుగుల చంద్రయ్య, వేముల నాగయ్య, పాపిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా మిర్చి నారు కొనుగోలు

రెంటచింతల: కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పొలం పనులు ఊపందుకున్నాయి. వివిధ రకాల పైర్లను సాగు చేయడానికి రైతులు ఉద్యుక్తులవుతున్నారు. ముందుగా కొంత మంది పత్తిని సాగు చేశారు. ఎండిపోతున్న పత్తి మొక్కలకు కురిసిన వర్షాలు జీవం పోశాయి. తాజాగా వివిధ నర్సరీల వద్దకు వెళ్లి భారీగా మిర్చి నారును కొనుగోలు చేశారు. ఒక ట్రేలో ఉండే 100 మొక్కల ఖరీదు రూ.70కు విక్రయిస్తున్నారు. తేజ, సింజెంటా, 341, నెంబర్ 5, 273 తదితర రకాలకు చెందిన మొక్కలను కొనుగోలు చేస్తున్నారు. ఎకరానికి 145 నుంచి 155 ట్రేల దాకా ఉపయోగిస్తున్నారు. కిందటేడాది మిర్చి రైతుల భయాలు వెన్నాడుతూనే ఉన్నాయి. మిర్చిని సాగు చేసిన ప్రతి రైతు ఆర్థికంగా నష్టపోయారు. ఈ తరుణంలో రైతులు భయం భయంగానే నారును కొనుగోలు చేస్తున్నారు.



మిర్చి నారు

రైలు గేటు పడిందంటే.. పద్మవ్యూహమే!!





మాచర్ల రూరల్: పట్టణంలో రైలు గేటు పడితే ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. వందల సంఖ్యలో వాహనాలు నిలిచి పోతుండడంతో క్రమబద్ధీకరణకు అరగంటకు పైగా పడుతోంది. ఇరువైపులా సుమారు అరకిలోమీటరుకు పైగానే వాహనాలు స్తంభించిపోతున్నాయి. ఇక భారీ వాహనాలతో ఇటుగా ప్రయాణించే వాహనదారుల ఇబ్బందులు అంతా ఇంతాకాదు. ఉదయం 5.30కు, 11 గంటలకు, మధ్యాహ్నం 1.15, సాయంత్రం 4.30, రాత్రి 9.15 గంటలకు రైలు గేటు వేస్తున్నారు. ఉదయం 5.30 గంటల సమయంలో ట్రాఫిక్‌కు పెద్ద ఇబ్బందిగా లేకపోయినప్పటికీ, తరువాత గేట్లు వేస్తుండడంతో సమస్య తలెత్తుతోంది. గేటు ప్రాంతంలో ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని పలుమార్లు పాలకులు, రైల్వే అధికారులకు ప్రజలు విన్నవించుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

వీఆర్వోలకు పదోన్నతి కల్పించాలి: జిల్లా అధ్యక్షుడు సూరేపల్లి



విలేకరులతో మాట్లాడుతున్న రాజశేఖర్

మాచర్ల రూరల్: వీఆర్వోలకు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు కల్పించాలని వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు సూరేపల్లి రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వీఆర్వోలుగా ఎన్నో యేళ్లుగా పనిచేస్తున్నప్పటికీ పదోన్నతులు కల్పించడం లేదన్నారు. 2012-14 బ్యాచ్ వారికి ల్యాండ్ గుర్తింపు విధానంపై శిక్షణ ఇవ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 800 మంది దాకా వీఆర్వోలు ఉన్నారని, వీరిలో 300 మందికి సినియారిటీ ఉన్నప్పటికీ పదోన్నతులు రాక అల్లాడిపోతున్నారని అన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ ఉన్నారు.

చెట్టును ఢీకొన్న కారు...

12 మందికి గాయాలు

● డ్రైవర్ మంచినీళ్లు తాగుతుండగా అదుపుతప్పిన వాహనం




ప్రమాదంలో గాయపడిన వర్ష, వేళాంగిణిరెడ్డి

పాకాలపాడు (సత్తెనపల్లి రూరల్): కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో 12 మందికి గాయాలైన సంఘటన మండలంలోని పాకాలపాడు సమీపంలో శనివారం జరిగింది. క్షతగాత్రులు తెలిపిన వివరాల ప్రకారం... అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు పేరేచర్ల వద్ద గల మల్లవరంలో వివాహానికి కారులో వచ్చారు. అనంతరం తాళ్ళచెరువు తిరిగి వెళుతుండగా పాకాలపాడు సమీపంలోకి రాగానే డ్రైవర్‌కు దప్పిక వేసింది. దీంతో వాహనాన్ని స్లో చేసి మంచినీరు తాగుతుండగా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ప్రమాదంలో కారు పల్టీలు కొట్టి పక్కనున్న పొలాల్లోకి దూసుకెళ్ళింది. కారు నుజ్జునుజ్జవటంతోని చిన్నపరెడ్డి, దొండేటి వర్ష, హర్షిత, సంహిత, మానస, మరియరాణి, రాజా, భాస్కరరెడ్డి, వేళాంగిణిరెడ్డి, శౌరీలు, మేరీ, ఇన్నారెడ్డిలకు గాయాలయ్యాయి. ఆ మార్గంలో వెళుతున్నవారు ప్రమాదాన్ని గమనించి క్షతగాత్రులను ఆటోలలో సత్తెనపల్లి ఏరియా వైద్యశాల, ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చిన్నపరెడ్డి, వర్ష, వేళాంగిణిరెడ్డి, శౌరీలు, మేరీ, ఇన్నారెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాపాయం ఎవరికీ లేకపోవటంతో బంధువులు, కుటుంబసభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై నజీర్‌బేగ్ ఏరియా వైద్యశాలకు వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించారు. సంఘటనపై విచారణ చేపట్టినట్లు చెప్పారు.



చెట్టును ఢీకొట్టి పొలాల్లోకి పల్టీలుకొట్టి ధ్వంసమైన కారు

వ్యవసాయ శాఖ ఏవోలు, ఏడీలకు పదోన్నతులు

(ఆంధ్రజ్యోతి, గుంటూరు)

నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జోన్‌లోని వ్యవసాయశాఖ ఏవోలు, ఏడీలకు పదోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ ఆదేశాలు ఇచ్చారు. మండల వ్యవసాయశాఖ అధికారులుగా పని చేస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన ప్రవీణ (అచ్చంపేట), శ్రీనివాసరావు (చిలకలూరిపేట), నెల్లూరు జిల్లాలో పని చేస్తున్న దేవసేనమ్మ, అనిత, కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లుగా పదోన్నతులు కల్పించారు. వీరిలో చిలకలూరిపేటలో పని చేస్తున్న శ్రీనివాసరావు మినహా మిగిలిన వారు ఏడీలుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా బల్లికురవలో పని చేస్తున్న రవిబాబు, ఒంగోలు జేడీ కార్యాలయంలో పని చేస్తున్న సునీతలు ఏవోల నుంచి ఏడీలుగా పదోన్నతులు పొందుతున్నారు.

ఏడీలకు పదోన్నతులు

డివిజన్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లుగా పని చేస్తున్న నున్నా వెంకటేశ్వర్లు (గుంటూరు), ఐ..మురళీ (పర్చూరు)లకు డిప్యూటీ డైరెక్టర్లుగా (డీడీ) ప్రమోషన్ ఇచ్చారు. నున్నా వెంకటేశ్వర్లును గుంటూరులోని వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఐపాడ్ విభాగంలో డీడీగా నియమించారు. పర్చూరులో పని చేస్తున్న మురళిని కడప జిల్లా ఆత్మ పీడీగా బదిలీచేశారు. గుంటూరు జిల్లాలో పని చేస్తున్న ఏడీ రామాంజనేయులు (పిడుగురాళ్ల), ప్రకాశం జిల్లాలో పని చేస్తున్న మాలకొండారెడ్డి (అద్దంకి), సుబ్రమణ్యం (దర్శి), రత్న ప్రసాద్ (ఒంగోలు) పదోన్నతుల జాబితాలో ఉన్నారు.

గుంటూరు ఏడీ పోస్టుకు తీవ్రమైన పోటీ

వ్యవసాయశాఖ గుంటూరు డివిజన్ ఏడీ పోస్టుకు తీవ్రమైన పోటీ ఏర్పడింది. ఇక్కడ పని చేస్తున్న నున్నా వెంకటేశ్వర్లుకు పదోన్నతి కల్పించి కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేశారు. చిలకలూరిపేటలో పని చేస్తున్న ఏవో శ్రీనివాసరావు ఏడీగా పదోన్నతి పొందారు. గుంటూరు ఏడీగా శ్రీనివాసరావును నియమించాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సిపార్సు చేశారు. ఈ పోస్టుకు బల్లికురవలో పని చేస్తూ పదోన్నతి పొందిన రవిబాబును నియమించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు సిఫార్సు చేశారు. ఇంకా ఈ పోస్టును భర్తీ చేయలేదు. వట్టిచెరుకూరు ఏవో శ్రీనివాసరావును ఇన్‌చార్జిగా నియమించారు.

జీవో 64పై స్టేతో అంతరాయం...?

వ్యవసాయశాఖలో విద్యార్హత పత్రాల వ్యవహారంపై రాష్ట్రవ్యాప్తంగా వివాదం నడుస్తోంది. ప్రభుత్వం దీనికి సంబంధించిన జీవో 64ను విడుదల చేసింది. ఈ జీవోపై ఏజీబీఎస్సీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ జీవో నిలిపివేస్తూ శుక్రవారం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో వ్యవసాయశాఖలో జరుగుతున్న పదోన్నతులపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోర్టు జోక్యం చేసుకోవడంతో ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ విద్యను పూర్తిచేసి ఉద్యోగం చేస్తున్న అధికారులకు పదోన్నతులు ఇవ్వాలా లేదా అనే సంశయం నెలకొంది.

డీసీసీబీ 51 సెక్షన్ భోక్తలకు వెంటనే నోటీసులు: డీఆర్వో


ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ)లో 51వ సెక్షన్ దర్యాప్తు నివేదికపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఆర్వో కొసనా నాగబాబు ఆదేశించారు. జేసీ ఆధ్వర్యంలో జరిగిన దర్యాప్తు నివేదికపై సర్‌చార్జ్ నోటీసులను కలెక్టర్ జారీ చేయాల్సి ఉంది. ఇప్పటికే సహకార శాఖ కమిషనర్ నుంచి దర్యాప్తు నివేదిక కలెక్టరేట్‌కు అందింది. మొదటి దశలో జిల్లా సహకార శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిలో భాగంగా సర్‌చార్జ్ నోటీసులను ఇవ్వబోతున్నారు. దీనికి సంబంధించి డీసీవో కార్యాలయం ఏవో నాగశ్రీనివాస్ శనివారం కలెక్టరేట్‌లో డీఆర్వో నాగబాబుతో చర్చించారు. ఈ నెల 16 తరువాత వెంటనే నోటీసులు ఇవ్వాలన్నారు. ఈ లోపు సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించాలన్నారు. అసెంబ్లీలో ఈ అంశం చర్చకు వచ్చిందని, ఇప్పటికే దర్యాప్తు నివేదికపై చర్యలు తీసుకోవడం జాప్యమైందని డీఆర్వో పేర్కొన్నారు. వెంటనే నోటీసులు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని డీఆర్వో స్పష్టం చేశారు. ఏవో శ్రీనివాసరావు మాట్లాడుతూ రికార్డులు పరిశీలించి సర్‌చార్జ్ నోటీసులు తయారు చేస్తున్నట్లు చెప్పారు.

నంద్యాల ఫలితాల తర్వాత జగన్ అఘాయిత్యం చేసుకుంటాడేమో...!

● టీడీపీ నేత కనపర్తి వ్యాఖ్య

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఆవేశపూరిత ప్రసంగాలు చూస్తుంటే ఎన్నికల ఫలితాల తరువాత ఏదైన అఘాయిత్యానికి పాల్పడతారేమోనని అనుమానంగా ఉందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం గుంటూరులో ఆయన మాట్లాడుతూ జగన్ పూర్తి డిప్రెషన్‌లో ఉన్నాడనీ, వెంటనే చికిత్స అందించాల్సిన అవసరముందని ఎద్దేవా చేశారు. జగన్ ప్రసంగాలపై ఎన్నికల కమిషన్, పోలీసులు ఇంతవరకు సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. సామాన్యులకు ఒక చట్టం, నాయకకు ఓ చట్టం ఉంటుందా అంటూ ప్రశ్నించారు. తన వద్ద డబ్బులేవని మాట్లాడుతున్న జగన్ అవినీతి అక్రమాల కేసులో సంవత్సరాల తరబడి జైల్లో ఎందుకున్నాడో ఆ పార్టీ వారు సమాధానం చెప్పాలని కనపర్తి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

అట్టహాసంగా.. దసరా ఉత్సవాలు



- లక్ష కుంకుమార్చన టికెట్లు రుసుములో మార్పు లేదు
- నాలుగుకోట్లకు పైగా వ్యయం ● ఎక్కడా దుబారా చేసేది లేదు
- భక్తులకు అసౌకర్యం కలిగించం ● దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఏవో ఎ.సూర్యకుమారి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రానున్న దసరా ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహిస్తామని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎ.సూర్యకుమారి చెప్పారు. దసరా ఉత్సవాలలో నిర్వహించే ప్రత్యేక లక్ష కుంకుమార్చన రుసుములలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఊరేగింపులలో ప్రత్యేకత కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. శనివారం ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో దసరా ఉత్సవాలు, ఇతర అంశాలపై మాట్లాడారు...

? ఈసారి దసరా ఉత్సవాల్లో ప్రత్యేకతలేమైనా ఉన్నాయా

● ఈసారి దసరా ఉత్సవాలలో ప్రత్యేకతలు తప్పనిసరిగా ఉంటాయి. ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఈసారి కొండపై ఉన్న చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని కూడా ఊరేగింపులోకి తీసుకురావాలని అనుకుంటున్నాం. ఇంతవరకు చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని ఎవరూ ఊరేగింపులోకి తీసుకురాలేదు. ప్రత్యేకంగా ఊరేగింపులో వినియోగించేందుకు కంచి నుంచి ప్రత్యేకమైన గొడుగులు, పూణే నుంచి కూడా ప్రత్యేకమైన గొడుగులను తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. పశ్చిమబెంగాల్ నుంచి గర్భ నృత్య బృందాన్ని కూడా రప్పించి ప్రదర్శన ఇప్పించాలని చూస్తున్నాం. అర్జున వీధిలో ఉత్సవాన్ని ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని అనుకుంటున్నాం. కోలాట బృందాలు, ఇతరత్రాకళాబృదాలను పెద్ద సంఖ్యలో రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం... తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అనుకుంటున్నాం, లేజర్‌షో నిర్వాహకులతో కూడా మాట్లాడుతున్నాం.

? దసరా ఉత్సవాలలో లక్షకుంకుమార్చన రుసుములను నిర్ణయించారా

● దసరా ఉత్సవాల్లో లక్ష కుంకుమార్చన రుసుములు కిందటేడాదివే. ఈ వారంలోనే ఆన్‌లైన్‌ద్వారా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించడానికి ప్రయత్నిస్తున్నాం. మరోవైపు మీ సేవా కేంద్రాల వారితో కూడా సంప్రదిస్తున్నాం. వారితో ఒప్పందం కుదిరితే, ఆలయంలో ప్రతి షిఫ్ట్‌కు ఎంతమంది భక్తులను అనుమతించగలమో చూసి ఆమేరకు టికెట్లను బుకింగ్‌కోసం విడుదల చేయాలని చూస్తున్నాం. టికెట్ బుకింగ్ కోసం భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం. దీని పై ఇంకా ఆలోచన చేస్తున్నాం. లక్ష కుంకుమార్చన ప్రత్యేక రుసుం సాధారణ రోజుల్లో రూ.3000. మూల నక్షత్రం నాడు రూ.5000 చొప్పున రుసుం ఉండనున్నది. ఒక్కో షిఫ్ట్‌కు 200 నుంచి 250మంది దంపతులను అనుమతించే అవకాశం ఉంటుంది.

? దసరా ఉత్సవాలలో ఎంత మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు

● సాధారణంగానే ఇప్పుడు రోజుకు 30 వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఇటీవల ముగిసిన శాకంబరీ ఉత్సవాలలో చివరిరోజున 55 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్ర, ఆదివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.ఈ దృష్ట్యా దసరా ఉత్సవాలలో కనీసం రోజుకు లక్షమంది వస్తారని అంచనా వేస్తున్నాం.

?రూ.300 టికెట్ ధరను తగ్గిస్తున్నారా

● ఇటీవల జరిగిన శాకంబరీ ఉత్సవాల సమయంలో కొందరు భక్తులు రూ.100 టికెట్ కొనుగోలు చేసి దర్శనం చేసుకుని, అమ్మవారిని మరింతగా చూడాలన్న ఆసక్తితో రూ.300 టికెట్ కొనుగోలు చేసి అమ్మవారి దర్శనానికి వెళ్ళారు. భక్తులు రూ.300 రుసుంకు అలవాటుపడ్డారు. వాస్తవంగా కిందటిసారి రుసుం రూ.500 చేయాలని అనుకున్నాం. అయితే ఒత్తిడి రావడంతో రూ.300 చేశాం. దీనిపై ప్రభుత్వమే ఉత్తర్వులు ఇచ్చింది. మేం పెం చింది కాదు. ఆనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా నోటిమాటగా రూ.300కు ఆమోదం తెలిపారు. దానిపై ఇంతవరకు రాతపూర్వకంగా ఏదీ లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే రూ.300 టికెట్‌ను కొనసాగించాలనే అనుకు ంటున్నాం, భక్తులు కూడా అలవాటుపడ్డారు. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటే దానిని అమలు చేస్తాం..

?అమ్మవారి హుండీ ఆదాయం పెరిగిందా?

● అమ్మవారి హుండీ ఆదాయం గతం కంటె పెరిగింది, వాస్తవంగా ఆలయానికి ఆదాయం హుండీ, టికెట్ దర్శనాల ద్వారానే ఎక్కువగా వస్తుంది. హుండీ ఆదాయం సగటున రోజుకు 5 నుంచి 6 లక్షల మేరకు వస్తోంది, దసరా ఉత్సవాలలో మరింత పెరగవచ్చు. శాకంబరి ఉత్సవాలలో టికెట్ దర్శనం ద్వారా రూ.20లక్షలు ఆదాయం వచ్చింది. దసరా ఉత్సవాలలో మరింతగా భక్తులు టికెట్ కొనుగోలు చేస్తారనుకోవచ్చు.

?అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులున్నాయా

● అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులు ఏమీ చేయడం లేదు. కిందటేడాది అన్నపూర్ణాదేవి అలంకారం రోజున 55 వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈసారి మరింత మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుంది. వాస్తవంగా ఎక్కువ మందికి భోజనం ఏర్పాటు చేయాలంటే ఇప్పుడు డిపాజిట్లపై వస్తున్న వడ్డీ సరిపోదు. అప్పటికి కిందటసారి నిధులను డైవర్ట్ చేశాం.

? దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్లకు పైగా అంటున్నారు కదా

● దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్ల రూపాయలకు పైగానే అవుతుంది. పోలీసు బందోబస్తుకు సుమారు కోటి రూపాయలు, కార్పొరేషన్ వారు పారిశుధ్యం నిర్వహించింది వారికి కోటి రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. మిగతావి క్యూలకని, ఇతరత్రా వాహనాల ఏర్పాటుకని ఉంటాయి. ఎక్కడా ఒక్క రూపాయి కూడా వృధా కానివ్వబోం. అన్ని విషయాలను కూడా ట్రస్ట్‌బోర్డుతో చర్చించాకే అమలు చేస్తాం. విజయవాడ ఆర్టీసీ బస్సుస్టేషన్‌లో ఎంక్వయిరీ ఆఫీసును పెట్టబోతున్నాం, అద్దె విషయంలో ఆర్టీసీ అధికారులతో చర్చిస్తున్నాం. దసరాలలో భక్తులను మహామండపంలోంచి కూడా కొండపైకి పంపించాలని అనుకుంటున్నాం. మహామండపంలో కొన్ని మార్పు లు చేస్తున్నాం. ఆరో అంతస్తును ఖాళీ చేయించి భక్తులు వచ్చేందుకు వీలుగా రూపొందిస్తున్నాం. హై స్పీడ్ లిఫ్టులు కూడా సిద్ధమవుతున్నాయి.

పవిత్రోత్సవాలు ప్రారంభం



వన్‌టౌన్ : దుర్గగుడిలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. అందులో భాగంగా శనివారం ఆలయశుద్ధి, అమ్మవారి స్నపనాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపన, మండప దేవతాహవనములు, కూష్మాండహోమాలు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.సూర్యకుమారి పవిత్రోత్సవ పూజాధికాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కె.సూర్యలత, సీహెచ్ సాంబసుశీలాదేవి, జి.పద్మశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నల్లా రవికుమార్

- 'డిక్కి' దక్షిణ భారత అధ్యక్షుడు రవికుమార్

గుంటూరు (సంగడిగుంట): దళితులు పారిశ్రామికంగా ఎదిగేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని డిక్కి (దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ) దక్షిణ భారత అధ్యక్షుడు నల్లా రవికుమార్ అన్నారు. శనివారం అరండల్‌పేటలో డిక్కీ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో దళితులకు ఉన్న వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో ఉన్న పథకాలు దళితులకు ఉన్న అవకాశాలు, రాయితీలు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో వెండర్ రిజిస్ట్రేషన్ వలన దళితులకు కలిగే లాభాలు, ఉపయోగాలు తెలిపారు. జౌళిశాఖలో ఉన్న పథకాలు దళితులకు కోటి రూపాయల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకులు ఎలా ఇస్తాయనేదానిపై వివరణ ఇచ్చారు. ప్రాజెక్టు రిపోర్టు ఎలా తయారు చేయాలి.. నాలుగు శాతం ప్రొక్యూర్‌మెంట్ పాలసీ దళితులకు ఏ విధంగా ఉపయోగపడేది పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల ఆనంద్ అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఐసీ విజయవాడ మేనేజర్ రాఘవరావు, కె.చంద్రమౌళి, బాపూరావు, అజయ్‌కుమార్, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, 350 మంది దళిత ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఛార్జీలకు పార్శిల్, కొరియర్ సర్వీస్

ఆర్టీసీ విజయవాడ జోన్ ఈడీ వెంకటేశ్వరరావు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఈడీ వెంకటేశ్వరరావు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) విజయవాడ : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధితో పాటు, ప్రజలకు తక్కువ ఛార్జీలతో వివిధ రకాల సరుకులు, కవర్లను ఆర్టీసీ పార్శిల్ కొరియర్ సర్వీస్ ద్వారా రవాణా చేస్తుందని ఆ సంస్థ విజయవాడ జోన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం నగరంలో రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ మార్కెట్‌లో రెండు బ్రాంచ్‌లు, ఆటోనగర్‌లో ఒక బ్రాంచ్, విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఆవరణంలో ఒక నూతన కార్యాలయాన్ని ఇడి ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్ఎం పి.వి.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా రవాణాలో అగ్రగామి సంస్థయైన ఎపిఎస్ ఆర్టీసీ ఇప్పుడు తక్కువ చార్జిలకు సరుకులు, కొరియర్ రవాణాతో ప్రముఖ పాత్ర వహించబోతోందని అన్నారు. పార్శిల్స్, కవర్లు, వివిధ రకములైన సరుకులను అత్యంత పదిలంగా అతితక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుందని తెలిపారు. పార్శిల్ రవాణాకు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉచిత బీమా సౌకర్యము కూడా కలదని, కాంట్రాక్ట్ పద్ధతిపై సూపర్ లగ్జరీ బస్సుల డిక్కీలు ఎసి బస్సులలో దిగువన గల లగేజి కంపార్ట్‌మెంట్లు, హైర్‌బస్సులు, తెలుగు, వెలుగు బస్సుల టాపులు సరుకుర వాణాకు లీజుకు ఇవ్వనున్నట్టు ఈడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపివి.రామారావుతో పాటు ఇడి (కమర్షియల్) ఆర్.శశిధర్, సీటీఎం (కార్గో), గోపినాథ్‌రెడ్డి, డీసీటీఎంలు నాగేంద్రప్రసాద్, మూర్తి, శ్రీరాములు, కార్గో ఏటీఎం అనగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహానేత.. బీఆర్ అంబేద్కర్

● కొనియాడిన పలువురు వక్తలు ● అంబేద్కర్ సీరియల్ నటీనటులకు అవార్డుల ప్రదానం





అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు, తదితరులు వర్ల రామయ్యకు అంబేద్కర్ పురస్కారం అందజేస్తున్నదృశ్యం

తెనాలి కల్చరల్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహానేత అని పలువురు కొనియాడారు. స్థానిక బోసురోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, ఎన్టీఆర్ కళావేదికపై శనివారం సాయంత్రం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దర్శకుడు దిలీప్‌రాజా అధ్యక్షతన అంబేద్కర్ 100 ఎపిసోడ్ల సీరియల్ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా సీరియల్‌లో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అంబేద్కర్ అవార్డుల ప్రధానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య, ఎక్సైజ్ శాఖ మంత్రి కొత్తపల్లి జవహర్, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు తదితరులు వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞగా చాటారన్నారు. సీరియల్‌లో అంబేద్కర్ పాత్రదారులు వర్ల రామయ్య, గోవాడ వెంకట్, షణ్ముక, మాస్టర్ వార్షిక్, లాలా లాజపతిరాయ్ పాత్ర పోషించిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, ఇతర పాత్రలు పోషించిన శృతి, పద్మ, భార్గవి, బెజవాడ నాగమణి, మోనాలిసా, టీనా చౌదరి, బి.వెంకట్, సత్య, మిలటరీ ప్రసాద్, కనపర్తి మధుకర్, జేఏ మిర్, సోమేష్ గౌడ్, అనేష్‌కుమార్, జి.భార్గవి, చాణిక్య, వసంత యామినిలతో పాటు సాంకేతిక నిపుణులు ఎం.రాంబాబు, కపిల సుబ్బారావు, సాయి కౌండిన్య, ఎన్.శ్రీనివాస్, ముత్తు, సామ్రాట్, కృష్ణ కిషోర్, హనుమాన్, మణిరత్నం, సుబ్రహ్మణ్యం, ఆలూరి సుందరరామయ్య, అరవింద్ తదితరులను సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా, మంత్రులు నక్కా ఆనందబాబు, జవహర్‌లు అంబేద్కర్ పురస్కారాలను ప్రదానం చేశారు. తసీరియల్‌లోని గీతాలకు నృత్య దర్శకుడు సామ్రాట్, సుధీర్, ప్రఖ్య, టీనా చౌదరిల బృందం నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

ఏసీబీ భవనానికి శంకుస్థాపన

● వెయ్యి గజాలు.. రూ.కోటిన్నర కేటాయింపు



భూమిపూజ చేస్తున్న ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ భాస్కరరావు, డీఎస్పీ దేవానంద్ శాంతో

గుంటూరు : అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి త్వరలో సొంత భవనం సమకూరనుంది. ఇందుకు గాను మెడికల్ కళాశాల ఎదుట, సీఐడీ కార్యాలయం పక్కన వెయ్యి గజాల స్థలం కేటాయించారు. అందులో రెండంతస్తుల భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే రూ.కోటిన్నర బడ్జెట్ కేటాయించారు. నూతన భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ జె.భాస్కరరావు, గుంటూరు ఏసీబీ డీఎస్పీ చంద్రవంశ దేవానంద్ శాంతో తదితరులు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ప్లాన్‌ను ఉన్నతాధికారులు వారం పది రోజుల్లో ఖరారు చేయనున్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఏసీబీ కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. రాజధాని జిల్లా కేంద్రంలో అన్ని విభాగాలు సొంత భవనాలను సమకూర్చుకుంటున్నాయి. దీనిలో భాగంగా ఇటీవలే సీఐడీ రీజనల్ కార్యాలయాన్ని కూడా అత్యాధునిక హంగులతో నిర్మించారు. ఇదే తరహాలో ఏసీబీ కార్యాలయాన్ని కూడా నిర్మించనున్నారు. భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, డీఎస్పీలతో పాటు ఏసీబీ సీఐలు టి.వెంకటేశ్వర్లు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టిసీమతో డెల్టా రైతుల్లో సంతోషం

పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని

దుగ్గిరాల: పట్టిసీమ కారణంగానే డెల్టా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పేరు చెప్పుకొంటూ సంతోషంగా ఉన్నారని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని పేర్కొన్నారు. శనివారం దుగ్గిరాల మండలం మంచికలపూడిలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగర్ నుంచి నీరు రాకున్నా సీఎం చంద్రబాబు ముందుచూపు కారణంగా పట్టిసీమ నుంచి సకాలంలో నీరందించారని, డెల్టా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాలలో టీడీపీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేస్తున్న జగన్ వాఖ్యలను ప్రజలు నమ్మబోరన్నారు. పొరుగు రాష్ట్రానికి చెందిన శశికళతో పోల్చుకుంటూ జగన్ చేసిన నేరాలకు ఆయనకు 400 ఏళ్ల జైలు శిక్షవేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న టీడీపీకి రానున్న అన్ని ఎన్నికల్లోనూ విజయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ఆలయంలో అన్నదానానికి రూ.25 లక్షల విరాళం

● ప్రకటించిన నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ

అమరావతి: అమరేశ్వరాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి నార్త్ అమెరికా తెలుగు సొసైటీ తరపున అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. గాలిగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన వాటర్ పౌంటేన్, భక్తుల విశ్రాంతి మందిరాన్ని ప్రారంభించి అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజధానిని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ అమరేశ్వరాలయంలో అన్నదానానికి విరాళం ప్రకటించిన మోహనకృష్ణ అభినందనీయులన్నారు. గుంటూరుకు చెందిన వ్యాపారవేత్త అడకా శ్రీనివాస్ రూ.లక్ష, మండల టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొల్నాటి కోటయ్య రూ.లక్ష, విన్నకోట గోపాలరావు రూ.20వేలు ప్ర కటించారని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక నాయకులు బలరాం, మల్లాది విష్ణు, జానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవిత్రోత్సవం..

అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో శనివారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయినాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు, నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ, ఈవో శ్రీనివాసరెడ్డితోపాటు ఆలయపాలక మండలి సభ్యుల పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.



వాటర్ ఫౌంటైన్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్, మోహనకృష్ణ తదితరులు

రైతు సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలపై దృష్టి సారించి ఆత్మహత్యలను నిరోధించాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. శనివారం గుంటూరులోని రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రణభేరీ సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలోనే కాకుండా దేశ వ్యాప్తంగా రైతులు జీవనర్మరణ సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. ఆప్ రైతు సమస్యలపై దృష్టి పెట్టడం హర్షణీయమన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలకు రైతుల సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు అప్పులు పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అధికారంలోకి రాక ముందు ఒక మాట వచ్చాక మరో మాట మారుస్తూ రైతులను మోసగిస్తోన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నాయకుడు ఎర్నేని నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. మరో నాయకుడు కే విజయరావు మాట్లాడుతూ ఎంతో మంది నిపుణులు ఎన్నో రిపోర్టులు ఇచ్చినా వాటి అమలుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు సమస్యల కోసం తమ రైతు సంఘం న్యాయ పోరాటం చేస్తుందన్నారు. అనుమోలు గాంధీ మాట్లాడుతూ రాజధాని భూములపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కో-కన్వీనర్ పోతిన వెంకటరామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సోమనాథ్ భారతి, కే రాధాకృష్ణ, చెవుల కృష్ణాంజనేయులు, డాక్టర్ టీ సేవకుమార్, జీ రంజిత్‌కుమార్, జయదేవ్, సత్యగాంధీ, శినిశెట్టి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ఇస్కాన్ ఆలయంలో 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గాంధీనగర్(విజయవాడ) : శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ఆగస్టు 15న ఉండవల్లి కరకట్ట వద్ద గల ఇస్కాన్ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉపాధ్యక్షుడు శ్రీవాస్ నిమాయిదాసీ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను తెలియచేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారికి మంగళహారతి, శృంగారహారతి, శ్రీకృష్ణలీలామృత భాగవత ప్రవచనం, సంకీర్తనలు, రాజభోగ హారతి, ఫ్యాన్సీ డ్రస్ వేషధారణ, ఉట్టి ఉత్సవం, అభిషేకం, జన్మాష్టమి విశేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారతదేశం సుసంపన్నంగా వుండాలని కోరుకుంటూ, సైనిక సోదరులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాధికదేవి దాసి, సురేంద్ర గోవింద దాసి పాల్గొన్నారు.



ఆరోగ్యం

➻ **దీర్ఘ కాలంగా మీరు** మొలలు, ఫిస్టులా, ఫిసర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారా అయితే ఆపరేషన్ లేకుండా 100% గ్యారంటీ చికిత్స ఇవ్వబడును. డా॥ M. సదన్, H.I.M (I.SM). సెల్: 73964 88009, 91005 17341
AJO-372448

ఆయుర్వేద వైద్యం

➻ **షుగరు, గాంగ్రీను, న్యూరోపతి,** వెన్నుపూస జబ్బులు, కిడ్నీ జబ్బులు, గుండె జబ్బులు, డస్ట్ ఎలర్జీ, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు ఆపరేషన్ లేకుండా జర్మనీ టెక్నాలజి అతి పురాతన నాడి స్కానింగ్, హోమియో ఆయుర్వేదం ఆక్యుపంక్చర్‌తో చికిత్స : డా॥ రామచంద్ర, 9394116987
AJG-387025

➻ **త్రాగేవారికి తెలియకుండానే** మద్యం మాన్పించబడును. కీళ్ళనొప్పులు, సయాటికా, మోకాళ్ళ నొప్పులు మొ॥ వాటికి సంప్ర: మాతృశ్రీ ఆయుర్వేద నిలయం, ఫోన్: 9000597725
RK-916

జ్యోతిష్యం

➻ **ఆగస్తియ నాడీ జ్యోతిష్యాలయం** తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంథ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913
AJG-387795

➻ **శ్రీ దుర్గామల్లేశ్వర జ్యోతిష్యాలయం :** కుటుంబ, వివాహ, వ్యాపార, విద్య, ఉద్యోగ, యడబాట్లకు యేలినాటి శనిద్రుష్టులు కుజ, రాహు కేతు, బుధ, గురు, శుక్ర, జాతక లగ్న గోచార అన్ని గ్రహ సమస్యలకు తావీదులో యంత్ర కవచం ఇవ్వబడును. 3 నెలల్లో పరిష్కార మార్గం, షుగరు, నరాల నొప్పులకు మందు ఇవ్వబడును. ఫీజు లేదు. సాదు సాంబశివరావు, సిద్ధాంతి, ఐటిఐ కాలేజి దగ్గర, ప్రగడకోటయ్యనగర్, 7వ లైను, తెనాలి. ఫోన్ : 9396221372
AJG-387414

➻ **RK వాస్తు విద్వాన్,** వాస్తులో మంచి అనుభవం మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : 89905 74488
AJB-392243

➻ **శ్రీ చక్రశిద్ధి జ్యోతిష్యాలయం...** మీ జాతకంలో దోషం ఉన్నదా? మీరు ఏపని చేసిన కలసిరావడంలేదా? ఎటువంటి మొండి సమస్యలకైన శ్రీ గాయత్రి పూజ హోమం ద్వారా 5 రోజులలో శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర॥ పండిట్ S.V. శంకర్‌రావు శాస్త్రి, అమరావతిరోడ్, పాత SBI బ్యాంక్ ఎదురువీధి, (సుందరయ్య బిల్డింగ్) P.S.నగర్, 1వలైన్, గుంటూరు సెల్: 98662 82252
AJO-395269

యాత్రా స్పెషల్

➻ **కావేరి పుష్కర యాత్రలు:** 9-9-2017, 9 రోజులు, 20 క్షే., కర్ణాటకా టూర్ రూ.12,600/-, 4 జో.లింగాలు, పంచ ద్వారకలు యాత్ర: 24-9-2017, రూ.13,500/- సెల్ : 78933 32207, 94405 27950
AJB-392244

కావేరి పుష్కర యాత్ర

➻ **కాణిపాకం, అరుణాచలం,** శ్రీరంగం, మధురై, తిరుచందూరు, రామేశ్వరం, తంజావూరు, కంచి మొ॥ 15 యాత్రలు. సంప్ర॥ కె. శ్రీనివాసరావు, నరసరావుపేట. ఫోన్ : 9885597182
AJG-387559

అమ్మకము

➻ **కొల్లూరులోని 180లోతు** X 90 వెడల్పు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మోడరన్ రైస్ మిల్ & ఖాళీ స్థలం కలిపి 40 సెంట్లు అమ్మబడును. స్థలం డెవలప్‌మెంట్‌కు మిల్లు విడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 8500513758
AJG-387498

బాయ్స్ హాస్టల్ అమ్మకం

➻ **గుంటూరు, బృందావన్‌గార్డెన్స్,** 4వ లైను, మెయిన్‌రోడ్ అన్ని వసతులతో కూడిన బాయ్స్ హాస్టల్ అమ్మకానికి కలదు. ఫోన్ : 8125533534, 9948235663
AJG-387953

SHOPS FOR SALE

➻ **నరసరావుపేటలోని మార్కెట్** దగ్గరలో శ్రీ కృష్ణ చిత్రాలయ థియేటర్ ప్రక్కన గల షాపింగ్ మాల్ నందు జ్యూయలర్స్, రెడిమెడ్, షూమార్ట్, సూపర్ బజార్, బేకరీలు మరియు ఇతర బిజినెస్ ఆఫీసులకు అనుకూలమైన షాపులు అమ్మకమునకు కలవు. మీ పెట్టుబడికి నిరంతర ఆదాయం. సంప్రదించండి. 9030363553
AJG-387558

కొనబడును

పాత కలప కొనబడును

➻ **పాత బిల్డింగ్‌లు,** పెంకుటిల్లు, రేకుల షెడ్డులు నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, ఇనుపగేట్లు కొనబడును. సంప్ర॥ 9885016500, 9949977531
AJG-387993

రియల్ ఎస్టేట్

➻ **గుంటూరు సిటి, గోరంట్లలోని,** అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్ర॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).
AJG-400315

➻ **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648
AJG-400460

శ్రీ షణ్ముఖ ఇంజనీరింగ్ వర్క్స్

➻ **బిల్డింగ్ వెలివేషన్** ప్లాస్టింగ్‌లకు, పేయింట్లకు ఐరన్ పరంజా అద్దెకు లభించును. కేవలం రూ.8/- మాత్రమే. ఈ ధర కేవలం 5 వేల అడుగులు వరకు వర్తించును. తక్కువైతే అమౌంట్ పెరుగును. తెనాలి లోకల్ వారికి ట్రావేలింగ్ చార్జీలు ఉండవు. బిల్డింగ్‌కు సంబంధించిన ఫ్లాబరికేషన్ వర్క్స్ చేయబడును. RTC బస్‌స్టాండ్ ఔట్ గేటు ఎదురు తెనాలి. సెల్ : 8074040005, 8499979969
AJG-400410

PLOTS FOR SALE

➻ **నెలకు కేవలం 2500/-లకే.** 60గ॥ల స్థలం 65,000/- దోర్నాలలో శ్రీశైలం వద్ద డ్రైనేజీ, ఫెన్సింగ్, రోడ్లు, మెయింటెనెన్స్‌తో కలిపి స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. సంప్ర॥ 8297643752
AJG-387998

➻ **నరసరావుపేటలో కుమ్మరి** బజారు నందు 2 సెంట్ల స్థలం గల రేకుల గూడెం అమ్మకానికి కలదు. సంప్రదించండి. ఫోన్ : 7799633013
AJG-387613

➻ **వడ్లమూడి విజ్ఞాన్** యూనివర్సిటీ దగ్గరలో, గరికపాటి ప్యారడైజ్ నందు 245చ॥గ॥లు, దక్షిణం (40ft) మరియు తూర్పు (30ft) ఫేసింగ్‌లు గల కార్నర్ సైటు అమ్మకమునకు కలదు. ఫోన్ : 9951757188, 9059447678
AJG-387999

➻ **గుంటూరు కార్పోరేషన్** పరిధిలో గోరంట్ల అమరావతి మెయిన్‌రోడ్ దగ్గరగా 800చ॥గ॥ స్థలం అమ్మకం గాని / డెవలప్‌మెంట్ గాని ఇవ్వబడును మరియు 400చ॥గ॥ స్థలం అమ్మబడును. ఫోన్ : 8142355107
AJG-400465

➻ **CRDA lay** out approved open plots sale at Amaravathi for only 12 lakhs. Ph : 9121526537, 9505116073
KC-910

➻ **గుంటూరు, చిలకలూరిపేట** రోడ్డు NH-5 ప్రక్కన కెకెఆర్ సాయినివ్య థియేటర్ దగ్గరలో, 196 చ॥గ॥ల స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885645828
AJG-387976

➻ **గుంటూరు పొన్నూరు** రోడ్, పాత గుంటూరు, బుడంపాడు బైపాస్ పెట్రోలు బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలిస్తే సం.ప్ర॥ 9866962215.
AJG-387985

➻ **AP రాజధాని తుళ్ళూరుకి** అతి సమీపంలో CRDA అప్రూవుడ్ ప్లాట్స్ కలవు. CRDA LP No: 33/2017 GNT, స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కలదు. అడ్వాన్స్ బుకింగ్స్ కొరకు సంప్ర॥ 9959127008, 8247306162
AJG-387994

➻ **సత్తెనపల్లి వద్ద** ఇరుకుపాలెంలో రోడ్‌సైడ్ 4.50 సెంట్లు గృహ/వ్యాపారాలకు క్లియర్ టైటిల్ ఖాళీస్థలము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9676499807
AJG-380875

➻ **దొనకొండలో ఇండస్ట్రియల్** హబ్‌కి ఎయిర్‌పోర్ట్‌కి 6 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గరగా 50 ఎకరాలు రోడ్ ఫేసింగ్ వెంచర్లలో DTCT అప్రూవల్ ప్లాట్స్ తక్కువ ధరలలో లభించును. ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కూడ కలవు. సంప్ర॥ 8121236589, 8978857859
AJG-387667

➻ **డూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్** CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సిస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. రాజేశ్వర్ 77949 91455
AJB-1742

ఓంకారేశ్వర్ హౌసింగ్

➻ **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399
RK-935

బిల్డింగ్ అమ్మకము

➻ **గుంటూరు నగరంపాలెం** మెయిన్ రోడ్డులో అపోలో మెడికల్ షాపు 107చ॥గ॥ రెండు అంతస్థుల బిల్డింగ్ అమ్మకం కలదు. సంప్ర॥ 9490115167, 7993693001
AJG-387016

ఇల్లు అమ్మకము

➻ **గుంటూరు, పండరీపురం** 6వ లైనులో పడమర ఫేస్ 171 చ॥గ॥ ఇండివిద్యువల్ 2BHK ఇల్లు అమ్మకానికి కలదు సంప్ర॥ ఫోన్ : 9866115987
AJG-387997

పొలం అమ్మకము

➻ **వరి పండు మాగాణి** పొలాలు - చీరాలలో 6 ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. తెనాలి దగ్గర మందూరు గ్రామములో 2 ఎకరములు అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: 9490776553, 9437189609
AJO-395266

FLATS FOR SALE

➻ **గుంటూరు బృందావన్‌గార్డెన్స్** NTR స్టేడియం ప్రక్కన 1వ ఫ్లోర్‌లోని 3 బెడ్‌రూమం ఫ్లాట్, వుడ్‌వర్క్, ఫుల్‌ఫినిష్డ్ (కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యం) ఫ్లాట్ అమ్మకం. ఫోన్ : 9848024207, 9966242149
AJG-400415

➻ **తెనాలి రత్నాటాకీస్** బుర్రిపాలెం మెయిన్‌రోడ్ లోని ఉత్తరం ఫేస్, 237చ॥గ॥ గల 2 ఫ్లోర్ గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 9642008847, 9014242915
AJG-400416

➻ **లక్ష్మీపురం 3వ లైను,** అశోక్‌నగర్ 4/1వ లైనులలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440825066
KC-906

➻ **శ్రావణమాస మహా ఆఫర్** భారి డిస్కౌంట్ : New 2BHK, 3BHK, 4BHK Duplex Flats గేటెడ్ కమ్యూనిటీ సుగుణ రియల్‌ఎస్టేట్, సంప్ర॥ 9490594855
AJG-387021

➻ **రూ.17 లక్షలకే,** రాజధాని పరిధి, గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. సంప్ర॥ 9110371855
AJG-387376

➻ **అమరావతిరోడ్డు,** ఇన్నర్ రింగ్ రోడ్డు, ప్రక్కన శ్రీ లలిత హోమ్స్ నందు 3BHK Flats, 1600sft అమ్మకానికి కలవు. ఆసక్తి గలవారు సంప్ర॥ 9000004383
AJG-387383

➻ **గుంటూరు, అమరావతిరోడ్డు,** హిమనినగర్ 5వ లైనులో నవీన స్కూలు గ్రౌండ్ దగ్గర, గ్రూప్ హౌస్ ఫుల్ ఫినిష్డ్ 1BHK Flats 600sft, 650sft ఒక ఫ్లాట్‌కి 33 గజాలు మరియు బైక్ పార్కింగ్ సౌకర్యం. సంప్ర॥ 9160487789, 7901009169
AJG-387390

➻ **2BHK flats ready** for sale & Occupation at Sai Nagar, Dwarakangar, Pedapalakaloor, Pedakakani by Satya Constructions. Contact : 9393363145, 9393363149
KC-862

స్థలం అమ్మకము

➻ **తెనాలి పినపాడు** డొంకరోడ్డు ఆనుకొని (40అ॥ రోడ్) పడమట ఫేస్ కలిగిన 63 సెంట్ల పొలం, VSR & NVR కాలేజీ కొత్తవంతెన వద్ద 100గ॥ ప్లాట్ అమ్మకం. (మెరక చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు) సెల్ : 8143787876
AJG-400402

అద్దెకు

➻ **2 బెడ్‌రూమ్** ఇండిపెండెంట్ హౌస్ నందు ఫస్ట్ ఫ్లోర్, వేమూరి వారి వీధి, ఐతానగర్, తెనాలి నందు ఫుల్ ఫర్నిచర్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9032255555
AJG-400274

➻ **గుంటూరు, ఇన్నర్** రింగ్‌రోడ్డు, విఘ్నేశ్వర నగర్ 1వ లైనులో మెయిన్‌రోడ్ నుండి 2వ అపార్ట్‌మెంట్ సాయి నివాస్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం.402, 2BHK ఫ్లాటు అద్దెకు కలదు. సంప్ర॥ 9441065441
AJG-388000

➻ **గుంటూరు అమరావతి** మెయిన్‌రోడ్డు జంపని టవర్స్ ప్రక్కన 2 షాపులు (100sft) నందు మరియు 250sft గలవి ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9885937778
RK-917

➻ **నవభారత్ నగర్** 1/2లైను నరసింహా ఎన్‌క్లేవ్ B-1 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ 2BHK కార్ పార్కింగ్‌తో అద్దెకు గలదు. నెం॥ 9848478154
AJG-400313

➻ **అయ్యప్ప కన్సల్టెన్సీ :** గుంటూరులో ఇళ్ళు, షాపులు, ఆఫీసులు, బ్యాచిలర్ రూమ్స్, హాస్టల్స్, అపార్ట్‌మెంట్స్ అద్దెకు ఇవ్వాలన్నా, కావాలన్నా & అమ్మాలన్నా, కొనాలన్నా, All jobs సర్వీస్‌లు మొ॥ 98, ఎటువంటి సర్వీసులకైనా సంప్ర॥ 8885777631, 8885777634
AJG-387982

కమర్షియల్

➻ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848357471, 9948918952
AJG-GNT

➻ **గుంటూరు-అమరావతి** రోడ్, రామా బిల్డింగ్స్‌కు దగ్గరలో మెయిన్‌రోడ్‌పై తూర్పు ఫేసింగ్ షాపులు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 7799363645, 9440308961
AJG-387296

➻ **గుంటూరు ఏటుకూరురోడ్డు,** వెంకటేశ్వర వేబ్రిడ్జి ప్రక్కన నవత ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఉత్తర ఫేస్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9885512395, 9885596171
AJG-387957

➻ **గుంటూరు పలకలూరు రోడ్ లో గల** కరెంట్ ఆఫీస్ దగ్గర, గీతమ్స్ స్కూల్ ఎదురుగా అన్ని వసతులతో కూడిన షాపు అద్దెకు ఇవ్వబడును సెల్॥ 9010250251, 8686094261
AJG-387024

➻ **గుంటూరు సిటి** నందు విద్యానగర్ 3/10 M.G. Value Home 3Bed Room No. 401 Flat అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8897952113, 9490724063
AJG-387018

ప్యాకర్స్ & మూవర్స్

➻ **శ్రీ శ్రీనివాస ప్యాకర్స్ & మూవర్స్** డోర్ టు డోర్ సర్వీసెస్ ఆల్‌ఓవర్ ఇండియా. మీ ఇంటి సామాన్లు లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకింగ్ చేయబడును. పొట్టి శ్రీరాములు నగర్ 4వలైన్. ఫోన్ : 9393308290, 9396444370.
AJG-400480

➻ **Sri Surya Packers & Movers :** మీ యొక్క ఇంటి సామాన్లు జాగ్రత్తగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ. అడ్రస్ : అరండల్‌పేట 10/3, ఫోన్ : 9951392013, 9951391812
AJG-387779

➻ **Sri Surya Packers & Movers :** Office-Items, House-Hold articles Packing, Loading, front portation all over India water proof packing specialist. Arundelpet 10/3. Ph : 9951392013, 9951391812
AJG-387026

➻ **MOON-LIGHT PACKERS** & MOVERS : మీ యొక్క ఇంటి సామాన్లు మరియు ఆఫీస్ సామాన్లు జాగ్రత్తగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ Water Proof : Packing in specialist. Address : Old Guntur, Balaji Nagar, Ph : 7036348411, 7036358211
AJG-387027

బోర్‌వెల్స్

➻ **విజయ బోర్‌వెల్స్ : 4 1/2,** 6 1/2, బోర్లు సరసమైన ధరలకు వేయబడును. కొరిటిపాడు ఆంధ్రాబ్యాంకు పక్క సందు, గుంటూరు. ఫోన్ : 98662 22717, 96422 93293.
AJG-400481



బిజినెస్ ఆఫర్

➻ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898
AJG-400316

లీకేజీ సమస్యలా?

➻ **బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ,** శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-387753

మీ సర్టిఫికెట్స్ పోయినవా

➻ **మీరు పొగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616,
AJG-387992

చెదలు నివారణ

➻ **చెదపురుగుల నివారణ !** 12 సం॥లు గ్యారంటీ. సంప్ర॥ సదరన్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. అనువజ్ఞులచే ఆఫీసులకు, బిల్డింగులకు, అపార్ట్‌మెంట్స్‌కు సర్వీసు. ఫోన్ : 9848131213, 9182967422
AJG-387961

➻ **చెదపురుగుల నివారణ** 10సం॥ల గ్యారెంటీ. సంప్రదించండి. యూనివర్శల్ పెస్ట్ కంట్రోల్, జిటి రోడ్, గుంటూరు. ఫోన్ : 9030509880, 9705981969, 7702127789
SAAA-97

సర్వీసెస్

ఎగ్‌డోనర్ కావలెను

➻ **28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-398564

కృష్ణ ఫర్నిచర్స్

➻ **డబల్ కాట్స్,** దివాన్ కాట్స్, డైనింగ్ టేబుల్స్, డ్రెస్సింగ్ టేబుల్స్, సోఫాసెట్స్ మరియు అన్ని రకాల ఆఫీస్ ఫర్నిచర్స్ మా వద్ద హోల్‌సెల్ రేట్లకే లభించును, బజాజ్ ఫెనాన్స్ సౌకర్యం కలదు. ఆదివారం కూడా తెరిచి ఉంచబడును మీకు నచ్చిన మోడల్స్ చేయబడును అరండల్ పేట, 8/1 సెల్॥ 8885353000.
AJG-387983

మిగతా 19వ పేజీలో...

అమరవీరులకు.. వందనం

● నివాళులర్పించిన మంత్రులు జవహర్, ఆనందబాబు
● రణరంగచౌక్‌లో అమరవీరుల సంస్మరణ సభ

తెనాలి కల్చరల్/క్రైం: దేశభక్తుల త్యాగాల ఫలమే స్వాతంత్ర్యమని, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పురపాలకసంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్ నుంచి ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు జరిపారు. మువ్వన్నెల జెండాల రెపరెపల మధ్య మేరా భారత్ మహాన్ అంటూ భారీ ర్యాలీ జరిపారు. ర్యాలీని మంత్రి కేఎస్ జవహర్ జెండాఊపి ప్రారంభించారు. గాంధీచౌక్‌లోని జాతీయ నాయకుల విగ్రహాలకు, రణరంగ చౌక్‌లోని అమరవీరులు మాజేటి సుబ్బారావు, శ్రీగిరి లింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయాగ రాఘవయ్య, జాష్టి అప్పయ్యల స్థూపాలకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు ఉంచి మంత్రులు నక్కా ఆనందబాబు, జవహర్, ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. పురపాలక సంఘం ఏర్పాటు చేసిన క్విట్ ఇండియా తెనాలి ప్రాధాన్యాన్ని వివరించే ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. నూతనంగా రూపొందించిన రణరంగచౌక్ ఏడు స్థూపాల స్టాంప్‌ను ఆవిష్కరించారు.


రణరంగ చౌక్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు ఆనందబాబు, జవహర్, ఎమ్మెల్సీ రామకృష్ణ

1942 ఆగస్టు 12న తెనాలిలో బ్రిటీష్ పోలీసుల కాల్పులు అసువులు బాసిన ఏడుగురు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రణరంగచౌక్‌లో జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెండేల వెంకట్రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనం దబాబు మాట్లాడుతూ, జాతీయ నేతలు క్విట్ ఇండియా పిలుపునిచ్చిన సమయంలో తెనాలి ప్రాంతవాసులు స్పందిం చి ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెనాలికి చెందిన ఏడుగురు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి అమరవీరులు అయ్యా రన్నారు. వీరి స్ఫూర్తితో యువత దేశభక్తిని పెంపొందించు కుని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. రణరంగ చౌక్‌ను ప్రేరణ కలిగేవిధంగా ఆధునీకరించిన స్థానిక ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభినందనీయులన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలుపుతున్నారన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ మాట్లాడుతూ, అహింసామార్గంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మహాత్మా గాంధీ శాంతియుతమార్గంలో మహనీయులెందరో పయనించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. నేటి నాయకులు కొందరు హింసామార్గాన్ని ఎంచుకోవడం శోచనీయమన్నారు. తన తండ్రి, తాతలు కూడా స్వాతంత్ర్య సమరయోధులు కావడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ, వీరోచిత పోరాటాలు చేసిన ప్రాచీన చరిత్ర తెనాలికి ఉందన్నారు. భావి భారత నిర్మాతలైన బాలలు ఇప్పటి నుంచే జాతీయ భావం పెంపొందించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ, ప్రధాని మోదీ అధ్యక్షతన క్విట్ ఇండియా దినోత్సవం జరిగిందని, తదుపరి క్విట్ ఇండియా దినోత్సవాన్ని తెనాలిలో జరుపుకోవడం విశేషమన్నారు. దేశ భవిష్యత్ యువతపై ఉందని, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

కార్యక్రమంలో భాగంగా తెనాలి ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్యసమరయోధులు పావులూరి శివరామకృష్ణయ్య, లక్కరాజు కృష్ణమూర్తి, ఎర్నేని నాగేశ్వరరావు, చెన్నుపాటి విద్య, సత్యనారాయణరెడ్డి, చెరుకూరి నరసింహారావు, చుక్కా సాంబశివరావు, సిహెచ్.రంగ, ఆరాధ్యుల బలరామమూర్తి, నంబూరి నరసింహారావు, పార్వతమ్మ, అమరవీరుల బంధువులు, వివిధ రంగాల్లో సేవలందించిన పట్టణ ప్రముఖులు డాక్టర్ కొత్త రవీంద్రబాబు, ఎస్.రామారావు, డాక్టర్ శారద, వి.నాంచారమ్మ, గుమ్మడి విమలకుమారి, పి.ప్రకాష్, ఎండీ నఫీజుద్దీన్, ఎం.సుబ్బారావు, పి.రామాచారి, డాక్టర్ ఉమామహేశ్వరరావులను సత్కరించారు. ఆర్డీవో జి.నరసింహులు, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, డీఎస్పీ జీవీ రమణమూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.అరుణకుమారి, ఎన్‌సీసీ కల్నల్ జెఎ మిర్, కృష్ణ బలిజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కావేటి సామ్రాజ్యం, సుంకర హరికృష్ణ, ఖుద్దూస్, అశోకవర్ధన, ఆలపాటి వెంకట్రామయ్య, బచ్చనబోయిన శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తొలుత పలు పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. పురపాలక సంఘం నిర్వహించిన వివిధ అంశాలు, వకృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అతిథులను పురపాలక సంఘం తరపున సత్కరించారు. అసిస్టెంట్ కమిషనర్ బి.విజయసారథి, ఆర్వో యోగేంద్రనాథ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బీవీ రమణ, మున్సిపల్ ఎంప్లాయీస్ సంఘ నాయకుడు మధుబాబు పర్యవేక్షించారు.


కవాతు నిర్వహిస్తున్న పలు కళాశాలలు, పాఠశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు

మేము సైతం..

● సేవాకార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం ● జేకేసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం


జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు


జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థుల ర్యాలీ

గుంటూరు (విద్య): జేకేసీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల్లో పాలుపంచుకునేందుకు పూర్వవిద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. పూర్వ విద్యార్థుల సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ సమాజ హితం కోసం తమ వంతు చేయూత అందించేందుకు ముందుకు వస్తున్నారు. జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి (జేకేసి) కళాశాలలో బీకాం (1994-1997) చదివిన విద్యార్థులు ఇరవై సంవత్సరాల తరువాత శనివారం కళాశాలలో కలుసుకున్నారు. వివిధ బ్యాంకుల్లో ఉద్యోగులుగాను, చార్టెర్డ్ అకౌంటెంట్లుగా, వ్యాపార రంగాల్లో స్థిరపడిన అనేక మంది సమాజ సేవ కోసం ముందుకువస్తున్నారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు పూర్వవిద్యార్థులు ప్రణాళికలు సిద్ధం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన పలువురిని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఆ వివరాలు వాటి మాటల్లోనే...

పాత మిత్రుల్ని కలవడం ఆనందంగా ఉంది



జేకేసీ కళాశాలలో చదువుకున్న పాతమిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. అందరం ఏకతాటిపై నిలిచి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం. స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులు చేపట్టే కార్యక్రమాల్లో నా వంతు సహకారం అందిస్తా.

- బాల, పూర్వ విద్యార్థిని

సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం



జేకేసీ కళాశాల స్వర్ణోత్సవాలకు సిద్ధమవుతున్న తరుణంలో బ్యాచ్‌ల వారీగా విద్యార్థులు సమావేశం అవుతున్నారు. తొలుత పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పంపిణీ చేస్తున్నాం. ఇంకా వృద్ధాశ్రమం, అంధుల పాఠశాలకు అవసరమైన ఉపకరణాలు అందించడానికి నిధులు సేకరిస్తున్నాం.

- జీఎల్ఎన్ ప్రసాద్, చార్టెర్డ్ అకౌంటెంట్

ప్రత్యేక నిధి సేకరిస్తున్నాం



సేవా కార్యక్రమాల కోసం జేకేసీ కళాశాల పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిధిని సేకరిస్తున్నాం. దాదాపు 25 సంవత్సరాల తరువాత 40 మంది పైగా పూర్వ విద్యార్థులు వేడుకల్లో పాల్గొంటున్నారు. చాలా ఆనందంగా ఉంది.

- కాట్రగడ్డ ప్రసాద్, బ్యాంకు ఉద్యోగి

ఆత్మీయులను కలవడం ఆనందంగా ఉంది



పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఆత్మీయ మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. జేకేసీ కళాశాల విద్యార్థులమని చెప్పుకోవడానికి ఇప్పటికీ గర్వపడుతున్నాం. ఇదే స్ఫూర్తితో మున్ముందు అనేక కార్యక్రమాలు చేపడతాం.

- పులగం వేణుగోపాలరెడ్డి, పూర్వ విద్యార్థి

సమష్టి కృషితో పనిచేస్తాం




పూర్వ విద్యార్థులంతా కళాశాల అభివృద్ధి కోసం కృషిచేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. నాగేశ్వరరావు, యాజమాన్యం పూర్తిగా సహకరిస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ చేస్తున్నాం. మరోసారి అందరూ కలిసి సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

-విజయకుమార్, పూర్వ విద్యార్థి

గుంటూరులో బిగ్ సి 5వ షోరూం ప్రారంభం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: మొబైల్ రిటైల్ విక్రయరంగంలో నెంబర్1 సంస్థ బిగ్ సి 155వ నూతన షోరూం గుంటూరులో వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీతార రాశీ ఖన్నా బిగ్‌సీ నగరంలో 5వ షోరూంను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. స్వప్నకుమార్ మాట్లాడుతూ గుంటూరులో ప్రారంభమైన ఈ షోరూంను అన్ని షోరూంల మాదిరిగానే ఆధునిక సదుపాయాలతో లైవ్ షోరూంగా తీర్చిదిద్దామన్నారు. ఈ షోరూంలో మొబైల్ కొనుగోలపై డబుల్ ధమాకా ఆఫర్‌ను ప్రకటించామన్నారు. మొబైల్ కొనుగోలుపై ప్రతివారం లక్కీ డ్రాతో పాటు ఖచ్చితమైన బహుమతి ఇస్తున్నామని తెలిపారు. సినీతార రాశీ ఖన్నా మాట్లాడుతూ గుంటూరులో షోరూంను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వినూత్నమైన ఆఫర్లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.


షోరూంను ప్రారంభిస్తున్న రాశీఖన్నా, సంస్థ డైరెక్టర్లు స్వప్నకుమార్, బాలాజీరెడ్డి

విజ్ఞాన్ వర్సిటీని సందర్శించిన నార్త్‌ఈస్టర్న్ వర్సిటీ బృందం

గుంటూరు(విద్య): స్థానిక వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయాలన్ని అమెరికాకు చెందిన నార్త్‌ఈస్టర్న్ వర్సిటీ బృందం సందర్శించింది. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించానికి ప్రత్యేక శిక్షణాకేంద్రం ఏర్పాటును పరిశీలించారని వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఇక్కడ వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. నార్త్‌ఈస్టర్న్ వర్సిటీ డైరెక్టర్ గ్రెగరీ కొల్లియన్, ఆచార్య నంగేగడ్డ కృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ వసతులతో వెంచర్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ సలహాదారు త్రిమూర్తి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పలు కళాశాలల్లో, వర్శిటీల్లో విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పరిశ్రమల స్థాపన, నిధుల సేకరణ, వ్యాపారాభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఈసెల్ డైరెక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.


విజ్ఞాన్ వర్సిటీ వీసీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్‌తో గ్రెగరీ కొల్లియన్ తదితరులు

కాపుల అభ్యున్నతి టీడీపీతోనే..

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చందు సాంబశివరావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కాపుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చందు సాంబశివరావు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న విజయవాడ ఏలూరు రోడులోని 'ది వెన్యూ'లో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావుల అధ్వర్యంలో కాపు నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు కాపు సంఘాల ప్రతినిధులు, కాపు నాయకులు సమావేశంలో పాలు పంచుకోనున్నట్లు వివరించారు. కాపుల అవసరాలు, వారిని బీసీలో చేర్చడం వంటి విషయాలపై ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. పార్టీలకతీతంగా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులస్తులందరూ పాల్గొని తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లొచ్చన్నారు.

టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వద్రాణం హరిబాబు మాట్లాడుతూ కాపులకు మేలు చేసే పార్టీ ఒక్క టీడీపీ మాత్రమేనన్నారు. కాపులను బీసీల్లో చేర్చే కల చంద్రబాబు సాకారం చేయనున్నారని తెలిపారు. కాపుల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏబీకేఎస్ జాతీయ అధ్యక్షుడు చలమలశెట్టి రామానుజయ సారథ్యంలో విజయవాడ మున్సిపల్ కార్యాలయం నుంచి బారీ బైకు ర్యాలీతో ముఖ్యమంత్రిని సభావేదిక వద్దకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు పిలుపునిచ్చారు. అనంతరం ఏబీకేఎస్ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్‌గా నియమితులైన వద్రాణం హరిబాబును చందు సాంబశివరావు, టీవీరావులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీవీరావు, యర్రగోపు నాగేశ్వరరావు, తెలుగు మహిళ పోతురాజు ఉమాదేవి, డేగల రవి, మేకల బాబురావు, బొక్కనం శివరావు తదితరలు పాల్గొన్నారు.


వద్రాణం హరిబాబును సన్మానిస్తున్న చందు సాంబశివరావు, టీవీ రావు

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

కాంక్రీట్

నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.







ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులు గానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి




దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 16 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.60 (2) ₹ 14 (3) ₹ 16 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is approximately what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 6 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM, Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹344.81$

$S.I = \frac{1600\times2\times10}{100} = ₹320$

∴ Required difference

$= 344.81 - 320 = ₹24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5} = 25$ days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times 20 \times 2.5 = ₹12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10):

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

$= 57.48\% \approx 57\%$

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

$= 792 - 450 = 342$

9. (5) Required ratio

= 13 : 6

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total

$= 351 + 108 = 459$

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distance travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1,4 m,

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ $S.P = 50000 \times \frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375 \times \frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధ ధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదుపరి యనాయ్, నుర్వేష్, సానియా అలీజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకున్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకున్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పుజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్పికర్ మైమైటి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ప్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ పెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
● పాలిమర్ ● ఎఐఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఈఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)
పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

ఊరి బాట..

● వరుస సెలవులతో ఊళ్లకు పయనం
● ప్రయాణికుల రద్దీతో రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిట
● కిక్కిరిసిన బస్సులు, రైళ్లు
● ప్రైవేటు ఆపరేటర్ల దోపిడీ షురూ

గుంటూరు, ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలకు వరుసగా నాలుగు రోజులు సెలవుదినాలు రావడంతో ప్రజలు భారీ సంఖ్యలో స్వస్థలాలకు ప్రయాణమయ్యారు. దీంతో జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ నాలుగు రోజులు రెగ్యులర్‌గా నడిచే రైళ్లతోపాటు రైల్వే శాఖ నడుపుతోన్న ప్రత్యేక రైళ్లలో కూడా రిజర్వేషన్ టికెట్లు బుకింగ్ అయిపోయాయి. వెయిటింగ్ లిస్టులో కూడా టికెట్లు లభించని పరిస్థితి. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ప్రయాణికులతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. రెండో శనివారం, ఆదివారం, సోమవారం(కృష్ణాష్టమి), మంగళవారం(స్వాతంత్ర్య దినోత్సవం) కావడంతో వరుస సెలవుదినాలు వచ్చాయి. అధికమాసం కారణంగా ఈ నాలుగు రోజుల్లో వివాహ వేడుకలు కూడా భారీ సంఖ్యలో జరుగుతున్నాయి. దీంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్టణం వంటి నగరాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో జిల్లాకు వచ్చారు. అలానే ఇక్కడి నుంచి కూడా వివిధ నగరాల్లో నివాసం ఉంటున్న తమ బంధువుల ఇళ్లకు చాలామంది ప్రయాణమయ్యారు.

ప్రయాణికుల రద్దీని ముందుగానే అంచనా వేసిన రైల్వే శాఖ ఈ నాలుగు రోజులు సికింద్రాబాద్, కాచిగూడ నుంచి కాకినాడకు గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. వీటిలో టికెట్ ఛార్జీ సాధారణ రైళ్ల కంటే ఎక్కువ అయినప్పటికీ ప్రయాణికులు ఇప్పటికే టికెట్లు బుకింగ్ చేసేసుకొన్నారు. వెయిటింగ్ లిస్టు, రిమోట్ లొకేషన్, పూల్డ్‌కోటా టికెట్లు కూడా అయిపోవడంతో చాలా రైళ్ల బుకింగ్ స్టేటస్‌లో రిగ్రెట్ వస్తోంది. పల్నాడు, ఇంటర్‌సిటీ, జన్మభూమి, శబరి, చెన్నై, విశాఖ, ఫలక్‌నుమా, నాగర్‌సోల్, నర్సాపూర్, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్ల రిజర్వేషన్ బోగీలు కూడా జనరల్ కోచ్‌లను తలపించేలా కిక్కిరిసిపోతోన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్‌డ్ ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రైల్వే శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. అలానే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను తాత్కాలికంగా అదనపు బోగీలతో నడిపేందుకు ఏర్పాట్లు చేసింది.


రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

ట్రావెల్స్ ఆపరేటర్ల దోపిడీ షరా మామూలే..

రద్దీ సమయాల్లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆపరేటర్ల దోపిడీ షరామామూలైపోయింది. టికెట్ ఛార్జీలు అమాంతం పెంచేశారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌కు రూ.450కి మించి వసూలు చేయరు. అలాంటిది దానిని రూ.900కు పెంచారు. బెంగళూరు, చెన్నై నగరాలకు టికెట్ ఛార్జీలను రూ.1,500 నుంచి రూ.2,190 వరకు వసూలు చేస్తున్నారు. సెలవులు ముగిసే తేదీ అయిన ఆగస్టు 15న ఛార్జీ అదనంగా ఉంది. అయినప్పటికీ ఎయిర్ సస్పెన్షన్ బస్సుల్లో టికెట్లు చాలావరకు రిజర్వ్ అయిపోయాయి.


కిటకిటలాడుతున్న బస్టాండ్

శిశుమందిర్‌లో విలువలతో కూడిన విద్య


● శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట టౌన్ : సరస్వతి శిశు మందిర్‌లో విద్యార్థులకు చదువుతోపాటు విలువలు, క్రమశిక్షణ వస్తుందని, శిశుమందిర్‌లో పిల్లలను చేర్పిస్తున్న తల్లిదండ్రుల విచక్షణను అభినందించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ప్రహరీని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల మాట్లాడుతూ శిశు మందిర్‌కు రెండు దశాబ్దాల చరిత్ర ఉందని.. చదువు, సంస్కారం, క్రమశిక్షణ, సంస్కృతి, ఆధ్యాత్మికతకు సరస్వతి శిశు మందిర్ మార్గంగా ఉందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పాఠశాలలో బోధన జరగాలని సూచించారు. విద్యాసంస్థలన్నీ ఇటువంటి మంచి వాతావరణంలో సాగాలన్నారు. ముందుగా శిలాఫలకాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. హైదరాబాద్ యాపిల్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌వీ శ్రీనివాసరావు రూ.లక్ష చెక్కును పాఠశాలకు విరాళంగా అందజేశారు. సరస్వతి శిశుమందిర్ జిల్లా అధ్యక్షుడు వనమా పూర్ణచంద్రరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచారక్ ఎస్.భరత్ కుమార్, పాఠశాల కార్యదర్శి మిరియాల నాగప్రసాదు, మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులకు జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు. ప్రహరీ గోడకు రాయపాటి సాంబశివరావు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు, ఆయిల్ మిల్స్ అసోసియేషన్ రూ.4 లక్షలు విరాళంగా అందజేయటంతో నిర్మాణం పూర్తి చేశారు.


మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, పక్కన రాయపాటి శ్రీనివాసరావు

ఓ ఐడియా ప్రమాదాన్ని నివారిస్తుంది!

● రోడ్డు ప్రమాదాలపై షార్ట్ ఫిల్మ్‌లకు ఆహ్వానం
● సెప్టెంబర్ 10లోపు పంపండి
● ఉత్తమమైన మూడింటికి బహుమతులు
● రూరల్ జిల్లా ఎస్పీ అప్పలనాయుడు


మాట్లాడుతున్న అప్పలనాయుడు

గుంటూరు : రూరల్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన నిమిత్తం విస్తృత ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. శనివారం పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వినూత్న ఆలోచనలు, సృజనాత్మకతతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం నింపేలా ఐదు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ తీసి సీడీ లేదా డీవీడీ లేదా వాట్సాప్ (సెల్ నం: 98482 70789) ద్వారా, లేదా spgunturrural@gmail.comకు, లేదా రూరల్ పోలీస్ పీఆర్వోకు కొరియర్/నేరుగా అందించవచ్చన్నారు. షార్ట్ ఫిల్మ్‌ను సెప్టెంబర్ పదో తేదీలోగా పంపాలని ఎస్పీ కోరారు. వీటిని రోడ్డు భద్రతా కమిటీ పరిశీలించి ఉత్తమంగా ఉన్న మూడింటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు రూరల్ పోలీసు పీఆర్వో (సెల్ నం: 94906 19392)ను సంప్రదించాలని సూచించారు. విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ షార్ట్ ఫిల్మ్ రూపొందించవచ్చన్నారు. పోటీలకు పంపిన అన్ని షార్ట్ ఫిల్మ్‌ను కూడా ప్రజల్లో అవగాహన కోసం ఉపయోగిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

పేటకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి

● రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ● సీఆర్ క్లబ్‌లో ఇండోర్ షటిల్ కోర్టు ప్రారంభం

చిలకలూరిపేట : చిలకలూరిపేట ప్రాంతం నుంచి అంతర్జాతీయ గుర్తింపు సాధించేలా క్రీడాకారులను తయారు చేసేందుకు సీఆర్ క్లబ్ నిర్వాహకులు కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. పట్టణంలోని సీఆర్ క్లబ్‌లో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్టును మంత్రి ప్రత్తిపాటి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఆటలు ఆడటం ద్వారా శరీరానికి వ్యాయామంతోపాటు ఆరోగ్యం చేకూరుతుందన్నారు. మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా క్లబ్‌లో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటుతో క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. క్లబ్‌లో సౌకర్యాల కల్పనతోపాటు ప్రతి నెలా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆపదలో ఉన్నవారికి ఆర్థికసాయం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు అభినందనీయులని మంత్రి అన్నారు. ఇదే స్ఫూర్తితో మంచి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షుడు మద్ది లక్ష్మయ్య, కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, కోశాధికారి నన్నపనేని వెంకట్రామయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, సాంస్కృతిక విభాగం సభ్యులు చెరుకూరి కాంతయ్య, గోరంట్ల నారాయణ, క్లబ్ సభ్యులు సాదినేని హనుమంతరావు, మల్లాది శివన్నారాయణ, ముద్దన నాగేశ్వరరావు, గడగొట్టు రజనీ, బంగారుబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షుడు మల్లెల రాజేష్‌నాయుడు, షేక్ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.


షటిల్ ఆడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

'14న శ్రీకృష్ణాష్టమి వేడుకలకి యాదవులు తరలిరావాలి'

కారంపూడి: ఈనెల 14వ తేదీన విజయపురిసౌత్‌లో జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకలు, ఉట్లుకొట్టే కార్యక్రమానికి జిల్లాలోని యాదవ సంఘ నేతలంతా తరలిరావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గర్రె వెంకటేశ్వరరావు యాదవ్ కోరారు. యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు చల్లా ప్రసాద్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన యాదవ సంఘ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజయపురిసౌత్‌లో శ్రీకృష్ణభవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు దాసరి కోటయ్య, గోళ్ల సురేష్ యాదవ్, నాగరాజు, లక్ష్మీనారాయణ, హనుమంతరావు, పేరయ్యలు పాల్గొన్నారు.

గుంటూరు జట్టుకు 161 పరుగుల ఆధిక్యం

● సెంచరీతో ఆకట్టుకున్న కెప్టెన్ రషీద్



నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు శనివారం 308 పరుగులు చేసి 161 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ ఎస్‌కే రషీద్ 127 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో అఖిల్ 37 పరుగులు, జయసూర్య 34 పరుగులు, అక్షయ్ 24 పరుగులు చేశాడు. శ్రీకాకుళం జట్టులోని యూ తరుణ్ ఐదు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు నష్టపోయి 37 పరుగులు చేసింది. పోటీలను ఆంధ్రా అండర్ - 16 సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్‌ఎన్ ప్రసాదురెడ్డి, జిల్లా సెలెక్టర్ టీ అమరనాథ్, శరత్, రమేష్, ఏసీఏ కోచ్ కృష్ణారావు, గ్రౌండ్ కో-ఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ : తహసీల్దారు

రాజుపాలెం: రైతుకు సేవలందించేందుకు రెవెన్యూ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తహసీల్దారు నగేష్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 16న నెమలిపురి, 17న దేవరంపాడు, 18న కోటనెమలిపురి, కొండమోడు, 19న అనుపాలెం, అంచులవారిపాలెం, 21న చౌటపాపాయపాలెం, 22న రాజుపాలెం, బ్రాహ్మణపల్లి, 23న రెడ్డిగూడెం, మొక్కపాడు, 24న గణపవరం, 26న బీరవల్లిపాయ, 28న బలిజేపల్లి, కొత్తపాలెం, 29న ఉప్పలపాడు, 30న ఇనిమెట్ల సభలు జరుతాయని చెప్పారు.

15న వనితా కార్డుల మేళా

● ఆర్టీసీ డీఎం అబ్దుల్ సలాం

మాచవరం: మండల కేంద్రమైన మాచవరంతోపాటు వెల్లంపల్లి గ్రామాల్లో ఈ నెల 15వ తేదీన వనితా కార్డుల మేళా నిర్వహిస్తున్నట్లు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ సలాం శనివారం తెలిపారు. కార్డులు కావాల్సిన వారు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్	జయజానకినాయక
జయలక్ష్మీ	నేనే రాజు నేనే మంత్రి
గంగామహల్	లై

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6, ఆకు కూర కట్టు: 5.



పిడుగురాళ్లలోని మాగాణి పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు, దాచేపల్లిలో నాటేందుకు కుప్పగా వేసిన వరినారు, నాట్లు వేస్తున్న కూలీలు

కరుణించిన వరుణుడు..

◆ వరిసాగుకు రైతు సిద్ధం
◆ చురుకుగా సాగుతున్న నాట్లు

పిడుగురాళ్లరూరల్: మండల పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వాన రైతులకు కొంత ఊరటనిచ్చింది. ఇప్పటి వరకు వాన లేకపోవడంతో వరి సాగు చేసేందుకు రైతులు వెనకడుగు వేశారు. పత్తి, మిర్చి వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించారు. గతంలో పల్నాడు వైపు వేల హెక్టార్లలో సాగయ్యే వరి ఇప్పుడు చాలా వరకు తగ్గిపోయింది. వరిసాగుపై మక్కువతో బోర్లు ఉన్న కొంత మంది రైతులు నారుమడులు పోసుకున్నారు. నారు తయారుగా ఉన్నప్పటికీ నాటు వేసేందుకు సరిపడా నీరు వారు అయోమయంలో పడ్డారు. ఈ స్థితిలో రెండు రోజులుగా కురుస్తున్న వాన వారిలో ఆశలను చిగురింపజేసింది.

వాగుల ఒడ్డుకే పరిమితమైన వరిసాగు

దాచేపల్లి: వాగులు, చెరువులు, విద్యుత్ బోర్ల సౌకర్యం ఉన్న పొలాలకే వరి సాగు పరిమితమైంది. మూడేళ్లుగా సాగర్‌జలాలు రాకపోవడంతో పల్నాటి ప్రాంతంలోని మాగాణి భూములు మెట్టగా మారాయి. ఒకప్పుడు బస్తాలకొద్దీ ధాన్యాన్ని నిల్వచేసే రైతులు నేడు కేజీల లెక్కన బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దాచేపల్లి మండలంలో నాగులేరు, నల్లవాగు ఒడ్డున ఉన్న పంట పొలాల్లో వరిని సాగుచేస్తున్నారు. దాచేపల్లి, శంకరాపురం, భట్రుపాలెం, నడికూడి, కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు వాగుల కింద మాత్రమే వరి పంటను పండిస్తున్నారు. గతంలో దాచేపల్లి మండలంలో ఐదు వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేసేవారు. సాగర్ జలాలు వచ్చిన కొత్తలో రెండు పంటలు పండించేవారు. క్రమేణా ఒక పంటకు మాత్రమే పరిమితమైంది. ఆ తరువాత అదికాస్తా వాగుల వరకే పరిమితం కావడం శోచనీయం. పదిమందికి పట్టెడన్నం పెట్టే రైతన్న నేడు కేజీల్లో బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు రేషన్ దుకాణాల వద్ద క్యూలో నిల్చుంటున్నాడు. దమ్ము చేయించడం నుంచి వరినారు నాటేవరకు ఎకరాకు ఐదు వేల రూపాయల వరకు అవుతుందని రైతులు తెలుపుతున్నారు.



పాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

'అందరికీ ఇళ్లు'లో పాస్టర్లకు లబ్ధి

ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్లటౌన్: ప్రతి వ్యక్తి కొంత సమయం భగవంతుడి సేవకు ఉపయోగించడం వల్ల మానసిక ప్రశాంతత, నూతనోత్తేజం కలుగుతాయని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన పాస్టర్ల సమావేశానికి ఎమ్మెల్యే యరపతినేని ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ పట్టణానికి మంజూరైన అందరికీ ఇళ్లు పథకంలో పాస్టర్లకు లబ్ధి చేకూరుస్తానని తెలిపారు. తాను చిన్నతనంలో రెంటచింతలలో చదివేటప్పుడు క్రమం తప్పకుండా చర్చికి వెళ్లే అలవాటు ఉందని, ఆ క్రమశిక్షణే తన ఈ ఎదుగుదలకు ఉపయోగపడిందన్నారు. టీడీపీ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌లో కేటాయింపు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ హైమావతి, మార్కెట్ యార్డు ఛైర్మన్ నిమ్మయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ అద్దంకి బాబు, పాస్టర్లు వర్ల ఆదాం, ఇసాక్, శ్యామ్‌సన్, వర్ల రత్నం, పాండురంగ శ్రీను, సయ్యద్ అమీర్ అలీ పాల్గొన్నారు.

నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థి గెలుపు ఖాయం

● పార్టీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము



సమావేశంలో పాల్గొన్న టీడీపీ మండల నాయకులు

కారంపూడి: ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నిక పోరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సునాయాసంగా జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయాన్ని శనవారం ఆయన ప్రారంభించారు. సమావేశానికి పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పవరపు రత్తయ్య అధ్యక్షత వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ప్రజలు చీకొడుతున్నారని రాము తెలిపారు. సమావేశంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వల్లెపు శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి పలిశెట్టి రాఘవ, మాజీ సర్పంచ్‌లు దొడ్డ వెంకటనారాయణ, నర్సింగ నాగేశ్వరరావు, దివ్యాంగుల కమిటీ మండల ఛైర్మన్ పుల్లారావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు బొల్నేడి మల్లికార్జునరావు, మైనార్టీ నాయకుడు షేక్ స్త్రైలాబ్‌జాని, బీసీ నాయకుడు కటికల బాలకృష్ణ, తెలుగుయువత నాయకుడు ఎన్ ప్రసన్నాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అంకాళమ్మకి బోనాలు

శ్రావణమాసంలో అంకాళమ్మకి వివిధ సామాజిక వర్గాలు కుంకుమబండ్లు కట్టి, బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ముదిరాజు సామాజిక వర్గం నేతలు కుంకుమ బండ్లు కట్టి, మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని వచ్చి, అమ్మవారికి సమర్పించారు.

(కారంపూడి)

జగన్ అసత్యాలు పలకడం మానుకోవాలి

మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ పూజల

రాజుపాలెం: తెలుగు రాష్ట్రాలను సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే మేటిగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును జగన్ అభివృద్ధి చేయలేదని చెప్పడం నంద్యాల ప్రజలను మభ్య పెట్టడానికేనని మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ పూజల చినవెంకటకోటయ్య విమర్శించారు. శనివారం ఆయన రాజుపాలెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీకే ఇచ్చిన స్క్రిప్టు చదవడం, కామెంట్లు చేయడం వలన జగన్‌కు ఒరిగేదేమిలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తప్పుడు సమాచారాలతో ముఖ్యమంత్రి చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో మండలాభివృద్ధి కమిటీ ఛైర్మన్ నర్రా బాబురావు, అనుపాలెం సొసైటీ అధ్యక్షురాలు దగ్గుల అనంతలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వర్ల భాగ్యమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ అంకాళ్ల ప్రభుదాసు, నాయకులు షేక్ పెంట్‌బుడే, గంగవరపు రామలక్ష్మణరావు, శనగపోల నరసింహారావు, సేవా శామ్యేలు, పళ్లపాటి రాములు, నల్లమోతుల శ్రీనివాసరావు(వాసు), గడేసు వెంకట్రావు, పగడాల నరసింహారావు, మొర్రిబోయిని వెంకటప్పయ్య, సకినాల వలిరాజు తదితరులు న్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

గిట్టుబాటు లేని బొప్పాయి



పందిటివారి పాలెంలో కాపుకొచ్చిన బొప్పాయి తోట

పిడుగురాళ్లటౌన్: పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం, జూలకల్లు, గుత్తికొండ, తుమ్మలచెరువు, వీరాపురం గ్రామాల పరిధిలో రైతులు నాలుగేళ్లుగా బొప్పాయి సాగు చేస్తున్నారు. సుమారు 80 ఎకరాల్లో సాగు చేశారు. హైబ్రిడ్ విత్తనం కావడంతో వంద రోజుల్లో పంట చేతికొస్తుందనే ఉద్దేశంతో గత ఏడాది జూన్, జూలై మాసాల్లో మొక్కలు నాటారు. అవి ఇప్పటికి మూడు, నాలుగు దఫాలుగా కోత కొచ్చాయి. మరో రెండు దఫాల వరకు కాయలు వచ్చే అవకాశముందని బొప్పాయి సాగుచేస్తున్న రైతులు తెలిపారు. బొప్పాయి సాగుకు అయ్యే ఖర్చులో సగం కూడా రాకపోవడంతో రైతులకు ఏమిచేయాలో పాలుపోవడం లేదు. సొంతభూమి లేని రైతులు ఎకరా 15 వేలు కౌలు చెల్లించి మరీ బొప్పాయి సాగుకు చేశారు. ఎకరం బొప్పాయి సాగుకు సుమారు రూ.25వేల వరకు ఖర్చవుతుంది. దిగుబడి ఓ రకంగా ఉన్నప్పటికీ బొప్పాయి కాయలు బయట ప్రాంతాలకు ఎగుమతికి డిమాండ్ లేక స్థానిక వ్యాపారులకే అందిన ధరకు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల్లో రెండు దఫాలు బోర్ల సాయంతో నీటి తడులందించి మరీ బొప్పాయి పండించారు. కొనుగోలు చేసేందుకు బయటి వ్యాపారులు రాక పోవడం రైతులకు నష్టమే మిగిలేలా ఉంది.

● పెట్టుబడి రాక రైతుల కష్టాలు



ప్రోత్సాహం లేదు

ఉద్యాన శాఖ బొప్పాయి సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహక నగదు అందిస్తానన్నది. నేటికీ ఇవ్వలేదు. ఎకరాకు రూ. 20వేలు ఖర్చుచేసి రెండెకరాల్లో బొప్పాయిసాగు చేశా. దిగుబడి ఉన్నప్పటికీ కొనేవారు లేక ఇబ్బంది పడుతున్నాం.

- బొగ్గవరపు భార్గవి, రైతు


ఎగుమతులుంటే మేలు



పల్నాటి ప్రాంతంలో పండే బొప్పాయికి ఎగుమతులు ఉంటేనే మేలు కలుగుతుంది. లేదంటే కష్టాలే. కుటుంబమంతా దీనిపైనే జీవిస్తున్నాం. స్థానిక వ్యాపారులు తక్కువ ధరకే కాయలను కొనుగోలు చేస్తున్నారు.

- గుర్రం లక్ష్మీకోటమ్మ

అప్పులే మిగులుతున్నాయి



నాలుగేళ్లుగా బొప్పాయిసాగు చేస్తున్నా. ఈఏడాది వర్షాలు లేక నీటి తడులు సాయంతో పంటను ఆదుకోవాల్సి వచ్చింది. తీరా పండాక గిట్టుబాటు ధరలేకపోవటం, పెట్టిన పెట్టుబడి రాక ఆర్థిక ఇబ్బందుల్లో వ్యవసాయానికి స్వస్తి చెప్పాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నాను.

- రావిపాటి అక్కయ్య, రైతు



సమావేశంలో ప్రసంగిస్తున్న అభివృద్ధి కమిటీ చైర్మన్ లింగయ్య

అత్యవసర సామగ్రి కొనుగోలుకు అనుమతి కోరాం : లింగయ్య

కారంపూడి: 24 గంటల కాన్పుల ఆసుపత్రిగా మార్చిన స్థానిక పీహెచ్‌సీలో రోగులకు వైద్యసేవలు అందించడానికి కావాల్సిన అత్యవసర సామగ్రి కొనుగోలు చేయడానికి అనుమతి ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖను కోరుతున్నట్లు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముక్కపాటి లింగయ్య అన్నారు. శనివారం పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎంపీపీ రామావత్ నాగుల్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విరిగిన పాత ఇనుపమంచాలు, వస్తువులు టెండర్ల ద్వారా అమ్మి, ఆ వచ్చిన మొత్తాన్ని పీహెచ్‌సీలో అభివృద్ధి పనులకు కేటాయించాలన్నారు. డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్యసదుపాయలు అందించడానికి వాహన సదుపాయం లేదన్నారు. ఆరు పడకల వైద్యశాలను పది పడకలకు పెంచేలా చూడాలని, రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. డాక్టర్ ఆంజనేయులనాయక్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వైద్యశాలలో పారిశుధ్యం కోసం విడుదలయ్యే రూ.1.75లక్షలను వివిధ పనుల నిమిత్తం ఉపయోగించేలా కమిటీ తీర్మానం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎంపీ నిధుల నుంచి వేసిన మంచినీటి బోరును లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు ఆతుకూరి రామాంజనేయులు, కొమ్మెర కొండలు, మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ మోదింసా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ డి. పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్స్ పాఠశాలలో 'తల్లికి వందనం'



తల్లిదండ్రుల విలువను పిల్లలు మర్చిపోతున్న తరుణంలో వారి ప్రాముఖ్యాన్ని తెలియజేసే విధంగా శనివారం స్థానిక స్కాలర్స్ పాఠశాలలో విద్యార్థులతో తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం అనే కార్యక్రమం చేపట్టడం ద్వారా విద్యార్థులకు వారి విలువలు, పాటించాల్సిన అంశాలు అర్థమవుతాయని తెలిపారు. పిల్లలతో తల్లుల కాళ్లు కడిగించి, పాదాభివందనం చేయించారు. డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో తల్లి పాత్ర విశిష్టతను వివరిస్తూ ప్రతి పిల్లవాడి జీవితం వెనుక తల్లి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. (పిడుగురాళ్లటౌన్)

మరమ్మతులు చేపట్టరూ..





మండలంలోని వెంకటాయపాలెం జిల్లా పరిషత్ రోడ్డు అధ్వానంగా తయారైంది. మన్నెసుల్తానపాలెం నుంచి వెంకటాయపాలెం వెళ్లే ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్డు ఏర్పాటు చేసి సుమారు ఏడేళ్లు కావస్తున్నా కాంట్రాక్టర్ ఇంత వరకు మరమ్మతులు చేపట్టలేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇటీవల పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గ్రామంలో పర్యటించినపుడు ఈ రోడ్డును పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చి, అధికారులను పిలిపించి అంచనా వేసి, రోడ్డు నిర్మించేలా చూడాలని ఆదేశించారు. కానీ, ఇంతవరకు మరమ్మతులు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మన్నెసుల్తానపాలెం నుంచి వెంకటాయపాలెం వైపు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. (బెల్లంకొండ)

గంటల రామలింగేశ్వరుడికి ఘటాభిషేకం



కరువుకాటకాల నుంచి కాపాడమని కోరుతూ తంగెడలోని గంటల రామలింగేశ్వరుడికి శనివారం ఘటాభిషేకం చేశారు. గ్రామస్థులు కుండలతో కృష్ణానదిలో నుంచి నీళ్లు తీసుకొచ్చి లింగాకారం నిండేంత వరకు అభిషేకించారు. గ్రామస్థులు గోగిరెడ్డి కాశీరామిరెడ్డి, కాసర్ల నరిసింహారెడ్డి, దేవళ్ల వీరస్వామి తదితరులు సహకరించారు. సుమారు గం.6లపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పదకొండుమంది బ్రాహ్మణులు వేద పఠనం చేశారు. **- తంగెడ,(దాచేపల్లి)**

ప్రతి విద్యార్థి మొక్క నాటాలి : ఎస్‌హెచ్‌వో

పిడుగురాళ్ల: ప్రతి విద్యార్థి ఒక మొక్క పెంచడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని పట్టణ ఎస్‌హెచ్‌వో ఎం.హనుమంతరావు తెలిపారు. శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ వసతి గృహంలో చదివే ప్రతి విద్యార్థి ఒక్కొక్క మొక్కను నాటి, దత్తత తీసుకుని మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. విద్యార్థులతో కలిసి బాలికల వసతి గృహంలో 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రబాబు, చింతలపూడి రామమూర్తి, వసతి గృహ వార్డెన్ సుమతి, అంగన్‌వాడీ కార్యకర్త ఎం. శాంతకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బాలికల వసతిగృహంలో మొక్క నాటుతున్న ఎస్‌హెచ్‌వో హనుమంతరావు

ఉల్లాసంగా చిన్నారుల ఉట్టి కొట్టుడు



కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపురంలోని రాంనగర్ పాఠశాల చిన్నారులకు గోపికలు, కృష్ణుడి వేషధారణ వేశారు. తల్లిదండ్రులు, టీచర్లు ప్రోత్సహించి, చిన్నారులతో ఉట్టి కొట్టించారు. గోపికలతో కలసి కృష్ణుడు ఆడిపాడిన పద్యాలు, పాటలను పాడించారు. కార్యక్రమంలో కార్యకర్తలు కె.వి.లక్ష్మీ, పి.రాజ్యలక్ష్మీ, పి.లక్ష్మీ, షేక్ ఖైరున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు. (దాచేపల్లి)

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

గ్రంథాలయం జ్ఞాన సముపార్జనకు నిలయం

● ఏఎన్‌యూ వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్



సభలో మాట్లాడుతున్న వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ గ్రంథాలయం జ్ఞాన సముపార్జనకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించడానికి దోహదపడుతుందని వైస్‌చాన్సలర్ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. వర్సిటీ గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. వర్సిటీ గ్రంథాలయాధికారి, పాలకమండలి సభ్యుడు ఆచార్య కోడెల వెంకట్రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించడం హర్షణీయమన్నారు. గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు, గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు వినియోగించుకోవాలని కోరారు. గ్రంథాలయాధికారి ఆచార్య కె.వెంకట్రావు మాట్లాడుతూ డాక్టర్ ఎస్.రంగనాథన్ గ్రంథాల అభివృద్ధికి, గ్రంథాలయ శాఖ అభివృద్ధికి కృషి చేశారన్నారు. గ్రంథాలయంలో లిఫ్ట్ సౌకర్యం, ఓన్ బుక్, రీడింగ్ రూమ్, ఎంఎల్ఐసీ కోర్సు ప్రారంభించినందుకు వీసీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కెఆర్ఎస్ సాంబశివరావు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.కోటేశ్వరరావు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ శాస్త్ర ఆచార్యులు పి.భాస్కరరావు, అమెరికాలో గ్రంథాలయాధికారిగా పనిచేస్తున్న ఐ.సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య పీజీ పరీక్షల ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో మే నెలలో జరిగిన దూరవిద్యాకేంద్రం ఎమ్మెస్సీ జువాలజీ, మైక్రోబయాలజీ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల అయినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ప్రతి పేపరుకు రూ.960 వంతున ఈనెల 24 తేదీలోపు ఫీజు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

రైతుసేవలో... ప్రత్యేకాధికారుల నియామకం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల నియమించారు. నియోజకవర్గాలవారీగా స్పెషల్ డిప్యూటీకలెక్టర్ స్థాయి అధికారులకు బాధ్యతలు కేటాయించారు. వీరు సంబంధిత మండల స్థాయి బృందాలను సమన్వయం చేసుకుంటారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాలకు గుంటూరు ఆర్‌డీవో బండ్ల శ్రీనివాసరావు (సెల్‌నం: 98499 04006), మంగళగిరికి జడ్పీ సీఈవో ఎస్ వెంకటసుబ్బయ్య (98499 03355), సత్తెనపల్లికి పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ధనుంజయ (94039 97788), తెనాలి, వేమూరు నియోజకవర్గాలకు తెనాలి ఆర్‌డీవో జి.నరసింహులు (98499 04008), పొన్నూరు, రేపల్లె నియోజకవర్గాలకు పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పీఏ (90100 87774), బాపట్లకు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ (97013 85325), నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాలకు ఆర్‌డీవో జి. రవీందర్ (98491 50077), గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు ఆర్‌డీవో ఈ.మురళి (98499 04015)లను నియమించారు.

బ్రాయిలర్ ధరలు


అమరావతి

బ్రాయిలర్ బర్డ్	81.00,88.00,98.00
చికెన్ విత్ స్కిన్	156.00
చికెన్ స్కిన్‌లెస్	166.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	78.00
రిటైల్ లైవ్	92.00
విత్‌స్కిన్	129.00
స్కిన్‌లెస్	152.00



జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 32 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 34-27, తెనాలి 32-26, మాచర్ల 32-24, బాపట్ల 33-27, నరసరావుపేట 32-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి ఆదివారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 7, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 5, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 3, 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర(ఏసీ)- 7, 8.30 - గుంటూరు -చెన్నై - సూపర్ లగ్జరీ - 2 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.40 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శనివారం నాటికి 500.40 అడుగులు ఉంది. ఇది 115.94 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 583 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 804 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 804 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 778.20 అడుగులు ఉంది. ఇది 19.71 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 2.13 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శనివారం 2.13 టిఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3622 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3622 క్యూసెక్కులనీరు శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 9.9 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 140 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 617 క్యూసెక్కుల నీరు, పశ్చిమకాల్వకు 258 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 415 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 1021 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 760 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. వర్సిటీ వృక్ష శాస్త్రం, సూక్ష్మజీవి శాస్త్రం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే సదస్సు బ్రోచర్‌ను వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్ ఖాసిం, కార్యనిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ రోశయ్య, చైర్‌పర్సన్‌గా ఆచార్య విజయలక్ష్మి, కోచైర్‌పర్సన్‌గా డాక్టర్ అమ్మణి వ్యవహరించనున్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

స్పీకర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట : క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. నరసరావుపేట క్రీడా ప్రాంగణం అభివృద్ధికి చేస్తున్న కృషికి కృతజ్ఞతగా స్టేడియం కమిటీ సభ్యులు శనివారం డాక్టర్ కోడెలను ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ స్టేడియంను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కమిటీ కన్వీనర్ మందాడి రవికుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సత్తెనపల్లి రోడ్డులోని కత్తవ చెరువు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శాసన సభాపతి డాక్టర్ కోడెల నిధులు మంజూరు చేయించారని చెప్పారు. స్టేడియం పక్కన ఉన్న వాగును సీసీ డ్రెయిన్‌గా అభివృద్ధి చేయటం, స్టేడియంకు ప్రహరీ నిర్మాణం, తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటులో కోడెల విశేషంగా కృషి చేశారని అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు కోసూరి లక్ష్మీనారాయణ, డాక్టర్ రామ్‌చంద్, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి వై చిరంజీవి, కండ్లకుంట స్కూల్ హెచ్‌ఎం కట్టా శ్రీనివాసరావు, పీఈటీ సురేష్, చిన రామయ్య, ఇన్నమూరి శ్రీనివాసరావు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి పాల్గొన్నారు.

'వనం- మనం'లో మొక్కలు నాటిన స్పీకర్ కోడెల

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ భారత్, వనం మనంలో శాసన సభాపతి డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన కుటుంబంలోని ప్రతి ఒక్కరి చేత ఒక మొక్క నాటించి సంరక్షింప చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వనం మనం మంచి ఫలితాలను ఇస్తున్నదని, 80 నుంచి 90 శాతం మొక్కలు వరుణుడి ఆశీస్సులతో జీవం పోసుకున్నాయని కోడెల ఆనందం వ్యక్తం చేశారు. మునిసిపల్ ఛైర్మన్, కళాశాల కమిటీ కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిటీ అధ్యక్షుడు కపలవాయి విజయ కుమార్, ఉప్పలపంచు వెంకటేశ్వర పవన్, ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎన్‌వీడీ మహేష్, ఎన్‌సీసీ అధికారి బీఎస్ఆర్‌కే రాజు పాల్గొన్నారు.

పురుగు పట్టిన బియ్యమా?

● మంత్రి ప్రత్తిపాటి ఆగ్రహం

గుంటూరు (పాతగుంటూరు): పేదలకు అందించాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. శనివారం గుంటూరులోని చౌకడిపోల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఏటీ అగ్రహారం శాంతినగర్‌లోని డిపో నంబర్ 174లో తనిఖీలు చేశారు. అక్కడ పురుగుపట్టిన బియ్యం పంపిణీ చేస్తుండడాన్ని గమనించి మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. తనకు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచే 2.50 క్వింటాళ్లు తక్కువగా వే బిల్లులు లేకుండా ఇస్తున్నారని డీలర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పుల్లారావు మాట్లాడుతూ డిపోలో 17.50 క్వింటాళ్లు ఉండాల్సిన బియ్యం 2.50 క్వింటాళ్లు ఉన్నాయని, అవి కూడా పురుగుపట్టి, శుద్ధిచేయకుండా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై డీలర్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పకడ్బందీగా నిత్యావసరాలను అందించడానికి ఈ పోస్, బయోమెట్రిక్ పెట్టినా అక్రమాలు చోటుచేసుకుంటుండడంతో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. అయినా డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ అధికారులు, రవాణాదారులు అవతవకలకు పాల్పడుతున్నారన్నారు. వీటన్నింటిని అరికట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంత్రి వెంట పౌరసరఫరాల శాఖ అధికారులు డీఎస్‌వో చిట్టిబాబు, డీఎం మంజుభార్గవి, తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ కృష్ణచైతన్య, మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మద్దాళి గిరిధర్, చిట్టాబత్తిని చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

ఆ తొమ్మిది గ్రామాల సర్వేపై దృష్టి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: బ్రిటీష్ పరిపాలన ఉన్న సమయం (1915)లో ప్రప్రథమంగా భూముల సర్వే జరిగింది. ఆ తర్వాత మళ్లీ సర్వే, రీసెటిల్‌మెంట్ జరగలేదు. ఆ సందర్భంలో జిల్లాలోని కొన్ని గ్రామాలను సర్వేచేయకుండా వదిలేశారు. నూజెండ్ల మండలంలోని కొండ్రప్రోలులో 2,304.06 ఎకరాలు, అచ్చంపేట మండలం కోగంటివారిపాలెంలో 1,385.16 ఎకరాలు, నాదెండ్ల మండలం నూజెండ్లపల్లి అగ్రహారంలో 344.98 ఎకరాలు, కారంపూడి మండలం సింగారుట్ల అగ్రహారంలో 3,699 ఎకరాలు, నూజెండ్ల మండలంలోని తిమ్మాపురంలో 1,834 ఎకరాలు, వీ అప్పాపురంలో 2,071 ఎకరాలు, బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడులో 5,966 ఎకరాలు, ఈపూరు మండలం అంగలూరులో 1,260 ఎకరాలు, నరసరావుపేట మండలం లింగంగుంట్లలో 1,817.23 ఎకరాల భూములు సర్వే జరగకుండా ఉండిపోయాయి. ఎస్టేట్ రద్దు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఆయా భూములు ఈనాం, జమిందార్ కేటిగిరీలోకి మారాయి. ఆ భూములను దశాబ్దాల తరబడి రైతులు సాగు చేసుకుంటున్నారు. అయితే రైతువారి పట్టాలు లేకపోవడం వల్ల భూములు అనుభవిస్తున్నవారు ఎలాంటి రుణాలు, సబ్సిడీలు, విపత్తులు జరిగినప్పుడు నష్టపరిహారాలు పొందలేకపోతున్నారు. దీనిపై ఆయా గ్రామాల రైతులు అనేక పోరాటాలు జరిపారు.

తొమ్మిది గ్రామాల్లో సర్వే జరిపి రీసెటిల్‌మెంట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ నేటికీ ఒక కొలిక్కి రాలేదు. కొండ్రప్రోలు, కోగంటివారిపాలెం, నూజెండ్లపల్లి అగ్రహారంలో ఇప్పటికే ఫీల్డ్‌సర్వే అయింది. కొండ్రప్రోలులో సర్వే ప్రకారం రికార్డులు కూడా సిద్ధం చేశారు. కోగంటివారిపాలెంలో రికార్డులు రూపుదిద్దుకొనే ప్రక్రియ కొనసాగుతోంది. నూజెండ్ల అగ్రహారంలో రికార్డుల రూపకల్పన ఈ నెలాఖరుకు పూర్తికావాల్సి ఉంది. సింగారుట్ల అగ్రహారం, తిమ్మాపురంలో సర్వే జరుగుతోంది. గుమ్మనంపాడులో వచ్చే నెల ఒకటో తేదీ నుంచి సర్వే ప్రారంభం కానుంది. ప్రభుత్వం ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు వరకు ఆయా గ్రామాల్లో సర్వే పూర్తిచేసి రెవెన్యూ సెటిల్‌మెంట్ చేయాలని జిల్లాకు లక్ష్యంగా నిర్దేశించింది. ఎవరైతే ఈనాం, జమిందార్ భూములు అనుభవిస్తున్నారో సర్వే ద్వారా గుర్తించి వారికి రైతువారి పట్టాలు అందజేస్తారు. కొన్ని ప్రభుత్వ, పోరంబోకు భూములు ఉంటాయి. జిల్లాలోని తొమ్మిది సర్వే కాని గ్రామాల్లో 20 వేల ఎకరాల భూమి ఉంది. వీటిని ఐదు వేల మంది రైతులు అనుభవిస్తున్నారు. రెవెన్యూ సెటిల్‌మెంట్ జరిగితే వీరంతా లబ్ధి పొందుతారని జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల ఆంధ్రజ్యోతికి తెలిపారు.



రేపే మన గుంటూరు లో 29వ బిన్యూ మొబైల్స్ గొప్ప ప్రారంభం
షాపింగ్ ఒక రోజు వాయిదా వేసుకోండి
అద్భుతమైన ఆఫర్స్ సొంతం చేసుకోండి
Catherine Tresa
Tollywood Film Actress
(Sarainodu Movie fame)
Sreemukhi
Famous TV Anchor
మన గుంటూరు లో
టాలీవుడ్ హీరోయిన్ కుమారి కేథరీన్ ట్రెస్సా గారిచే గొప్పప్రారంభం
కుమారి శ్రీ ముఖి గారిచే జ్యోతి ప్రజ్వలన
గుంటూరు జిల్లా లోనే అతిపెద్ద మల్టీ బ్రాండ్ మొబైల్ షోరూమ్
B NEW బిన్యూ
SMART MOBILE STORE
అనివితా కాంప్లెక్స్, బ్రాడి పేట, 4వ లైన్, గుంటూరు
కేవలం ₹699
Dual sim + Camera
Umbrella ఉచితం
కేవలం ₹3499
1GB RAM
PowerBank ఉచితం
కేవలం ₹4999
2GB RAM
కేవలం ₹5499
4G
2GB RAM
5.5" Display
Fingerprint Sensor
కేవలం ₹8999
4GB RAM
Available
Redmi
Preferred Partner
4A / 4 / 3S / 3S+ / Note 4
iPhone 5S ₹16,499
iPhone SE ₹23,999
iPhone 6 ₹26,799
iPhone 7 128GB ₹56,999
FREE
vivo V5S
FREE
oppo F3
SAMSUNG
Galaxy J7 Pro
Galaxy J7 Max
Galaxy J7 Nxt
Available
GIONEE
A1 lite
20MP Selfie
Super Selfie, Super Battery
New Arrival
NOKIA 3
Available
Lenovo
K6 Power
ఉచితం
1099/- విలువైన Laptop Bag
Iron Box ఉచితం
కేవలం ₹999
Dual Sim Mobile + iron Box
జోడి ఆఫర్
కేవలం ₹1399
2 Dual Sim Mobile
ఫోన్ తో ఫ్యాన్
కేవలం ₹1499
Dual Sim Mobile + Fan
కేవలం ₹1999
Smartphone
Fingerprint sensor
1099/- Worth Laptop Bag FREE
కేవలం ₹5999
CELKON DIAMOND
moto e4
Stock Available
మరిన్ని ఆఫర్స్ కోసం మా షోరూం కు విచ్చేయండి
BAJAJ FINSERV
EMI FINANCE
సదుపాయం కలదు
బి న్యూ
SMART MOBILE STORE
అనివితా కాంప్లెక్స్, బ్రాడి పేట, 4వ లైన్, గుంటూరు సెల్: 7799771059
*Condition Apply
మా బ్రాంచిలు : విజయవాడ | గుంటూరు | భీమవరం | తణుకు | తాడేపల్లిగూడెం | కాకినాడ
రాజమండ్రి | అమలాపురం | నెల్లూరు | కర్నూలు | నంద్యాల | ప్రొద్దుటూరు | తిరుపతి | మదనపల్లి

నేడు టీడీపీ పట్టణ కమిటీ సమావేశం

చిలకలూరిపేట టౌన్ : ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో టీడీపీ పట్టణ కమిటీ సమావేశం జరుగుతోందని ఆ పార్టీ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లెల రాజేష్‌నాయుడు, పఠాన్ సమద్‌ఖాన్ శనివారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. పట్టణ పార్టీ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల సభ్యులు, బూత్ కన్వీనర్లు, నాయకులు హాజరు కావాలని కోరారు.

చాలీచాలని గదులు.. చెట్ల కింద చదువులు!

● మూలన పడ్డ కంప్యూటర్లు ● నిరుపయోగంగా ల్యాబ్ పరికరాలు ● సబ్జెక్టు టీచర్ల కొరత ● ఇబ్బందుల్లో విద్యార్థులు
● ఇదీ తూబాడు ఉన్నత పాఠశాల దుస్థితి



దుమ్ముపట్టిన కంప్యూటర్లు

ఆ పాఠశాల సమస్యలకు నిలయమైంది. తరగతులకు సరిపడా గదులు లేవు. ఒక గదిని రెండుగా విభజించి బోధనను కొనసాగిస్తున్న పరిస్థితి ఉంది. ఇంకా 6 అదనపు గదులు అవసరం. దీంతో చెట్ల కింద తరగతులు నడుస్తున్నాయి. సబ్జెక్టు టీచర్ల కొరతా కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. ఇందుకు తూబాడు ఉన్నత పాఠశాల నిదర్శనంగా నిలుస్తోంది. ఆ వివరాలు..

తూబాడు(నాదెండ్ల) : తూబాడులో ఉన్నత పాఠశాల్లో సమస్యలు తిష్టవేశాయి. రెండేళ్ల క్రితమే పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో కూల్చివేశారు. దీంతో 8 గదులతో కొత్తగా భవనం నిర్మించారు. ఇంకా 6 అదనపు తరగతి గదులు నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం పాఠశాలలో 200 మంది విద్యార్థులు ఉన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతోంది. నాటి నుంచి తరగతి గదులు లేకపోవడంతో చెట్టు కిందనే విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నా పరిస్థితి తూబాడు ఉన్నపాఠశాలలో కన్పిస్తోంది. సోషల్, సైన్సు సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు చెబుతున్నారు.

ఐదు తరగతి గదుల్లోనే క్లాసులు..

పాఠశాలలో మొత్తం 8 తరగతి గదులు ఉండగా ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, కంప్యూటర్ శిక్షణకు కేటాయించిన గదులను మినహాయిస్తే, కేవలం ఐదు గదులలో మాత్రమే విద్యాబోధన చేస్తున్నారు. కొన్ని గదులను రెండు భాగాలుగా విభజించి, తరగతుల నిర్వహిస్తున్నారు.



ఉన్నత పాఠశాల భవనం


నిరుపయోగంగా ల్యాబ్ సామగ్రి..
కంప్యూటర్లదీ అదేపరిస్థితి..

విద్యార్థులకు ల్యాబ్‌లతో పాటు లైబ్రరీ సామగ్రి ఉన్నప్పటికీ గదులు లేకపోవడంతో అవి మూలనపడ్డాయి. విద్యార్థులకు శిక్షణ కోసం కంప్యూటర్లు ఉన్నా, శిక్షకులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి.



ప్రాంగణంలో చెట్టుకిందనే పాఠాలు బోధిస్తున్న చిత్రం

వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత



పాఠశాలకు తరగతి గదులు, ఉపాధ్యాయుల కొరత ఉంది. సోషల్, సైన్సు సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేరు. వర్షాకాలంలో చెట్ల కింద విద్యతో ఇబ్బందులుపడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి

వై శివనాగరాజు, పదో తరగతి విద్యార్థి

కంప్యూటర్ శిక్షణ ఉంటే బాగుంటుంది



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నాయి. కంప్యూటర్ కోర్సుల బోధనకు శిక్షకులు లేరు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం. శిక్షకుడిని నియమిస్తే బాగుంటుంది. అదనపు గదులు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

- జె అశ్వని, పదో తరగతి, విద్యార్థిని

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	:	9849904026
ఎంపీడీవో	:	9849903371
మండల వ్యవసాయాధికారి	:	8886614172
మండల విద్యాధికారి	:	9440240602
యడ్లపాడు ఎస్‌ఐ	:	9440796256
పోలీస్‌స్టేషన్	:	08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	:	9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	:	9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	:	9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	:	9441479789

చిలకలూరిపేట కూరగాయల ధరలు కిలో రూపాయల్లో

టమోటా 56, వంకాయ 34, బెండకాయలు 18లు, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 30, బీరకాయలు 16, దొండకాయలు 24, గోరుచిక్కుళ్లు 28, పెద్దచిక్కుళ్లు 40, దోసకాయలు 24, పొట్ల కాయ 10(1), సొరకాయ 10(1), మునగకాయ 5(1), అరటి 8(1), బంగాళ దుంప 18, క్యారెట్ 70, క్యాబేజీ 20, క్యాలీఫ్లవర్ 38, బీట్‌రూట్ 40, చేమదుంప 36, ఉల్లిపాయలు 33.

కారుచోలలో ఎక్సైజ్ అధికారుల దాడులు

యడ్లపాడు : మండలంలోని కారుచోల గ్రామంలో ఎక్సైజ్ సీఐ బి. లత ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం బెల్టు దుకాణం నిర్వహిస్తున్న సయ్యద్ జానీబాషాను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 14 మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జానీబాషాను చిలకలూరిపేట కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు సీఐ లత పేర్కొన్నారు.



పోలీసుల అదుపులో బెల్టుషాపు నిర్వాహకుడిని విలేకరుల ఎదుట హాజరుపరిచిన ఎక్సైజ్ సీఐ లత, సిబ్బంది

క్రీడల్లోనూ రాణించాలి

చిలకలూరిపేట : చదువుతోపాటు క్రీడలలో రాణించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఏఎంజీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి అన్నారు. శనివారం ఏఎంజీ ఆవరణలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన జాతీయ మినీ సాఫ్ట్‌బాల్ పోటీలలో ఏఎంజీ విద్యార్థులు 5 బంగారు పతకాలను, 1 కాంస్య పతకాన్ని సాధించిన సందర్భంగా విద్యార్థులకు అబినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలలో ఏపీ జట్టు కీర్తిని విద్యార్థులు ఇనుమడింపజేశారని అన్నారు. భవిష్యత్తులో వారు ఇలాంటి మంచి విజయాలను సాధించి అంతర్జాతీయస్థాయి క్రీడాకారులగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

● అండర్ 13 విభాగంలో బాలికల విభాగంలో ... బి మేఘన, బాలుర విభాగంలో... ఎన్ యశ్వంత్‌కుమార్, ఎం ప్రేమ్‌కుమార్ బంగారు పతకాలు సాధించారని, అండర్ 11 బాలుర విభాగంలో... కె బాలసుందరరాజు, కె గౌరిశంకర్ బంగారు పతకాలు, బాలికల విభాగంలో .. ఎం రిజ్వానా కాంస్య పతకం సాధించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీపీవో కృపారావు, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి చిరంజీవి, చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, ఖాదర్ మస్తాన్, ఏఎంజీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి మేరి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, వీరశేఖర్, జీవని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	ఘాజీ
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్ నేనేరాజు నేనేమంత్రి/లై



కలప తొలగిస్తున్న చిత్రం

పాత ప్రభుత్వాసుపత్రి శిథిల భవనం కూల్చివేత

- మున్సిపాలిటీకి అప్పగించాలని మంత్రి ప్రత్తిపాటి సూచన

చిలకలూరిపేట టౌన్ : పట్టణ నడిబొడ్డున 12 సెంట్ల విస్తీర్ణంలో నిరుపయోగంగా ఉన్న పాత ప్రభుత్వాసుపత్రి శిథిల భవనాన్ని కూల్చివేస్తున్నారు. 60సంవత్సరాల క్రితం నిర్మించిన భవనంలో 15 సంవత్సరాల వరకు సామాజిక ఆసుపత్రి కొనసాగింది. జనాభాకు తగిన విధంగా సేవలు అందించేందుకు భవనం సరిపోకపోవడంతో చీరాల రహదారిలో నిర్మించిన నూతన భవనంలోకి సామాజిక ఆసుపత్రిని మార్చారు. నాటి నుంచి రెండు సంవత్సరాల వరకు ఈ ఆసుపత్రిలో మలేరియా విభాగం కొనసాగుతూ వచ్చింది. అయితే భవనం శిథిలావస్థకు చేరడంతో వారు ఖాళీ చేశారు. ఖాళీగా ఉన్న భవనంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడం, పెరిగిన పిచ్చిచెట్లు కారణంగా పాములు, పందులు, కుక్కలు సంచరిస్తుండడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు భవనాన్ని కూల్చివేయాలని వైద్యాధికారులకు మంత్రి ప్రత్తిపాటి సూచించారు. ఈ నేపథ్యంలో టెండరు దక్కించుకున్న మచిలీపట్నంకు చెందిన కాంట్రాక్టర్ భవనాన్ని కూల్చివేసే పనులు చేపట్టాడు. వాణిజ్య ప్రాంతంలో ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం స్థలాన్ని మున్సిపాలిటీకి బదలాయించాలని వైద్యవిధాన పరిషత్ అధికారులకు మంత్రి సూచించారు. ఈ విస్తీర్ణంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడమా? లేదా వైద్యశాలకు సంబంధించిన కార్యకలాపాలకు వినియోగించుకోవడమా? అన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బదలాయింపు పూర్తయితే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే అవకాశం ఉంది.



పాత ప్రభుత్వాసుపత్రి గోడలు కూల్చివేస్తున్న చిత్రం

అద్దంకమ్మతల్లి కొలుపులు ప్రారంభం

యడ్లపాడు : స్థానిక ఉమ్మెత్తలవారి చెరువు సమీపాన వేంచేసియున్న అద్దంకమ్మతల్లి అమ్మవారి కొలుపులు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. నాలుగేళ్లకోసారి నిర్వహించే ఈ కొలుపులను శ్రావణమాసంలో 9 రోజులు నిర్వహిస్తున్నారు. రోజు సాయంత్రం అద్దంకమ్మతల్లి ఆలయం నుంచి ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధులగుండా తెల్లవారేవరకు జాతర సాగుతోంది. కొమ్ముబూరల, వీరదాళ్ళవాళ్ళ విన్యాసాలతోనూ, గొల్లచిందులతో నూ జాతర ఉల్లాసంగా సాగుతోంది. జాతర సాగే మార్గంలోని శివాలయం వద్ద ఉన్న పోతురాజు, మైదవోలు రోడ్డులోని పోలేరమ్మ అమ్మవారి ఆలయాలలో నైవేద్యాలను సమర్పిస్తున్నారు. చివరి రోజైన తొమ్మిదో రోజు గ్రామస్తులు పొంగళ్ళను నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకుంటారు.

తాతపూడిలో మొక్కలు నాటిన కూలీలు



తాతపూడిలో రహదారి పక్కన మొక్కలు నాటుతున్న చిత్రం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, వెలుగు ఆధ్వర్యంలో మండలంలోని తాతపూడిలో రహదారుల పక్కన ఉపాధికూలీలు శనివారం మొక్కలు నాటారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విజయకుమారి, వెలుగు ఏపీఎం ఫణిబాబు పాల్గొన్నారు.

-తాతపూడి(చిలకలూరిపేట టౌన్)

ఎడమచేతివాటం వారికి ప్రత్యేక గుర్తింపు

చిలకలూరిపేట అర్బన్ : ఎడమచేతివాటం విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ దండా పవన్ అన్నారు. వరల్డ్ లెఫ్ట్‌హ్యాండర్స్ డేను పురస్కరించుకొని శనివారం వికాస్ పాఠశాలలో ఎడమ చేతివాటం ఉపయోగాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాలలోని 21మంది ఎడమచేతివాటం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. పలు ఉన్నత పదవులు, వ్యాపార రంగాలలో స్థిరపడిన వారు ఎక్కువశాతం ఎడమచేతివాటం వారే ఉన్నారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, ప్రధాని మోదీ, మాజీ అమెరికా అధ్యక్షులు అబ్రహం లింకన్, బిల్‌క్లింటన్, ఒబామా, వ్యాపార దిగ్గజాలు లక్ష్మీమిట్టల్, రతన్‌టాటా, బిల్‌గేట్స్, పలువురు సినీ కళాకారులు ఎడమ చేతివాటం కలిగి ఉన్నారని అన్నారు. అనంతరం వ్యాసరచనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్‌వీఎన్ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎడమ చేతివాటం ఉపయోగాలపై విద్యార్థులతో వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్న చిత్రం

స్కాలర్స్ పాఠశాలలో 'తల్లికి వందనం'

పిడుగురాళ్లటౌన్ : తల్లిదండ్రుల విలువను పిల్లలు మర్చిపోతున్న తరుణంలో వారి ప్రాముఖ్యాన్ని తెలియజేసే విధంగా శనివారం స్థానిక స్కాలర్స్ పాఠశాలలో విద్యార్థులతో తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ జీపీ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం అనే కార్యక్రమం చేపట్టడం ద్వారా విద్యార్థులకు వారి విలువలు, పాటించాల్సిన అంశాలు అర్థమవుతాయని తెలిపారు. పిల్లలతో తల్లుల కాళ్లు కడిగించి, పాదాభివందనం చేయించారు. డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో తల్లి పాత్ర విశిష్టతను వివరిస్తూ ప్రతి పిల్లవాడి జీవితం వెనుక తల్లి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టణంలో పందుల స్వైరవిహారం

- పెంపకందారులకు స్థల కేటాయించాలని మున్సిపాలిటీ నిర్ణయం
- తలెత్తిన స్థల సమస్య
- పరిష్కారానికి నోచని వైనం
- ఇబ్బందుల్లో పట్టణ ప్రజానీకం

చిలకలూరిపేట టౌన్ : మున్సిపాలిటీలో పందుల సంచారం అధికమైంది. ఎక్కడ చూసినా అవే కన్పిస్తున్నాయి. రోడ్లు, జనావాసాల మధ్య ఇష్టారాజ్యంగా సంచరిస్తున్నాయి. నియంత్రణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వకపోవడంతో సమస్య జటిలమవుతోంది. దాడుల సమయంలో పెంపకం దార్లు వాటిని బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. లేని సమయంలో మాత్రం వాటిని యథేచ్ఛగా వీధులలో వదిలిపెడుతున్న పరిస్థితులు పట్టణంలో ఉన్నాయి.

అడుగు ముందుకు పడని స్థలం కేటాయింపు

కొన్ని నెలలుగా పట్టణంలో జనావాసాల మధ్య తిరిగే పందులను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇది పెంపకం దారుల్లో అలజడిని రేపింది. తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నారంటూ మున్సిపల్ అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెంపకందార్లు ఆందోళన చేపట్టారు. ఇక దాడుల సమయంలో ప్రతిసారీ తమకు కొద్ది రోజులు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంలో భాగంగా పందుల పెంపకందార్లతో మున్సిపల్ ఛైర్పర్సన్, తహసీల్దార్, కమిషనర్, అర్బన్ సీఐలతో నియమించిన కమిటీ ఇటీవల మున్సిపల్ కౌన్సిల్‌హాలులో సమావేశం నిర్వహించింది. ఊరికి దూరంగా తమకు స్థలం కేటాయిస్తే తాము పందులను తీసుకొని వెళతామని పెంపకం దార్లు స్పష్టం చేశారు. అధికారులు మాత్రం స్థలం ఎంపిక చేసి అందరి పందులు అందులోనే వదిలిపెట్టేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. పందుల పెంపకం దార్లు మాత్రం తమకు ఒక్కొక్కరికీ నిర్దేశిత స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందరికీ స్థలం కేటాయించి పట్టాలు ఇచ్చేందుకు సరిపడా స్థలం పట్టణం, మండల పరిధిలో అందుబాటులో లేకపోవడంతో సమస్య తిరిగి మొదటికే వచ్చింది. స్థల సేకరణకు అడుగు ముందుకు పడలేదు. అక్కడి నుంచి పందుల నిర్మూలనా చర్యలు జరగలేదు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని, పందుల సంచారం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



ఖాళీ స్థలంలో పందుల సమూహం

చర్యలు తీసుకుంటాం :

నామా కనకారావు, కమిషనర్

పందుల సంచార నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. వాటిని పట్టణానికి దూరంగా పెంచుకోవాలని పెంపకందార్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తాం.

16 నుంచి రెవెన్యూ గ్రామసభలు

యడ్లపాడు : రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాగి రామాంజనేయులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ సభలు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించామన్నారు. ఆర్ఐ, ఏఎస్‌వో, సంబంధిత గ్రామ వీఆర్‌వోలు ఈ సభలు నిర్వహిస్తారన్నారు. గ్రామసభలలో పెండింగ్‌లోని భూ వివాదాలు పరిష్కారాన్ని, తప్పుల సవరణకు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. అంతేగాకుండా చుక్కల భూములకు సంబంధించి ఫారం-3 అర్జీలను తీసుకుంటారని చెప్పారు. మీభూమి వెబ్‌సైట్‌లో భూముల వివరాలు తెలుసుకునే విధానాన్ని, ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలను పరిశీలించుకునే విధానాన్ని, ఈ-పట్టాదారు పాసుపుస్తకం ఎలా తీసుకోవాలి అనే విషయాలపైనా అవగాహన కలిగిస్తారని చెప్పారు.

గ్రామసభల షెడ్యూల్ ఇదే..

ఈ నెల 16న తిమ్మాపురం, 17న కొండవీడు, 18న సొలస, 19న మైదవోలు, 22న ఉన్నవ, 23న మర్రిపాలెం, 24న వంకాయలపాడు, 26న సందెపూడి, 28న తుర్లపాడు, 29న జాలాది, 30న కారుచోల, 31న యడ్లపాడు, విశ్వనాధునికండికలలో ఈ సభలు జరుగుతాయని తహసీల్దార్ తెలిపారు.

నేడు 'స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలు-దేశం ముందున్న సవాళ్ల'పై సెమినార్

క్రోసూరు: మండల కేంద్రంలోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు, నేడు దేశం ముందున్న సవాళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నన్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదాన ం ఉంటోందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని కోరారు.

అన్నింటికీ ఆధార్

- బ్యాంకు ఖాతాలకు అనుసంధానం
- ప్రతి పథకానికీ తప్పనిసరి



ప్రభుత్వం జారీచేస్తున్న ఆధార్ కార్డులు

పెదకూరపాడు: ప్రభుత్వ పథకాలలో ఏ పథకం వర్తింపజేయాలన్నా ఆధార్ తప్పనిసరి. 12 అంకెలతో కూడినది ఈ గుర్తింపు కార్డు. మనిషి చిరునామాకు దేశంలో ఎక్కడైనా ఈ సంఖ్య ఆధారంగా నిలుస్తుంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్నపాటి లబ్ధిపొందాలన్నా, బ్యాంకు లావాదేవీలు చేసుకోవాలన్నా ముఖ్యం. ఒక్క మాటలో చెప్పాలంటే అన్నింటికీ ఆధార్‌కార్డు ఉండాల్సిందే. ప్రస్తుత పరిస్థితులలో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయకపోతే ప్రభుత్వపరంగా వస్తున్న అనేక సదుపాయాలను కోల్పోవాల్సి వస్తోంది. ఆధార్‌తో లబ్ధిదారుడికి అన్ని సంక్షేమ పథకాల చెల్లింపులను నేరుగా బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయటానికి ఎప్పుడైనా, ఎక్కడైనా బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు వీలుంటుంది. ప్రభుత్వ పథకాలలో అవినీతిని అరికట్టేందుకు, ఉపకార వేతనాలు, ఉపాధి హామి పథ కం వంటి వాటిని ప్రజలకు అందించేందుకు, గ్యాస్ సబ్సిడీ నగదును ఖాతాలో జమ చేసేందుకు, ఇతర అవసరాల నిమిత్తం ప్రభుత్వం ఆధార్‌ను అనుసంధానం చేస్తోంది. జిల్లాలోని పలు మండల కేంద్రాల్లోనూ, జిల్లా కేంద్రాల్లో నూ నూతనంగా ఆయా మీ-సేవ కేంద్రాల వద్ద గానీ, సంబంధిత ఆధార్ కేంద్రాల వద్ద గానీ ఈ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాంక్ ఖాతాకు, ఇతరేతరలకు ఆధార్‌కార్డు నెంబర్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటోంది. ఈ కార్డు అనుసంధానం లేకపోతే ఏ ఒక్క ప్రభుత్వ పథకమూ మంజూరయ్యే పరిస్థితి లేదు.

ప్రతిఒక్కరూ ఆధార్ కలిగి ఉండాలి: కావూరి గీతారాణి, ఎంపీడీవో

ప్రతిఒక్కరూ ఆధార్‌కార్డును తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఈ కార్డు లేనివారికి ప్రభుత్వ పథకాలు ఏవీ వర్తించవు. బ్యాంక్ రుణాలు, వ్యక్తిగత మరుగుదొడ్డి, గృహ నిర్మాణాలు, ఉపాధి పథకం వేతనాలు రావాలన్నా ఈ కార్డు తప్పనిసరి.

పత్తిచేలోకి వర్షపు నీరు



పత్తిచేలో నిలిచిన వర్షపు నీరు

పెదకూరపాడు : నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని పత్తి చేలల్లో నీరు నిలిచింది. తరచుగా వర్షాలు కురవటం వల్ల తేమ శాతం ఎక్కువై పత్తిమొక్కలు ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటివరకు కురిసిన వర్షాలకు పత్తిపొలాలు ఏపుగా పెరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో మిర్చినారును వేసేందుకు సిద్ధం చేసిన పొలాల్లోనూ ఈ నీరు నిలిచింది. చిన్నపాటి వర్షం కురిసిన ఈ భూముల్లో వర్షపు నీరు పీల్చే పరిస్థితి లేకపోవటంతో పత్తిమొక్కలు ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గూడ, పూత వచ్చే దశలో భూమిలో తేమశాతం ఎక్కువైతే అవి రాలిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షం ఆగితే తమ పత్తి పొలాలు బాగా పెరిగే అవకాశం ఉందని, మిర్చి నారునూ పొలాల్లో నాటేందుకు అవకాశం ఉంది.

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులు !



ఆర్టీసీ బస్సులను మారుమూల గ్రామాలకు సైతం నడుపుతున్నామని సంస్థ అధికారులు చెబుతున్నారు. అవి కాలం చెల్లినవి అని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు గుంటూరు నుంచి పెదకూరపాడు, లగడపాడు, సత్తెనపల్లి నుంచి పెదకూరపాడు, అమరావతి తదితర గ్రామాలకు తిరిగే బస్సులను నిదర్శమని పేర్కొంటున్నారు.

-పెదకూరపాడు

నేటి నుంచి రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు (క్రీడలు): ఏపీ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఈనెల 13, 14, 15వ తేదీల్లో ఎన్‌టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయని జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు నడింపల్లి గురుదత్, కార్యదర్శి ప్రవీణ్ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలు పురుషులకు, స్త్రీలకు, బాల బాలికలకు వేర్వేరు విభాగాల్లో జరుగుతాయని తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా అనూరాధ టోర్నీని ప్రారంభిస్తారని తెలిపారు. మూడు రోజులపాటు ఈ టోర్నీ జరుగుతోందని పేర్కొన్నారు.



లింగంగుంట్లలో చంద్రన్న బీమాను పంపిణీ చేస్తున్న లీలావతి, సుమలత

చంద్రన్న బీమా అందరికీ దీమా

పెదకూరపాడు: చంద్రన్న బీమా అందరికీ దీమా అని తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు గంగినేని లీలావతి అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో శనివారం పాలపర్తి మార్తమ్మ మృతిచెందగా నామినీగా ఉన్న కృపారావుకు రూ. 5 వేలను శనివారం అందించారు. ఈ సందర్భంగా లీలావతి, లింగంగుంట్ల ఎంపీటీసీ పగడాల సామ్రాజ్యం మాట్లాడారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోతే ఆ కుటుంబానికి చేయూత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ కార్మికులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు, అసంఘటిత కార్మికులు, కష్టజీవులందరికీ చంద్రన్న బీమా పథకం వర్తిస్తోందని బీమామిత్ర వేమవరపు సుమలత తెలిపారు.

16 నుంచి రైతు సేవలో రెవెన్యూ

క్రోసూరు: ఈ నెల 16 నుంచి రైతుసేవలో రెవెన్యూ శాఖ పేరుతో గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్ దుర్గేశ్వరరావు శనివారం తెలియజేశారు. మండలంలో రెవెన్యూశాఖకు సంబంధించిన అన్ని రకాల సమస్యలనూ గ్రామసభల ద్వారా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 16న అనంతవరం, విప్పర్ల, 17న పీసపాడు, పారుపల్లి, 18 న గుడిపాడు, నాగవరం, 19న దొడ్లేరు, 22 న అందుకూరు, బాలెమర్రు, 23న ఊటుకూరు, బయ్యవరం, 24న ఆవులవారిపాలెం, పెరికపాడు, 26న 88 తాళ్ళూరు, 29న ఉయ్యందన, 30న హసానాబాద్, గరికపాడు, 31న క్రోసూరు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

క్రోసూరు: దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద శిక్షణా కార్యక్రమానికి నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మొబిలైజర్ షేక్ బాషా తెలిపారు. 19 నుంచి 27 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ శిక్షణ పొందటానికి అర్హులని పేర్కొన్నారు. గుంటూరులోని గోరంట్ల వద్ద గల తపస్యా బిల్డింగ్‌లో మూడు నెలలు శిక్షణా కార్యక్రమం ఉంటోందని తెలిపారు. పది/ఇంటర్/ డిగ్రీ ఫెయిల్/ పాస్ విద్యార్హత అని పేర్కొన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 14న నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 85004-33312 నెంబర్‌లో సంప్రదించవచ్చునని సూచించారు.

ఆఫీసర్స్ వాయిస్

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు భారతి

పెదకూ రపాడు: మండల కేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి. భవిత విద్యావనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ చికిత్సలను అందిస్తారు. శిక్షణ పొందిన ఫిజియోథెరపిస్టు ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు చికిత్సను అందిస్తారు. పెదకూరపాడు పరిసర గ్రామాల తల్లిదండ్రులు తమ గృహాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఉంటే ఈ కేంద్రాలకు తీసుకురావాలి.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	9949098618
ఎస్ఐ	9440796269
ఎంపీడీవో	7032983509
ఎంఈవో	9110331798
వ్యవసాయాధికారి	8886614096
వైద్యాధికారి	8121943623

క్రోసూరు మండలం

ఎంపీడీవో	7032983498
ఎంఈవో	9502423782
ఎస్ఐ	9440796235
ఏడీఏ	8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	9949098611
ఎస్ఐ	9440796234
ఎంపీడీవో	7032983482
ఎంఈవో	9949510703

16 నుంచి రైతు సేవలో రెవెన్యూ శాఖ

అచ్చంపేట: మండలంలో ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాలలో "రైతు సేవలో రెవెన్యూ శాఖ" గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ ఏ సాంబశివరావు శనివారం తెలిపారు. 16న మాదిపాడు, గింజుపల్లి, 17న చల్లగరిగ, తాడువాయి, 18న చింతపల్లి, 19న తాళ్ళచెరువు, 21న చిగురుపాడు, కేవీ పాలెం, 22న అంబడిపూడి, కోనూరు, 24న కస్తల, 26న ఓర్వకల్లు, 28న వేల్పూరు, 29న పెదపాలెం, మిట్టపాలెం, 30న కొండూరు, 31న చామర్రు, అచ్చంపేట ఆయా గ్రామ పంచాయతీల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, 12 నుంచి 2 గంటల వరకు ఈ సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

మాగాణి సాగు ప్రశ్నార్థకం

- దొడ్లేరు, ఆవులవారిపాలెం, పెరికపాడు, అనంతవరం గ్రామాల పరిస్థితి ఇదీ..
- మెట్టగా మారుతున్న మాగాణి పొలాలు
- సాగర్ నీరు విడుదల లేమితోనే ఇలా?

క్రోసూరు: మండలానికి ధాన్యాగారంగా పేరున్న ఆ నాలుగు గ్రామాల్లో ఈ సంవత్సరం మాగాణి సాగు ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని దొడ్లేరు, ఆవులవారిపాలెం, పెరికపాడు, అనంతవరం గ్రామాల పరిధిలో ప్రతి సంవత్సరమూ 10 వేల ఎకరాల వరకు రైతులు మాగాణిని సాగు చేస్తున్నారు. ఆగస్టు మొదటి వారం నాటికి నారుమళ్ళు సిద్ధం చేస్తూ, చివరిలో పొలాల్లో రైతులు నాట్లువేసే పని పూర్తి చేస్తున్నారు.

కానీ ఈ సంవత్సరం నీటి విడుదల ప్రశ్నార్థకం కావటంతో ఆ నాలుగు గ్రామాలలో మాగాణి పొలాలన్నీ బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో మాగాణి పంటలను మెట్టలుగా మార్చి పత్తిపంట సాగుచేస్తున్నారు. కొంతమంది మిర్చి వేయటానికి పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నారుమళ్ళకు, మాగాణులకు జూలై నెలాఖరులో నీటి విడుదల జరుగుతుందని, తొలుత అధికారులు ప్రకటించినప్పటికీ అది సాధ్యపడలేదు. దీంతో రైతులు మాగాణి పంట వేయటానికి ఆసక్తిని చూపటంలేదు.

మరోవైపు క్రోసూరు, యర్రబాలెం, పీసపాడు, అందుకూరు, బాలెమర్రు, విప్పర్ల, బయ్యవరం వంటి గ్రామాల పరిధిలో వాగుల కింద, ఎత్తిపోతల పథకాల కింద రైతులు మాగాణి సాగు చేపట్టారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 500 ఎకరాల్లో రైతులు నాట్లువేయగా, కొందరు నాట్లు వేయటానికి పొలాలను దమ్ము చేశారు. నారుమళ్ళు కూడా సిద్ధంగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు. మొత్తంమీద సాగర్‌కాల్వలకు నీటి విడుదల పట్ల అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవటంతో మాగాణి రైతులు వరిపంట సాగుపట్ల అనాశక్తిని చూపుతున్నారు.


దొడ్లేరు ప్రాంతంలో బీళ్ళుగా ఉన్న మాగాణి పొలాలు


క్రోసూరు చెరువు కింద దమ్ము చేసి, నాట్లు వేయటానికి సిద్ధమైన మాగాణి

నీటి విడుదల పట్ల ప్రకటన చేయాలి: సిద్దయ్య రైతు, అనంతవరం

ప్రభుత్వం వైపు నుంచి సాగునీటి విడుదల పట్ల కచ్చితమైన సమాచారాన్ని రైతులకు అందించాలి. ఎత్తిపోతల పథకాలన్నింటినీ మాగాణులకు అందించేందుకు సిద్ధం చేయాలి. 4 గ్రామాలలోని కొన్నిచోట్ల నారుమళ్ళు నీరులేక ఎండిపోతున్నాయి. అనంతవరం, దొడ్లేరు, పెరికపాడు గ్రామాల పరిధిలోని రైతాంగానికి వెంటనే సాగునీటిని విడుదల చేయాలి.

నీటి విడుదల సాధ్యమే: కంచేటి నరసింహారావు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు

నదుల అనుసంధాన ప్రక్రియ వల్ల నీటి విడుదల సాధ్యమే. గత సంవత్సరం కూడా రైతులు సెప్టెంబర్ నెలాఖరులో మాగాణిసాగు చేపట్టారు. 15 నుంచి నెల రోజుల వ్యవధిలో కాల్వలకు నీటి విడుదలకు అవకాశం ఉంది. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నదులలో చేరిన నీరును రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

బాలబాలికలకు యూనిఫాంల పంపిణీ

అచ్చంపేట: మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో శనివారం చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ బాలబాలికలకు యూనిఫాంలు పంపిణీ చేశారు. రెండు రోజుల క్రితం మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్లెల సీతారామయ్య జ్ఞాపకార్థం మూడు అంగన్‌వాడీ కేంద్రాల బాలబాలికలకు రెండు చొప్పున పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధి కమిటీలో మల్లెల సీతారామయ్య కార్యదర్శిగా పనిచేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సంఘం సభ్యుడు మల్లెల రమేష్ (ఆస్ట్రేలియా), చిలుకా పెద సుబ్బారావు, కందుల దశరథరామయ్య, కుంభా పెద్ద అద్దులు, కేసీ నరసింహారావు, మన్నెం భద్రయ్య, కందుల లక్ష్మయ్య పాల్గొన్నారు.


అంగన్‌వాడీ బాలబాలికలకు యూనిఫాం పంపిణీ చేస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు


బాధితుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా

16న ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర

అచ్చంపేట: ఈనెల 16వ తేదీ నుంచి ఇచ్ఛాపురంలో బస్సు యాత్ర ప్రారంభమవు తోందని జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా తెలిపారు. మండల కేంద్రంలోని శివాలయం వద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ కరిముల్లా మాట్లాడారు. రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతోందని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీన అనంతపురంలోని హిందూపురంలో ముగుస్తోందన్నారు. బస్సు చైతన్యయాత్రను జయప్రదం చేయాలన్నారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అచ్చంపేట సీపీఐ మండల కార్యదర్శి పున్నా కోటేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంపంగుల ఏడుకొండలు, మల్లెల నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి జోజప్ప, మహిళా సభ్యురాలు వెలుగు అచ్చమ్మ పాల్గొన్నారు.



కందుకూరులో.. టీడీపీ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మండల నాయకులు

ముగిసిన టీడీపీ రాష్ట్రస్థాయి శిక్షణ

అచ్చంపేట: రెండు రోజులుగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి నాయకులకు, కార్యకర్తలకు శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. శనివారంతో ఈ శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ తరగతులకు అచ్చంపేట మండలం నుంచి పలు గ్రామాలకు చెందిన గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అచ్చంపేట టౌన్ పార్టీ అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, కోనూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి రవిచంద్, తాళ్ళచెరువుకు చెందిన యారం శౌరిరెడ్డి, కెవిపాలెం గ్రామానికి చెందిన ఓదెల లీలాశివరామిరెడ్డి, మాదిపాడు గ్రామానికి చెందిన ఎస్‌కె జాన్‌సైదా, కొలగాని హనుమంతరావు, పూల వీరయ్య, కోట రోశయ్య, దారెల్లి రామిరెడ్డి, జి పెదనరసింహారావు కూడా పాల్గొన్నారు.

అభివృద్ధి ఎంత జరిగిందో చెప్పాలి : వైసీపీ

అచ్చంపేట: టీడీపీ వారు ఈ మూడు సంవత్సరాలలో ఎంత అభివృద్ధి జరిగిందో తేల్చిచెప్పాలని వైసీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మండలంలో ఎంతమందికి ఇళ్ళు ఇచ్చారో తెలుగుదేశంపార్టీ నాయకులు జవాబు చెప్పాలన్నారు. జగన్మోహన్‌రెడ్డికి పదవి వ్యామోహంలేదని అన్నారు. నంద్యాలలో తెలుగుదేశంపార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. వైసీపీ మండల కన్వీనర్ సందెపోగు సత్యం, టీహెచ్‌ఎస్ఆర్‌కె సాయిరెడ్డి, చిలుకా వెంకటరావు, సుంకర శ్రీనివాసరెడ్డి, చల్లా శ్రీకాంత్, ఎస్‌కె నాగుల్, తుమ్మా మర్రిరెడ్డి, బి సాంబిరెడ్డి, టి మర్రిరెడ్డి పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆటోలు బోల్తా - ఆరుగురికి గాయాలు

అచ్చంపేట: వేర్వేరు చోట్ల రెండు ఆటోలు బోల్తా పడ్డాయి. ఈ ఘటనల్లో ఆరుగురు గాయపడ్డారు. ఒకటి వేల్పూరు వద్ద బోల్తా కొట్టగా, మరొకటి అచ్చంపేట వద్ద జరిగింది. ఆ వివరాలు.. అచ్చంపేటలోని గురుకుల పాఠశాల సమీపంలో ఆటో అదుపుతప్పి తలకిందులైంది. ఈ సంఘటనలో కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిటాల రామకృష్ణయ్య, గురజాల శివమ్మ, గురజాల అంజమ్మ, మేడేపల్లి గురవయ్య, నాగుల్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. కుప్పాకుల కుమారికి తలకు తీవ్రగాయమైంది. క్షతగ్రాతులను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. వేల్పూరు ... వద్ద కూలీలతో వెళుతోన్న ఆటో అదుపు తప్పి బోల్తా పడగా, ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి.


వేల్పూరు వద్ద బోల్తాపడిన ఆటో ఇదే

ఆంధ్రజ్యోతి 4
బాపట్ల
గుంటూరు ● ఆదివారం 13, ఆగస్టు 2017
బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం

ముమ్మరంగా వరినాట్లు

• వర్షంతో రైతుల హర్షం • ఆశాజనకంగా కాల్వలకు సాగునీరు



బాపట్లలో వరినాట్లు వేస్తున్న కూలీలు

బాపట్ల : వారం నుంచి వాన కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు కాల్వలకు సాగునీరు కూడా సరఫరా కావడంతో మరింత సంతోషిస్తున్నారు. నెల రోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండడంతో అల్లాడిపోయారు. నారుమడులు ఎండుముఖం పట్టాయి. వెదపైర్లు ఎండిపోయాయి. సాగునీరు ఆశాజనకంగా ఉండడం, వానకు పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు వరినాట్లు ప్రారంభించారు. కూలీలకు పని దొరికింది. ఈ ఏడాది పట్టిసీమ నీటితో ముందస్తుగా వందలాది ఎకరాల మెరకభూముల్లో రైతులు నారుమడులు పోశారు. దీంతో నారుకు డిమాండ్ తగ్గింది. కొంతమంది రైతులు తమ పొలాల్లో నాట్లు వేసుకుని, మిగిలిన నారును దున్ని వేస్తున్నారు. నీటి వసతి అంతంతమాత్రంగా ఉన్న పొలాల రైతులు వాతావరణం అనుకూలంగా ఉండడంతో నాట్లు వేసేందుకు సిద్ధమౌతున్నారు. ఇప్పటికే అనేకమంది వెదసాగు చేపట్టగా మిగిలిన రైతులంతా నాట్లు వేయడం ప్రారంభించారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలోని కొన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. చివరి భూముల రైతులు మాత్రం నీరు అందుతుందో, అందదోననే సందిగ్ధంలో పడ్డారు. వెదసాగు చేసిన పొలాల్లో కలుపు మందు పిచికారి చేస్తున్నారు.

వైభవంగా శ్రీవారి ఆలయ వార్షికోత్సవం

బాపట్లరూరల్ : పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ అనంతరం పంచామృత స్నపన, విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర పారాయణం, మంగళశాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భావపురి శ్రీ వేంకటేశ్వర మందిర అభివృద్ధి భక్త సమాజం ఆధ్వర్యంలో జరిగాయి. పూజల అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.

ఎన్నాడమ్మ జన్మదిన వేడుకలు



పూలాలంకరణలో ఎన్నాడమ్మ

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం): మండలంలోని ఖాజీపాలెం గ్రామదేవత ఎన్నాడమ్మ జన్మదిన వేడుకలను భక్తులు, గ్రామస్థులు శనివారం అత్యంత వేడుకగా జరుపుకున్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పొంగళ్లు, నైవేద్యాలు సమర్పించారు.

వైభవంగా మనగుడి కార్యక్రమం ప్రారంభం

బాపట్లరూరల్ : టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమాన్ని శనివారం స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం మండల పరిధిలోని రామానగర్ రామాలయాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారకుడు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 13వ తేది ఆదివారం నగర సంకీర్తన, సోమవారం ఉదయం 9గంటలకు పట్టణంలోని శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానంలో గోపూజ, అనంతరం శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ క్షీర భావన్నారాయణస్వామి దేవస్థానంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసుల శ్రీనివాసు, చిల్లా సత్యనారాయణ, సోమేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బూర్లె రామసుబ్బారావు, ఈవో నాగేశ్వరరావు, కె.బాబునాగేంద్ర, సుబ్బారావు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

పురప్రముఖుడు పిల్లుల రాజా మృతి

బాపట్లరూరల్ : ఆంధ్రా యూనివర్సిటీ కబడ్డీ ప్లేయర్, జైఆంధ్ర ఉద్యమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న పిల్లుల రాజా శనివారం మృతిచెందారు. ఆయన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జామ్స్ సెల్‌లో పనిచేసి పదవీ విరమణ చేశారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన శనివారం మద్రాస్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన జిల్లా శాసనమండలి సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్‌కు అత్యంత సమీప బంధువు.



'స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం వెలకట్టలేనిది'



స్వాతంత్ర్య సమరయోధుల శిలఫలకానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న డాక్టర్ సాయిబాబు తదితరులు

బాపట్లరూరల్ : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం వెలకట్టలేనిదని ఫోరం ఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల శిలఫలకానికి పూలమాలలు వేసి, నాటి నాయకులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యసమరయోధులు వి.వి. సుందరరావు, మాచిరాజు బాలగంగాధర్‌శర్మలు బాపట్ల తాలూకా ప్రాంతమంతా పర్యటించి, క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపించారన్నారు. ఈ సందర్భంగా నాళం రామచంద్రరావు, వేదంత వాసుదేవరావు, లక్కరాజు భార్గవీమనోహరరావు, ఆచంట రంగనాయకులు నిర్బంధలోకి తీసుకున్నారన్నారు. బాపట్లలో క్విట్ఇండియా ఉద్యమంలో అనేకమంది కీలకపాత్ర పోషించారని వారందర్ని స్మరించుకోవడం, వారికి నివాళి అర్పించడం కనీస కర్తవ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్‌లు పి.భావన్నారాయణ, కె.హరికృష్ణ, ఉపాధ్యాయులు మస్తాన్‌వలి, బడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం) - గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) - ఫిదా

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 25, బీర: 20, బెండ: 25, టమోట: 40, దొండ: 16, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 30, చేమ: 30, బంగాళదుంప: 15, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

జూదం, బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు



ఆఫీసర్స్ వాయిస్

డి. చెన్నకేశవులు, ఎస్ఐ

మండలంలోని చందోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎవరైనా జూదం, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లోని కిరణా దుకాణాల్లో గుట్కాలను విక్రయించడం చట్టరీత్యా నేరం. బెల్టుషాపులు నిర్వహిస్తే ఊరుకోం. గ్రామంలో కానిస్టేబుల్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే, తమకు సమాచారం ఇవ్వాలి. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. **(పిట్టలవానిపాలెం)**

రైతు, టీడీపీ కార్యకర్త ముత్యాలరెడ్డికి ఎమ్మెల్సీ సతీష్ నివాళి

బాపట్లరూరల్ : పడమర బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంపాల వెంకటేశ్వరరెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన రైతు, టీడీపీ కార్యకర్త మున్నం ముత్యాలురెడ్డి విద్యుత్‌షాక్‌కు గురై శనివారం మృతి చెందారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మృతుడు ముత్యాలు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 10,000లను వారికి అందజేశారు. వారి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. చంద్రన్నబీమా, పార్టీ కార్యకర్తల బీమా మంజూరుకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని క్లయిమ్‌కు ప్రతిపాదనలు పంపించవల్సిందిగా టీడీపీ బాపట్ల మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు.



ముత్యాలురెడ్డి మృతదేహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240



ఖాతాదారులకు బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

పాడి రైతుకు వెన్నుదన్నుగా 'సంగం'

డైరెక్టర్ మరీదు వెంకటేశ్వరరావు

బాపట్ల : పాడి రైతులకు సంగం డెయిరీ వెన్నుదన్నుగా నిలుస్తుందని డైరెక్టర్ మరీదు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని నందిరాజుతోట సంగం డెయిరీ పాలకేంద్రంలో శనివారం 357మంది పాల ఉత్పత్తిదారులకు రూ.13,11,176ల బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సంగం డెయిరీకి వచ్చే లాభాలను తిరిగి రైతులకు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అప్పికట్ల డెయిరీ మేనేజర్ వెంకటరమణనాయుడు మాట్లాడుతూ, జిల్లా మొత్తం రూ.17కోట్లు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మరీదు వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి జె.మరియమ్మ, డెయిరీ సూపర్‌వైజర్లు ఎం.ఆంజనేయులు, వి.సందీప్‌కృష్ణ, సిబ్బంది గుడారాంకమ్మ, శివబాబు, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే, మూలపాలెం సంగం డెయిరీ పాలకేంద్రంలో 80 మంది రైతులకు రూ.1,90,355లు, బాపట్ల కొత్తపాలెంలోని పాలకేంద్రంలో 26మంది రైతులకు రూ.9,310లు బోనస్‌గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆంజనేయులు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కోమలిలో పాలఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కోమలి (పిట్టలవానిపాలెం): మండలంలోని కోమలి గ్రామంలో ఉన్న సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు మేనేజర్ జి.వెంకటరమణనాయుడు శనివారం బోనస్ పంపిణీ చేశారు. 55 మందికి రూ.1,83,698లు బోనస్ రూపంలో ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల వెంకటప్పమ్మ, శ్యామల బసవపున్నారెడ్డి, కార్యదర్శి బసివిరెడ్డి, సూపర్‌వైజర్ ఎం.సుధీర్, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.



కోమలిలో బోనస్ పంపిణీ చేస్తున్న మేనేజర్ వెంకటరమణనాయుడు

రాజ్యాంగ ప్రాథమిక లక్ష్యాల సాధనే నేటి యువత కర్తవ్యం

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వరరెడ్డి

బాపట్లరూరల్ : రాజ్యాంగ ప్రాథమిక లక్ష్యాలను సాధించడం నేటి యువత కర్తవ్యమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడానికి అప్పటి ఉద్యమ నాయకులు చేసిన త్యాగనిరతి, క్విట్ ఇండియా నినాదాన్ని నేటి తరానికి అందించడానికి విస్తృత ప్రచారం చేపట్టనున్నట్టు తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మరో మూడురోజుల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవం జరుగుతున్న సమయంలో భారత స్వాతంత్ర్య ఉద్యమం నాడు-నేడు-రేపు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 200 సంవత్సరాల పాటు భారతజాతిని అణగదొక్కిన బ్రిటిష్‌వారిని తరిమికొట్టిన తర్వాత స్వపరిపాలనలో 70ఏళ్ళు జయప్రదంగా పూర్తిచేసుకొని, 71ఏట ప్రవేశిస్తున్నామన్నారు. భారతీయులుగా గర్వపడదగ్గ అంశాలతోపాటు తలదించుకోవాల్సినవి మరెన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పులివర్తి నాంచారయ్య, బి.నాగేశ్వరరావు, టి.వీరాంజనేయులు, దిలీప్‌కుమార్, నాయుడు వెంకటేశ్వరరెడ్డి, ఇస్సాకు, భట్టు నాగమ్మ, భాగ్యరాజు, నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిపై ప్రచారం చేస్తున్న జనవిజ్ఞానవేదిక సభ్యులు

షార్ట్ సర్క్యూట్‌తో పూరిళ్లు దగ్ధం



బాపట్ల టౌన్ : పట్టణంలోని 22వ వార్డు సంజయ్‌గాంధీకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధమై మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. శనివారం తెల్లవారుజామున కాలనీలోని చల్లపల్లి బుజ్జి గృహంలో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి పక్కనే ఉన్న గుంజి అంజమ్మ, తలతోట దివ్యలకు సంబంధించిన ఇళ్లకు వ్యాపించాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వచ్చి, మంటలను ఆర్పారు. కానీ అప్పటికే ఆ పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు 2లక్షల రూపాయలు ఆస్తినష్టం జరిగినట్టు అగ్నిమాపకాధికారి సిహెచ్ జయపాల్ తెలిపారు. అద్దె స్థలంలో ఇళ్లు వేసుకుని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అగ్నిప్రమాదం జరిగి రోడ్డున పడ్డామని, గృహంలో ఉన్న దుస్తులు, వస్తువులు కాలిపోయాయని బాధితులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్సీ సాయం

బాపట్ల : అగ్ని ప్రమాద బాధితులు చల్లాపల్లి బుజ్జి, తలతోటి దివ్య, గుంజి అంజమ్మ కుటుంబాలను ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సాయంత్రం పరామర్శించారు. వారి ఇబ్బందులు తెలుసుకొని వెంటనే స్పందించి తెలుగుదేశం పార్టీ తరపున నిత్యావసర వస్తువులు, దుస్తులు, వంటసామగ్రి అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి తక్షణ సాయంగా ఒక్కొక్క కుటుంబానికి 5వేల రూపాయల నగదు, 20కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఆ మూడు కుటుంబాలకు వారంలోపు స్థలాలు ఇప్పిస్తానని ఎమ్మెల్సీ సతీష్ హామీ ఇచ్చారు. అప్పటి వరకు ఖాళీగా ఉన్న హాస్టల్ భవనంలో ఉండమని వారికి చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తానికొండ దయాబాబు, జిల్లాకార్యదర్శి తోట నారాయణరావు, ఆర్ఐ ఓంకార్, నాయకులు పిండిమర కృష్ణ, బూర్లె అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సతీష్ చొరవతో డొంకకు మోక్షం

- హర్షం వ్యక్తం చేసిన రైతులు

బాపట్ల రూరల్ : దశాబ్దాల నుంచి డొంకలు ఆక్రమణలకు గురై, రైతులకు వ్యవసాయం ఎంతో ఇబ్బందిగా మారింది. ఈ తరుణంలో ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ చొరవతో ఆక్రమణలు తొలిగిపోయి డొంకకు మోక్షం కలిగింది. శనివారం డొంక ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తీసి మెరక చేస్తున్నారు. పట్టణ శివారు టీచర్స్‌కాలనీ చివరి నుంచి మండల పరిధిలోని పిన్నిబోయినవారిపాలెం పంచాయతీలో ఉన్న వల్లువారిపాలెం వరకు 40అడుగుల డొంక ఉండేది. అయితే, దాన్ని పరిసరాల్లో ఉన్న రైతులు తమ పొలాల్లో కలుపుకోవడంతో చివరి భూముల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాలకు వేయాల్సి ఎరువులు, ఇతర వ్యవసాయ పరికరాలు తీసుకెళ్లేందుకు దారి లేక, మోసుకొచ్చేం దుకు అధిక కూలి అడుగుతుండడంతో ఆ ప్రాంత రైతులు వ్యవసాయం చేయలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌ను కలిసి తమ పరిస్థితిని విన్నవించుకోగా, ఆయన మండల సర్వేయర్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించి, రికార్డుల ప్రకారం ఉన్న 40అడుగుల డొంకను కొలతలు వేసి తీయించారు. త్వరలోనే మున్సిపాలిటీ నిధులతో రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



మట్టిని తవ్వి డొంకను మెరక చేస్తున్న ఎక్స్‌కవేటర్

ఘనంగా సొరకాయల అంకమ్మ కొలుపులు

కర్లపాలెం : స్థానిక పంచాయతీ పరిధిలోని ఎం.వి.రాజుపాలెంలో ఆట్లవారి ఇలవేల్పు అయిన శ్రీ సొరకాయల అంకమ్మ మొదటి సంవత్సరం కొలుపులను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ సొరకాయల అంకమ్మ విగ్రహాన్ని మే 27న ప్రతిష్ఠ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మొట్టమొదటి కొలుపులకు ఆట్ల కుటుంబీకులు శ్రీకారం చుట్టారు. అమ్మవారికి వీరతాళ్ళు, వీరకత్తులతో ఘనంగా కొలుపులు జరిపారు. శనివారంతో కొలుపులు ముగుస్తాయని గ్రామపెద్దలు తెలిపారు. ఆదివారం గ్రామస్థులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమాలను పెద్దలు ఆట్ల బ్రహ్మానందరెడ్డి, ఆట్ల పెదశ్రీనివాసరెడ్డి, గిరిధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆట్ల పోలిరెడ్డి తదితర పెద్దలు పర్యవేక్షించారు.

జీఎస్టీ కౌన్సిల్ అజెండాలో

చిలపనూలు పన్ను రద్దు అంశాన్ని చేర్చాలి

- సీనియర్ న్యాయవాది వైకె

గుంటూరు: హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న జీఎస్టీ జాతీయ కౌన్సిల్ సమావేశం అజెండాలో చిలపనూలుపై విధించిన 5 శాతం పన్ను రద్దు అంశాన్ని చేర్చి, పన్ను రద్దు చేస్తూ తీర్మానించాలని సీనియర్ న్యాయవాది వైకె కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు పలువురు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా చేనేత, ప్రజా, వ్యాపార, వాణిజ్య సంఘాలు ఈ పన్ను రద్దుకై డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పన్ను విధింపు ఇప్పటికే అంపశయ్య మీద ఉన్న చేనేత వృత్తి ప్రాణం పూర్తిగా తీయడానికి ఉపకరిస్తుందని ఘోషించారు. ప్లానింగ్ కమిషన్ నిర్ణయానికీ, చేతి వృత్తులను రాజ్య వ్యవస్థ ప్రోత్సహించాలన్న భారత రాజ్యాంగంలోని 43వ ఆర్టికల్‌కీ ఈ పన్ను వ్యతిరేకమన్నారు. ఈ డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలిస్తామని ప్రభుత్వ ప్రతినిధులు చెప్పారన్నారు. చిలపనూలుపై పన్ను విధింపు ర ద్దు అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చి, రద్దు తీర్మానం చేయాలని, లేని పక్షంలో పార్టీలకు అతీతంగా ఆందోళనలు ఉధృతం చేయాలని చేనేత వర్గాలకు విజ్ఞప్తి చేస్తామన్నారు. అదే సమయంలో రూ. 1000 కోట్ల వార్షిక నిధితో చేనేత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

విద్యుత్ అధికారులకు పురస్కారాలు

గుంటూరు: సదరన్ డిస్కం పరిధిలోని అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు జిల్లా నుంచి నలుగురు అధికారులు ఎంపికయ్యారు. డిస్కం పరిధిలోని గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు సీఎండీ హెచ్.వై.దొర శనివారం ప్రతిభా పురస్కారాలను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లాలో గుంటూరు రూరల్ డీఈగా పనిచేస్తున్న హనుమయ్య, విజిలెన్స్ డీఈ జె.శ్రీనివాసులరెడ్డి, గుంటూరు రూరల్-2 ఏడీఈ కె.బాబు, జేఏవో ఏవీఎస్ఎస్ ప్రసాద్‌లకు ప్రతిభా పురస్కారాలను ప్రకటించారు. ఆగస్టు 15న తిరుపతిలోని కేంద్ర కార్యాలయంలో సీఎండీ హెచ్.వై.దొర నుంచి వారు ఈ పురస్కారాలు అందుకోనున్నారు. అవార్డులకు ఎంపికైన అధికారులకు ఎస్ఈ బి జయభారతరావు, ఏస్ఏవో ఎన్.ఎస్.ఎస్.ప్రసాద్‌లు అభినందనలు తెలియజేశారు.

ఊరి బాట..

● ప్రయాణికుల రద్దీతో రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిట
● వరుస సెలవులతో ఊళ్లకు పయనం
● కిక్కిరిసిన బస్సులు, రైళ్లు
● ప్రైవేటు ఆపరేటర్ల దోపిడీ షురూ

గుంటూరు, ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలకు వరుసగా నాలుగు రోజులు సెలవుదినాలు రావడంతో ప్రజలు భారీ సంఖ్యలో స్వస్థలాలకు ప్రయాణమయ్యారు. దీంతో జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ నాలుగు రోజులు రెగ్యులర్‌గా నడిచే రైళ్లతోపాటు రైల్వే శాఖ నడుపుతోన్న ప్రత్యేక రైళ్లలో కూడా రిజర్వేషన్ టికెట్లు బుకింగ్ అయిపోయాయి. వెయిటింగ్ లిస్టులో కూడా టికెట్లు లభించని పరిస్థితి. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ప్రయాణికులతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. రెండో శనివారం, ఆదివారం, సోమవారం(కృష్ణాష్టమి), మంగళవారం(స్వాతంత్ర్య దినోత్సవం) కావడంతో వరుస సెలవుదినాలు వచ్చాయి. అధికమాసం కారణంగా ఈ నాలుగు రోజుల్లో వివాహ వేడుకలు కూడా భారీ సంఖ్యలో జరుగుతున్నాయి. దీంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్టణం వంటి నగరాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో జిల్లాకు వచ్చారు. అలానే ఇక్కడి నుంచి కూడా వివిధ నగరాల్లో నివాసం ఉంటున్న తమ బంధువుల ఇళ్లకు చాలామంది ప్రయాణమయ్యారు.

ప్రయాణికుల రద్దీని ముందుగానే అంచనా వేసిన రైల్వే శాఖ ఈ నాలుగు రోజులు సికింద్రాబాద్, కాచిగూడ నుంచి కాకినాడకు గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. వీటిలో టికెట్ ఛార్జీ సాధారణ రైళ్ల కంటే ఎక్కువ అయినప్పటికీ ప్రయాణికులు ఇప్పటికే టికెట్లు బుకింగ్ చేసేసుకొన్నారు. వెయిటింగ్ లిస్టు, రిమోట్ లొకేషన్, పూల్డ్‌కోటా టికెట్లు కూడా అయిపోవడంతో చాలా రైళ్ల బుకింగ్ స్టేటస్‌లో రిగ్రెట్ వస్తోంది. పల్నాడు, ఇంటర్‌సిటీ, జన్మభూమి, శబరి, చెన్నై, విశాఖ, ఫలక్‌నుమా, నాగర్‌సోల్, నర్సాపూర్, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్ల రిజర్వేషన్ బోగీలు కూడా జనరల్ కోచ్‌లను తలపించేలా కిక్కిరిసిపోతోన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్‌డ్ ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రైల్వే శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. అలానే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను తాత్కాలికంగా అదనపు బోగీలతో నడిపేందుకు ఏర్పాట్లు చేసింది.


రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

ట్రావెల్స్ ఆపరేటర్ల దోపిడీ షరా మామూలే..

రద్దీ సమయాల్లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆపరేటర్ల దోపిడీ షరామామూలైపోయింది. టికెట్ ఛార్జీలు అమాంతం పెంచేశారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌కు రూ.450కి మించి వసూలు చేయరు. అలాంటిది దానిని రూ.900కు పెంచారు. బెంగళూరు, చెన్నై నగరాలకు టికెట్ ఛార్జీలను రూ.1,500 నుంచి రూ.2,190 వరకు వసూలు చేస్తున్నారు. సెలవులు ముగిసే తేదీ అయిన ఆగస్టు 15న ఛార్జీ అదనంగా ఉంది. అయినప్పటికీ ఎయిర్ సస్పెన్షన్ బస్సుల్లో టికెట్లు చాలావరకు రిజర్వ్ అయిపోయాయి.


కిటకిటలాడుతున్న బస్టాండ్

కల్లు తాగిన కోతిలా జగన్ మాటలు, చేష్టలు


● రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య

తెనాలి క్రైం : కల్లు తాగి నిప్పు తొక్కిన కోతిలా ప్రతిపక్ష నేత జగన్ మాటలు, చేష్టలున్నాయని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య మండిపడ్డారు. తెనాలిలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి శనివారం విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. అసలైన కోతి కల్లు తాగింది.. నిప్పు తొక్కింది.. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తుందంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యనించారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలన్న కనీస జ్ఞానం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆయన చేస్తున్న ప్రేలాపనలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. ఉరి తీయండి, కాల్చేయండని సీఎంపై వ్యాఖ్యలు చేయడాన్ని వర్ల తప్పుబట్టారు. ప్రజలు తమ ఓటుతో 2014 ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసిన విషయం మరచిపోవద్దన్నారు. జనం అసహ్యించుకునేలా ప్రవర్తిస్తే అచ్చోసిన ఆంబోతులా అభివర్ణించుకోవాల్సి వస్తుందని విమర్శించారు. జగన్ కూడా సినీ నటి రోజా స్కూల్లో చేరినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆమె కూడా మహిళా లోకం, సభ్య సమాజం సిగ్గు పడేలా మాట్లాడుతోందని, జగన్ కూడా అలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. ఫ్యాక్షనిజానికి పెట్టిన పేరైన జగన్ ప్రజాస్వామ్య వ్యవస్థలో మనలేరని ఆయన అన్నారు. మరోమారు అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.


విలేకరులతో మాట్లాడుతున్న వర్ల రామయ్య

ఓ ఐడియా ప్రమాదాన్ని నివారిస్తుంది!

● రోడ్డు ప్రమాదాలపై షార్ట్ ఫిల్మ్‌లకు ఆహ్వానం
● సెప్టెంబర్ 10లోపు పంపండి
● ఉత్తమమైన మూడింటికి బహుమతులు
● రూరల్ జిల్లా ఎస్పీ అప్పలనాయుడు


మాట్లాడుతున్న అప్పలనాయుడు

గుంటూరు : రూరల్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన నిమిత్తం విస్తృత ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. శనివారం పోలీసుకార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వినూత్న ఆలోచనలు, సృజనాత్మకతతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం నింపేలా ఐదు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ తీసి సీడీ లేదా డీవీడీ లేదా వాట్సాప్ (సెల్ నం: 98482 70789) ద్వారా, లేదా spgunturrural@gmail.comకు, లేదా రూరల్ పోలీస్ పీఆర్వోకు కొరియర్/నేరుగా అందించవచ్చన్నారు. షార్ట్ ఫిల్మ్‌ను సెప్టెంబర్ పదో తేదీలోగా పంపాలని ఎస్పీ కోరారు. వీటిని రోడ్డు భద్రతా కమిటీ పరిశీలించి ఉత్తమంగా ఉన్న మూడింటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు రూరల్ పోలీసు పీఆర్వో (సెల్ నం: 94906 19392)ను సంప్రదించాలని సూచించారు. విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ షార్ట్ ఫిల్మ్ రూపొందించవచ్చన్నారు. పోటీలకు పంపిన అన్ని షార్ట్ ఫిల్మ్‌ను కూడా ప్రజల్లో అవగాహన కోసం ఉపయోగిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

ప్రభుత్వం దిగిరాకుంటే కౌన్సెలింగ్‌ను అడ్డుకుంటాం

● బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల హెచ్చరిక
● విద్యార్థుల రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహారదీక్ష చేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బాపట్ల టౌన్: ప్రభుత్వం జీవో నెంబర్ 64ను రద్దు చేసి నకిలీ వ్యవసాయ ఉద్యోగులను విధుల నుంచి తక్షణమే తొలిగించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కళాశాల ప్రధాన గేటు వద్ద విద్యార్థులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు ఐసీఏఆర్ అనుమతులు అవసరం లేదంటూ జారీ చేసిన జీవో 64ను హైకోర్టు తాత్కాలికంగా నిలుపుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందనలేదని మండిపడ్డారు. ప్రభుత్వం పాత జీవో 16ను అమలు చేసేంతవరకు ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. ఐసీఏఆర్ అక్రిడేషన్ ఉన్న కళాశాలల విద్యార్థులకు మాత్రమే ఎంపీఈవోలు, ఏఈవోలు, ఏడీఏలుగా అవకాశం కల్పించాలని విద్యార్థులు కోరారు. ప్రభుత్వం దిగిరాకుంటే ఏజీబీఎస్సీ కౌన్సిలింగ్‌ను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. దీపక్, అఖిల్, హర్ష, ఆంటోని, శ్రీకీర్తి, త్రివేణి, ప్రశాంతి, అలేఖ్య, సుష్మితారాజు తదితరులు పాల్గొన్నారు

అమాత్యా.. ఇళ్ల మధ్య మద్యం దుకాణం వద్దు..

● ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్‌కు మహిళల వినతి


మంత్రి జవహర్‌కు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

తెనాలి క్రైం : పట్టణ మార్కెట్ సెంటర్‌లోని జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరుతూ ఆ ప్రాంత మహిళలు శనివారం తెనాలికి విచ్చేసిన ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్‌కు వినతి పత్రం అందజేశారు. మద్యం సేవించి ఆకతాయిలు ఇళ్ల ముందు మల విసర్జన చేస్తున్నారని, గొడవలకు దిగుతున్నారని మంత్రి ముందు వాపోయారు. ఆ ప్రాంతం లో నివసించాలంటే భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే షాపును తొలగించి మందుబాబుల బారి నుంచి కాపాడాలని వేడుకున్నారు. అలాగే మద్యాన్ని సీసాల్లో కాకుండా పెట్ బాటిల్స్‌లో సరఫరా చేయాలని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి మంత్రికి వినతి సమర్పించారు.

గుంటూరు జట్టుకు 161 పరుగుల ఆధిక్యం

● సెంచరీతో ఆకట్టుకున్న కెప్టెన్ రషీద్

నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు శనివారం 308 పరుగులు చేసి 161 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ ఎస్కే రషీద్ 127 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో అఖిల్ 37 పరుగులు, జయసూర్య 34 పరుగులు, అక్షయ్ 24 పరుగులు చేశాడు. శ్రీకాకుళం జట్టులోని యూ తరుణ్ ఐదు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు నష్టపోయి 37 పరుగులు చేసింది. పోటీలను ఆంధ్రా అండర్ - 16 సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ఎన్ ప్రసాదురెడ్డి, జిల్లా సెలెక్టర్ టీ అమరనాథ్, శరత్, రమేష్, ఏసీఏ కోచ్ కృష్ణారావు, గ్రౌండ్ కో-ఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పర్యవేక్షించారు.




బ్యాటింగ్ చేస్తున్న గుంటూరు జిల్లా జట్టు, శతకం సాధించిన రషీద్

నేడు నెలవారీ సాంస్కృతిక నాటక కళా విభావరి

నరసరావుపేట టౌన్: స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో నెలవారీ సాంస్కృతిక నాటక కళా విభావరి ఆదివారం సాయంత్రం 6:45 గంటలకు ప్రారంభమవుతుందని నిర్వహక కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర వేద పాఠశాల కోటప్పకొండ విద్యార్థులతో వేద స్వస్తి, యోగాసనాల ప్రదర్శన ప్రొఫెసర్ మూర్తి వెంకటరామశర్మ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఆలపాటి ప్రజ్ఞచే సర్ప, కూచిపూడి నాట్య ప్రదర్శన ఉంటుందని చెప్పారు.

ప్రముఖ టీవీ, రేడియో గాయని సిద్దు రాజ్యలక్ష్మికి ఆత్మీయ సత్కారం, అనంతరం 'నాన్నా..! నువ్వో సున్నానా...' అనే నాటిక ప్రదర్శ ఉంటుందని చెప్పారు.

సరస్వతి శిశు మందిరంలో విలువలతో కూడిన విద్యాబోధన

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట టౌన్: సరస్వతి శిశు మందిరంలో విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతోందని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శనివారం పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ప్రహరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ చదువు, సంస్కారం, క్రమశిక్షణ, సంస్కృతి, ఆధ్యాత్మికత శిక్షణలో సరస్వతి శిశు మందిర్‌కు రెండు దశాబ్దాల చరిత్ర ఉందన్నారు. సరస్వతి శిశు మందిరంలో చేరితే విద్యార్థులకు చదువుతో పాటు విలువలు, క్రమశిక్షణ అలవడుతున్నాయని తల్లిదండ్రులు ఇక్కడ చేర్పిస్తున్నారన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పాఠశాలలో బోధన జరగాలన్నారు.

ముందుగా శిలాఫలకాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. హైదరాబాద్ యాపిల్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌వీ శ్రీనివాసరావు రూ.లక్ష చెక్కును విరాళంగా అందజేశారు. సరస్వతి శిశుమందిర్ జిల్లా అధ్యక్షుడు వనమా పూర్ణచంద్రరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచారక్ ఎస్ భరత్ కుమార్, పాఠశాల కార్యదర్శి మిరియాల నాగ ప్రసాదు, మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో చేరిన విద్యార్థులకు జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు. ప్రహరీ గోడకు రాయపాటి సాంబశివరావు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు, ఆయిల్ మిల్స్ అసోసియేషన్ రూ.4 లక్షలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు.



సరస్వతి శిశు మందిరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నిప్స్ విద్యార్థుల స్వచ్ఛ భారత్

నరసరావుపేట టౌన్: నిప్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రతే ప్రధానమన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా భావం అలవర్చుకోవాలన్నారు. మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించటం, ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిని శుభ్రం చేయటం, రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించటం, ఎన్‌ఎస్‌పీ కాలనీలోని శివాలయం వీధులను, ఆవరణను పరిశుభ్రం చేయటం, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చెత్తను తొలగించి శుభ్రం చేయటం తదితర సేవా కార్యక్రమాలను ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నిర్వహించారు.

ఈ సందర్భంగా వలంటీర్లను ప్రిన్సిపల్ డాక్టర్ జేఎన్ సురేష్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ జీ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందించారు.



బస్టాండ్ వద్ద రోడ్డును శుభ్రం చేస్తున్న నిప్స్ విద్యార్థులు

పుష్పావతి డీఎడ్‌లో ఆంగ్ల బాషపై అవగాహన

నరసరావుపేట టౌన్: స్థానిక పుష్పావతి డీఎడ్ కళాశాలలో ఆంగ్ల బాషపై అవగాహన సదస్సు శనివారం జరిగిందని ప్రిన్సిపల్ ఎం మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఇంగ్లీషు హనూష్ అకాడమీ డైరెక్టర్ గంగవరపు హనుమంతరావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నాతాని వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కందిమళ్ళ రజితను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ బాబు తదితరులు

ములకలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు

ములకలూరు (నరసరావుపేట రూరల్): మండలంలోని ములకలూరు గ్రామాన్ని రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శనివారం గ్రామంలోని రక్షిత తాగు నీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద రెండు పల్లెలకు రూ.2 కోట్లు ఇచ్చామన్నారు. దుల్హన్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున 15 మందికి నగదు అందజేశామన్నారు. గ్రామంలో రైతులకు రూ.5 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. 51 మందికి ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇళ్ళు మంజూరయ్యాయన్నారు. హిందువులు, ముస్లింలు అన్నదమ్ముల్లా నివశించే విధంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మైనార్టీలపై దాడులను సహించమన్నారు. పాఠశాలలో రూ.19.50 లక్షలతో వ్యయంతో అదనపు గదుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావును ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, సర్పంచ్ మేళం సౌమ్య, ఎంపీటీసీ షేక్ మహబూబ్‌బీ, గేరా ప్రాంక్లీన్, తహసీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, ఈవోపీఆర్డీ శివ సుబ్రహ్మణ్యం, పీఎస్ కేవీఎస్ ప్రసాదు, గ్రామస్థులు పాల్గొన్నారు.


లబ్ధి దారులకు గృహ మంజూరు పత్రాలను అందజేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

'ఏఐఎస్‌ఎఫ్‌కు సుదీర్ఘ పోరాట చరిత్ర'

నరసరావుపేట టౌన్: విద్యార్థులను ఐక్యం చేసి సుదీర్ఘ పోరాటం చేసిన చరిత్ర ఏఐఎస్‌ఎఫ్‌కు దక్కుతుందని డాక్టర్ మడకా సత్యనారాయణ అన్నారు. అరండల్‌పేటలో ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయం వద్ద 81వ వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మడకా సత్యనారాయణ మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ ఎందరో మహానుభావులను తయారు చేసిందన్నారు. విద్యార్థులు ప్రగతిశీల భావాలను అలవర్చుకోవాలన్నారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, స్వామి వివేకానంద లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, మేకా సంపత్, వైదన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన ఎన్‌ఐటీ విద్యార్థికి అభినందన

నరసరావుపేట రూరల్: నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన కందిమళ్ళ రజితకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు లభించటంపై ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరావు శనివారం అభినందనలు తెలిపారు. కందిమళ్ళ రజిత 101 వెబ్‌సైట్లను 40 రోజుల వ్యవధిలో తయారు చేసినందుకు ఈ అవార్డు వచ్చిందన్నారు. విజయవాడలో జరిగిన ఇ వీకెండ్ సభలో ఈ అవార్డును మంత్రి ఘంటా శ్రీనివాసరావు రజితకు అవార్డును అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ బాబు, డైరెక్టర్ మిట్టపల్లి చక్రవర్తి, సీఎస్‌ఈ విభాగాధిపతి వీవీఎస్ లక్ష్మి, అధ్యాపకులు రజితను అభినందించారు.

ఎనిమిది మంది ఎన్‌ఈసీ విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట రూరల్: నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జస్ట్ డయల్ కంపెనీ శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. బీటెక్, ఎంబీఏ విద్యార్థులు బృంద చర్చ, ఇంటర్వ్యూల ద్వారా ఎనిమిది మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణ అనంతరం జస్ట్ డయల్ అంబాసిడర్ ఉద్యోగాలలో వివిధ ప్రాంతాలలో నియమిస్తారని డీన్ డాక్టర్ పీ లక్ష్మణ్ తెలిపారు.

ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ రామ్మోహనరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, డైరెక్టర్ మిట్టపల్లి చక్రవర్తి, అధ్యాపకులు అభినందించారు.

రూరల్ పోలీసులకు పెట్రోలింగ్ వాహనాల అందజేత

నరసరావుపేట లీగల్, నకరికల్లు: గుంటూరు జిల్లా రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు ఉత్తర్వుల మేరకు రోడ్డు భద్రతా విభాగం నుంచి రెండు రోడ్డు సేఫ్టీ వాహనాలను శనివారం రూరల్ పోలీసులకు అందజేసినట్లు డీఎస్పీ కే నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ నిమిత్తం ఈ వాహనాలను నరసరావుపేట రూరల్ పోలీసులు కర్నూలు - గుంటూరు రోడ్డు, నార్కెట్‌పల్లి - అద్దంకి హైవే పైఉపయోగిస్తారని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన సదరు వాహనాలను రూరల్ సీఐ బీ ప్రభాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు జీ అస్సాన్, లోకనాథం, సబ్ డివిజన్‌లోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.


వాహనాలను అందజేస్తున్న డీఎస్పీ నాగేశ్వరరావు

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాధం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:70, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:50, బీర:30, పచ్చిమిర్చి:60, క్యారెట్:80, బంగాళదుంప:30, దోస:25, దొండ:25, క్యాబేజి:30, కాకర:30, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10



గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

నకరికల్లు: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న కుంకలగుంటకు చెందిన ప్రసాద్‌కు గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటు జరిగింది. వినుకొండలోని ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా ప్రసాద్ ప్రయాణిస్తున్న మోటారు బైక్‌ను గుర్తుతెలియని కారు సంతమాగులూరు మండలం కామేపల్లి సమీపాన ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ గాయపడ్డాడు. 108 వాహనంలో ప్రసాద్‌ను నరసరావుపేట ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

సాయి తిరుమల ఎన్‌వీఆర్‌లో లైబ్రేరియన్స్‌డే

నరసరావుపేట రూరల్: స్థానిక సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో లైబ్రేరియన్స్‌డేని శనివారం ఘనంగా నిర్వహించారు. లైబ్రరీ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. టీ చంద్రనాగ అఖిల్‌కు ప్రథమ బహుమతి, బీ వెంకట సాయి లక్ష్మికి ద్వితీయ బహుమతి లభించింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రశేఖర్, డైరెక్టర్ బీ శౌరిరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గుండ్లపల్లిలో పంచాయతీ నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహిస్తున్న సాగర్‌బాబు

పంచాయతీ నిధుల వినియోగంపై ఆడిట్

నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై శనివారం ఆడిటర్ సాగర్‌బాబు ఆడిట్ నిర్వహించారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి చెందిన సాధారణ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు ఏఏ విభాగాలకు ఎంతెంత ఖర్చు చేశారనే అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిధులను వినియోగించారా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఈ ఆడిట్ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు సాగర్‌బాబు తెలిపారు.

కోలాహలంగా 'ఏఎం రెడ్డి' కళాశాలలో ఫ్రెషర్స్‌డే

నరసరావుపేట రూరల్: ఏఎం రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం కోలాహలంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల అధ్యక్షుడు జే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వినయ విధేయతలతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో విద్యనభ్యసించాలన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి మాట్లాడుతూ తోటి విద్యార్థినీ విద్యార్థులతో సేవా భావంతో మెలగాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల కొనుగోలుకు ప్రోత్సాహక బహుమతులు

నకరికల్లు: గ్రోమోర్ కోరమండల్ ఉత్పత్తులను కొనుగోలుకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు శ్రీలక్ష్మీ శ్రీనివాస ట్రేడర్ డీలర్ కనుమూరి సాంబశివరావు తెలిపారు. శనివారం మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఎరువులు కొనుగోలు చేసిన రైతు గుల్లపల్లి శ్రీనివాసరావుకు టీవీఎస్ మోటారు బైక్ బహుమతి రాగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జి వెంకటేశ్వర్లు, ఎస్ అంకారావులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడు సంగం డెయిరీ పాల కేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు శనివారం బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగం డెయిరీ నరసరావుపేట మేనేజర్ డాక్టర్ ఎ సింగారావు హాజరయ్యారు. 84 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2.85 లక్షలు బోనస్ పంపిణీ చేశారు. అధ్యక్షుడు సి అంజిరెడ్డి, రూట్ సూపర్‌వైజర్ అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



రొంపిచర్ల రామాలయంలో మకరతోరణాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు

రొంపిచర్ల రామాలయంలో 'మన గుడి'

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల ఎస్‌బీఐ సమీపంలోని రామాలయంలో శనివారం మన గుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణను శుభ్రం చేశారు. మకర తోరణాన్ని శుభ్ర పరిచారు. ఆదివారం తెల్లవారు జామున నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు రత్నాకరం రామకృష్ణమాచార్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మన గుడి కార్యక్రమం నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది.

'యానాదులపై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలి'

నరసరావుపేట టౌన్: వినుకొండ మండలం నరసనాయునిపాలెం యానాదులపై దాడి చేసిన జి బ్రహ్మయ్యపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం ఈ మేరకు డీఎస్పీ కే నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ, పీడీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ రామారావు, పీకేఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే ఏడుకొండలు, పీడీఎం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బాధితులు పాల్గొన్నారు.

అహింసను మించిన ధర్మం లేదు

కృష్ణదేశికయతి జీయర్ స్వామి





కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యూయార్క్ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ కృష్ణదేశికయతి జీయర్ స్వామి, కార్యక్రమానికి హాజరైన పట్టణ ప్రముఖులు

నరసరావుపేట టౌన్: జీవ హింస మహా పాపమని, అహింసను మించిన ధర్మం లేదని అమెరికా న్యూయార్క్‌లో ఉన్న రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ కృష్ణదేశికయతి జీయర్ స్వామి అన్నారు. శనివారం స్థానిక గీతా మందిరంలో నరసరావుపేట ఆధ్యాత్మిక తరంగిణి సంఘం ఆధ్వర్యంలో మోక్ష మార్గం - శరణాగతి అనే అంశంపై ప్రవచన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణదేశికయతి జీయర్ స్వామి మాట్లాడుతూ మోక్షం కావాలంటే బంధాలు తెంచుకోవాలన్నారు. యోగం ద్వారా ఎలా బతకాలన్నది కాదని, ఎలా చనిపోవాలో నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు కారంశెట్టి నాగాంజనేయులు, అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మునగా శ్రీనివాసరావు, మండవ వెంకటరత్నం, జెల్లి శ్రీనివాసరావు, శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ప్రాంతీయ బోధకాచార్యులు కూనిశెట్టి వెంకట జనార్దన్ గురూజీ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కృషి యంత్రాలపై ఈశ్వర్ విద్యార్థులకు శిక్షణ

నరసరావుపేట రూరల్: అనంతపురం జిల్లా గార్లదిన్నెలోని దక్షిణ భారత కృషి యంత్రాల పరీక్ష, శిక్షణ సంస్థలో ఈశ్వర్ ఇంజనీరింగ్ విద్యార్థులు వారం రోజుల పాటు శిక్షణ పొందారని ప్రిన్సిపల్ డాక్టర్ వీ మూర్తిరావు ఖోకలే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 మంది ఫైనలియర్ బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు శిక్షణ పొందారన్నారు. శిక్షణలో ఆటో మొబైల్ డీజిల్ ఇంజన్, వివిధ రకాలైన ట్రాక్టర్ గేర్ బాక్స్ పనితీరు, వాటిని వినియోగించే తీరు గురించి సీనియర్ ఇంజనీర్ మెహ్రా, ట్రైనర్ భార్గవి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఆటో మొబైల్ రంగాలలో ఉద్యోగాలు అంది పుచ్చుకోవటానికి శిక్షణ ఉపయోగ పడుతుందని మెకానికల్ విభాగాధిపతి కేఎల్ఎన్ మూర్తి అన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులను కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, సెక్రటరీ షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాశిం తదితరులు అభినందించారు.

కొనకంచివారిపాలెంలో కాలువల్లో పూడికతీత

రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారి పాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కాలువల్లో పూడిక తీసే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. అంటువ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాలువల్లో పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధాన వీధుల్లో కూలీలచే పూడికను తొలగించారు.



దాల్‌మిల్ కార్మికుల సమ్మె విరమణ

తెనాలి క్రైం : కూలీ రేట్లు పెంచాలని కోరుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్న దాల్‌మిల్ ముఠా కార్మికులు ఎట్టకేలకు శని వారం సమ్మె విరమించారు. దాల్‌మిల్ అసోసి యేషన్ తెలిపిన అంగీకారం ప్రకారం సమ్మె విరమించి తమ విధులకు హాజరైనట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పేర్కొన్నారు. కార్మిక శాఖాధికారి ఆర్.వెంకటేశ్వర్లు సమక్షంలో జరిపిన చర్చల్లో 50 కేజీల బస్తా రూ.5.70 బోనస్ రూ.7500-8500లకు, పీఎఫ్ రూ.7000- 9000 వేలకు పెంపు చేసేందుకు ఒప్పందం కుదిరిందని చెప్పారు. కార్యక్రమంలో దాల్‌మిల్ అసోసియేషన్ ప్రతినిధులు నంబూరు వెంకట కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ ఏర్పాటుపై అధికారుల నిర్లక్ష్యపు నీడ

● మున్సిపల్ పాఠశాలల్లో గదుల కొరత ● పొన్నూరులో ప్రారంభంకాని ప్రీస్కూల్ ● అద్దె భవనాల్లో నిర్వహణకు నిధుల కొరత



గాజులపాలెంలో రంగులు వేయటం పూర్తికాని ప్రీస్కూల్

పొన్నూరు: రాష్ట్రప్రభుత్వం అర్భాటంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోక అలంకారంగా మారుతున్నాయి. పట్టణాల్లోని మూడేసి అంగన్‌వాడీ స్కూల్స్ విద్యార్థులను ఒకే చోటకు చేర్చి ప్రీస్కూల్స్ ఏర్పాటు ద్వారా కాన్వెంటు తరహాలో ఇంగ్లీషు మీడియంలో నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ తరగతులలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బోధన చేయటానికి ప్రభుత్వం సంకల్పించింది. పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు, పౌష్టికాహారం అందిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నారాయణ ఫౌండేషన్‌కు ఈ బాధ్యతలు అప్పగించింది. పట్టణాల్లోని నిరుపేదల పిల్లలను కాన్వెంట్‌లలో వేలాది రూపాయలు ఫీజులు వెచ్చించి ఇంగ్లీషు మీడియం బోధనకు చేర్చుతున్నారు. నిరుపేదల పిల్లలకు పైసా ఖర్చులేకుండా కాన్వెంట్ తరహాలో ప్రీస్కూల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్‌వాడీ స్కూల్స్‌లోని మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలను ప్రీస్కూల్స్‌లో చేర్పించి ఇంగ్లీషు మీడియం బోధనతో పాటు ఆటపాటల ద్వారా సృజనాత్మకతను పెంచుతారు. పట్టణంలో ఉన్న 28 అంగన్‌వాడీ కేంద్రాలను దగ్గరగా వాటిని నాలుగు ప్రీస్కూల్స్‌గా ఏర్పాటు చేయాలని స్థానిక మున్సిపల్ అధికారులు నిర్ణయించారు స్థానిక భావన్నారాయణ స్వామిపేట (ఫైర్‌స్టేషన్ వద్ద) నేతాజీ నగర్, శాంతోమ్‌కరుణాలయం(వడ్డి ముక్కలరోడ్డు) గాజులపాలెంలో ప్రీస్కూల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశారు. పట్టణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు ఐదు రెంటెడ్ ఫ్రీ, ఒకటి సొంత భవనంలో నిర్వహిస్తున్నారు.



ఎరుకలవాడలో లక్షలాదిరూపాయలు వెచ్చించి సిద్ధం చేసిన ప్రీస్కూల్

తొలుత పట్టణంలోని ఎరుకలవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ ఏర్పాటు చేయాలని సిద్ధం చేశారు. కాని ఈ అంగన్‌వాడిలో ఒకే గది ఉండటంతో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి పిల్లలకు సౌకర్యంగా లేదని విరమించుకున్నారు. ఈ అంగన్‌వాడిలో సుమారు రూ.లక్షన్నర వెచ్చించి గదికి రంగులు, ఆయిల్ పెయింటింగ్‌తో బొమ్మలు వేయించారు. మున్సిపల్ సాధారణ నిధులు వృధా అయ్యాయి. జిల్లాలోని మున్సిపాలిటీ కేంద్రాల్లో ప్రీస్కూల్స్ ఇప్పటికే ప్రారంభం కాగా, పట్టణంలో ప్రారంభానికి నోచుకోలేదు. గాజులపాలెం స్పెషల్ మున్సిపల్ పాఠశాలలో ప్రీస్కూల్ ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పెయింటింగ్స్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. స్థానిక మున్సిపల్, ఐసీడీఎస్ అధికారులు చర్యలు తీసుకొని పట్టణంలో ప్రీస్కూల్స్ ప్రారంభించటానికి కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సొంతగదులు లేక జాప్యం



పట్టణంలోని మున్సిపల్ స్కూల్స్‌లో తరగతి గదులు లేకపోవటంతో ప్రీస్కూల్స్ ఏర్పాటు చేయటంలో జాప్యం జరుగుతోంది. అండన్‌వాడీ కేంద్రాలు 28లో 27 కేంద్రాలు అద్దె ఇళ్లలో నడుస్తున్నాయి. అద్దె భవనాల్లో ప్రీస్కూల్స్ నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.

టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, పొన్నూరు.

'పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే సంగం లక్ష్యం'

పొన్నూరు టౌన్: పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే లక్ష్యంగా సంగం డెయిరీ పాలవర్గం నిర్ణయాలు తీసుకుంటుందని పాలకవర్గ సభ్యుడు బొర్రు రామారావు అన్నారు. పట్టణంలో భావనగర్ కాలనీ వెండార్ పాయింట్‌లో శనివారం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ ప్రారంభించారు. వెండార్ పాయింట్‌లో 19 మంది ఉత్పత్తిదారులకు 20,168 లీటర్లకు సంబంధించి లీటరుకు రూ.3.50ల చొప్పున రూ.70,589 బోనస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ లాభ నష్టాలతో సంబంధం లేకుండా రైతుల అవసరార్థం, పశుదాణాను డెయిరీ అందిస్తుందన్నారు. డెయిరీ ఆర్జించిన అత్యధిక లాభాలను బోనస్ రూపంలో తిరిగి రైతులకే అందజేస్తున్నామన్నారు. సంగం డెయిరీ పాడి పరిశ్రమాభివృద్ధికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం పెద ఇటికంపాడులో రూ.60 వేలు, పొన్నూరు ఎంసీసీలో రూ.32 వేలు, నిడుబ్రోలు ఎంసీసీలో రూ.1.86 లక్షల బోనస్‌లను రైతులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డెయిరీ మేనేజరు పాతూరి ఆదినారాయణ, సూపర్‌వైజరు షేక్ ఇస్మాయిల్, వెండార్ తోట జనార్ధనరావు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందజేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు

ఆటో ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

పొన్నూరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బైకుపై వెళుతున్న వ్యక్తిని ట్రక్ ఆటో వెనుక వైపు నుంచి ఢీ కొన్న సంఘటనలో తల, కాలర్ బోను తీవ్రగాయాలైన సంఘటన జరిగింది. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం వద్ద గల హీరో హోండా షోరూం వద్ద రూరల్ పరిధిలోని ములుకుదురు చెందిన ఎల్‌ఐసీ ఏజంటు వెంకటేశ్వర్లు బైకుపై వెళుతూ యుటర్న్ తీసుకుంటున్న సమయంలో ఏపి16 టిఎఫ్2766 అనే నంబరు గల ట్రక్కు ఆటో డ్రైవరు వెనుక వైపు నుంచి వచ్చి బైకును ఢీకొట్టాడు. విజయవాడకు చెందిన ట్రక్ ఆటో రంగు డబ్బాలు అన్ లోడ్ చేసి పొన్నూరు నుంచి వెళుతున్నాడు. ఎల్‌ఐసీ ఏజంటు ఆర్ముగం వెంకటేశ్వర్లుకు తల, బోన్ కాలర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుణ్ని నిడుబ్రోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శనివారం ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి అర్బన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బొర్రా చంద్రశేఖరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి : ఓఎస్‌డీ



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న బాపట్ల ఓఎస్‌డీ కె.సుధాకర్

పెదనందిపాడు: పెండింగ్ కేసులను పరిశీలించి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు బాపట్ల ఓఎస్‌డీ కె.సుధాకర్ అన్నారు. శనివారం బాపట్ల టు చిలకలూరిపేట రూటును పరిశీలించి అనంతరం పెదనందిపాడు పోలీసు స్టేషన్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల నుంచి చీఫ్ ఆఫ్ ఎయిర్ మాస్టారు వీరేంద్రసింగ్ దనోవా బొప్పూడి వెళుతున్నట్లు దీనిలో భాగంగా ఆ రూటును పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి నెల రెండవ వారంలో డీఎస్పీ నేర సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొంగతనాల నివారణకు ఒక యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ఆ యాప్‌లో ఇంటికి తాళాలు వేసి బంధుమిత్రుల వద్దకు వెళ్ళేవారు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. బెల్టు షాపుల్లో మద్యం అమ్మినట్లయితే మద్యం షాపులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బంది పనిచేయాలని తెలిపారు. వినాయకచవితి మండపాల నిర్వాహకులు పోలీసువారి నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఉత్సవ కమిటీలుగా ఏర్పడి మైకులకు అనుమతులు తీసుకోవాలని ఆయన చెప్పారు. పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌ఐ కె.సింగయ్యకు అన్నారు.

తహసీల్దారు కార్యాలయానికి మహర్దశ

పెదనందిపాడు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసీల్దారు కార్యాలయానికి మెరుగులు దిద్దుతున్నారు. తహసీల్దారు కె.మోహనరావు, కార్యాలయానికి తన సొంత ఖర్చులతో స్వయంగా తాను బ్రష్‌చేతబూని రంగులు దిద్దుతున్నారు. సిబ్బందిచే కార్యాలయాన్ని బాగు చేయిస్తున్నారు. దీనిపై ప్రజలు ఎన్నడూ లేనివిధంగా సిబ్బంది ఇలా పనిచేయడంపై ప్రజలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తహసీల్దారు కార్యాలయానికి రంగులు వేస్తున్న చిత్రం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

కాకుమాను (పెదనందిపాడు) : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నక్కలశైలజా అగస్టీన్ అన్నారు. మండల పరిధిలోని రేటూరులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామాలు సస్యశ్యామలంగా విరజిల్లుతున్నాయన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా గ్రామాలకు ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఎస్టీఎఫ్ రూ.5 లక్షలు, ఎంపీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నన్నపనేని రత్నకుమారి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కల అగస్టీన్, సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నన్నపనేని ప్రేమ్‌చంద్, నన్నపనేని సుబ్బారావు, వెల్లటూరి శివయ్య, ఈ.వెంకట్రావు, సిహెచ్.రాంబాబు, షేక్ రషీద్, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నక్కల శైలజా అగస్టీన్

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
పీవీఎస్	లై
శ్రీనివాస	జయ జానకీ నాయక
సుబ్బరాయ	నక్షత్రం

ప్రత్తిపాడు వార్తలు

ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

● అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బారావు

పొన్నూరు టౌన్: ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించుకోవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి డి.సుబ్బారావు అన్నారు. పట్టణంలోని లక్ష్మి శ్రీనివాస అపార్టుమెంటులోని మహిళలకు అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శనివారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వంట గదిలో గ్యాస్ సిలెండరు నిర్వహణ, సిలెండరు నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించినప్పుడు మంటలు అదుపు చేసే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు తక్షణ చికిత్స అందించే పద్ధతులపై మెళకువలను నేర్పించారు.

ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ నిర్వాహకులు, మహిళలు, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

శ్రీనివాస పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

పెదనందిపాడు: కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని శ్రీనివాస పాఠశాలలో శనివారం ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు దాసరి శేషగిరిరావు మాట్లాడుతూ మహాభారతంలో కృష్ణునికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. సత్యం, ధర్మం కోసం ఆయన చేసిన పలు కార్యక్రమాలు పలువురు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ విద్యాసాగర గుప్తా, హెచ్ఎం శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణుని వేషాల్లో అలరిస్తున్న విద్యార్థులు

'చట్ట సభల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి'

నిజాంపట్నం: దేశ జనాభాలో అధిక శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభల్లో ఇతర రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అయిదు రోజులు ఢిల్లీలో పర్యటించి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, మాజీ ప్రధాని దేవగౌడ, బీజేపీ జాతీయ కార్యదర్శి రామ్‌దేవ్‌లను కలసి బీసీ సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీల అభ్యున్నతిని పట్టించుకున్నవారే లేరన్నారు. జనన, గణన నిష్పత్తిప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగ ప్రమోషన్‌లలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అదేవిధంగా పీహెచ్‌డీ పూర్తి చేసిన యువకులకు జ్యోతిరావు పూలే ఫెలోషిప్‌ను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. బీసీలకు సంబంధించిన పలు సమస్యలు అభివృద్ధి అంశాలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.



ఢిల్లీలో కేంద్రమంత్రి దత్తాత్రేయను కలిసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



ప్రత్తిపాడు ప్రధాన రహదారిలోని రోడ్డు మార్జిన్‌లో నీరు నిలిచి బురద మయంగా మారిన చిత్రం

మార్జిన్‌లో మట్టి తీశారు... వదిలేశారు

● వర్షం నీరు నిలిచి ఇబ్బందులు

ప్రత్తిపాడు: మేజర్ గ్రామ పంచాయతీ, నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ప్రత్తిపాడును తొలి నుంచి వేధిస్తున్న సమస్య పారిశుధ్యం. మరీ ముఖ్యంగా ప్రధాన రహదారిలో గతంలో జరిగిన పక్కా డ్రెయిన్ నిర్మాణంలో లోపాలు ఉండటంతో నీరు ముందుకు పోయే మార్గం లేకుండా ఉంది. దీనికి తోడు మార్జిన్స్ కూడా అస్తవ్యస్తంగా ఉండటం, ఉన్న కాలువలు పూడిపోవడం వలన వానా కాలంలో కొద్ది పాటి వర్షానికే రోడ్డుపై నీరు ప్రవహించే పరిస్థితి తరచుగా ఏర్పడుతుంది. దుకాణాల ముందు నీరు నిలబడకుండా ఆయా దుకాణదారులు మట్టి తోలించి బురద లేకుండా నీరు నిలబడకుండా చేసుకున్నారు. దీనిని గత పంచాయతీ పాలకులు రోడ్డు మార్జిన్‌లో మట్టి వలనే నీరు ఆగుతున్నాయంటూ మార్జిన్ మట్టిని మొత్తం తొలగించారు. అయినా ఏ మాత్రం ఉపయోగం లేకపోవడం, యధావిధిగా నీరు నిలబడి రోడ్డు మొత్తం బురదమయం కావడం జరిగింది. ప్రస్తుతం కూడా పంచాయతీ, ఆర్ అండ్ బీ అధికారులు అదే పద్దతిని కొనసాగించారు. రోడ్డు వెంట మార్జిన్‌లో మట్టిని తొలగించారు. రోడ్డును చదును చేసి డస్ట్ తోలించి బాగు చేస్తామన్నారు. కాని మట్టిని అయితే తీశారు కాని ఇంత వరకు మార్జిన్ గురించి పట్టించు కోలేదు. ఫలితం మార్జిన్ మొత్తం కొద్ది పాటి చినుకులకు బురద మయంగా మారి రోడ్డు దిగడానికి అవకాశం లేకుండా ఉంది. దీంతో అటు దుకాణదారులు ఇటు ప్రజలు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాగున్న దానిని చెడగొట్టి చోద్యం చూస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. కాలువలు శుభ్రం చేయిస్తే నీరు పోయే విధంగా చేస్తే ఈ సమస్య వుండదు. ఆ పనిని వదిలి బాగున్న రోడ్లపై పడి మట్టిని తీసుకెళుతున్నారంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్‌ను శుభ్రం చేసి నీరు నిలబడకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వీవీఐటీలో ముగిసిన ఒరాకిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం

పెదకాకాని: వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో గత వారం రోజులుగా జరుగుతున్న శిక్షణ శనివారం ముగిసిందని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వారం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (ఎపీఐటీఏ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులకు జావా ఫండమెంటల్స్, జావా ప్రోగ్రామింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒరాకిల్ సంస్థ నుంచి విచ్చేసిన నిపుణులు శిక్షణనిచ్చారు. ఏపీఐటీఏ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణ పొందిన అధ్యాపకులు తాము పొందిన విజ్ఞానంతో విద్యాబోధన చేయాలన్నారు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కృషి చేస్తున్నారన్నారు. నైపుణ్యాలతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 300 మంది అధ్యాపకులకు, 10 వేల మంది విద్యార్థులకు ఒరాకిల్‌తో కలిసి శిక్షణ నిస్తున్నామని తెలిపారు. ఒరాకిల్‌కు చెందిన సీనియర్ ట్రైనర్, ప్రియం దాస్ మాట్లాడుతూ వర్క్‌షాప్ సక్సెస్‌కు కారణమైన అధ్యాపకులను అభినందించారు. నైపున్యాలను అభివృద్ధి చేసుకోవడం నిరంతర ప్రక్రియ అన్నారు. నైపుణ్యాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమన్నారు. కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అధ్యాపకుడు సాంకేతిక అభివృద్ధి చెందాలన్నారు. తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని విద్యాబోధన చేయాలన్నారు. ప్రతి అధ్యాపకుడు నిరంతరం తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ విభాగాలకు చెందిన వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఛైర్మన్ విద్యాసాగర్, రాధాకృష్ణ తదితరులు

నష్టాలను తగ్గించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి : ఆర్ఎం

గుంటూరు: డిపోలలో నష్టాలను తగ్గించుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. ఎన్‌టిఆర్ బస్టాండ్‌లోని తన కార్యాలయంలో శనివారం గుంటూరు-1, 2 డిపోల అధికారులు, సూపర్‌వైజర్‌లు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ గుంటూరు-1 డిపో జూలై మాసంలో 72 లక్షలు నష్టాలు వచ్చాయని, ఇప్పటి వరకు డిపో రూ. 99.84 లక్షల నష్టాల్లో ఉన్నదన్నారు. అలాగే గుంటూరు-2 డిపో జూలైలో రూ. 8.56 లక్షల నష్టాల్లో ఉందని, ప్రస్తుతం డిపో రూ. 84 లక్షల లాభాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా డిపోల్లో లాభాలు వచ్చే రూట్‌లలో బస్సుల సంఖ్య పెంచుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీననుసరించి సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు బాధ్యతగా వ్యవహరించి నష్టాలను అధిగమించి లాభాల్లోకి రావాలని కోరారు. రాష్ట్రంలో కెల్లా అన్ని రీజియన్‌లలో గుంటూరు రీజియన్ ముందంజలో ఉన్నదన్నారు. అదే విధంగా ఆర్టీసీ అందిస్తోన్న రాయితీలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం కల్పించాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతోన్న ట్రాఫిక్ రద్దీ కారణంగా బస్టాండ్‌లో ప్రణాళికా బద్దంగా బస్సులను నిలుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా గుంటూరు-1, 2 డిపోల పరిస్థితిపై సమీక్షించారు.



సమీక్షా సమావేశంలో సూచనలిస్తోన్న ఆర్ఎం శ్రీహరి

సమావేశంలో డిప్యూటీ సీటీఎం వాణిశ్రీ, గుంటూరు 1, 2 డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి, శివరామ్, ట్రాఫిక్, గ్యారేజ్ ఇన్‌ఛార్జ్‌లు ఉన్నారు.

నేడు పూడివాడలో 'మన గుడి'

పూడివాడ(నగరం): మన గుడి కార్యక్రమాలు మండలంలో ఒకచోట నిర్వహిస్తున్నామని టీటీడీ ధర్మ ప్రచార మండలి జిల్లా కార్యదర్శి చింతల వెంకటశేషసాయి ప్రసాద్ అన్నారు. పూడివాడలోని శ్రీ హనుమత్ రాజ్యలక్ష్మి సత్యభామా సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయశుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం నగర సంకీర్తన నిర్వహించి వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ నెల 14వ తేదీన నగరంలోని శ్రీకృష్ణ మందిరంలో గోపూజ, ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మువ్వ సరోజనాభుడు పాల్గొన్నారు.

నీటి సంఘాల అధ్యక్షులు బాధ్యతాయుతంగా ఉండాలి

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె: ఖరీఫ్ సాగు రైతులకు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నియోజకవర్గంలోని నీటి సంఘాల అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతే రాజు అన్న నానుడి దృష్టిలో ఉంచుకుని టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో నదుల అనుసంధానం చేసి గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు అందించటం రైతులకు వరమన్నారు. పట్టిసీమను ప్రారంభించిన దగ్గర నుంచి గత సంవత్సరం రైతులు ఉన్నత దిగుబడులు పొందారన్నారు. ఈ సంవత్సరం జూన్ నెలలోనే కాల్వలకు సాగునీరు సరఫరా చేయటంతో మెరుగైన దిగుబడులను తీసుకువచ్చే విధంగా రైతులు సేద్యం చేయాలన్నారు. రైతుల పక్షపాతిగా టీడీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని దిగువ ప్రాంతాలకు సైతం ఆయా మండలాలకు సాగునీరు అందించటంలో నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతుల విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వ్యవసాయం, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రధాన మౌలిక సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను చూడలేక ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు, విమర్శలు ఎదురైనా అభివృద్ధి వైపు టీడీపీ ప్రభుత్వం దూసుకుపోతోందన్నారు.

కార్యక్రమంలో కూచినపూడి ఏఎంసీ చైర్మన్ పంతాని మురళీధర్ రావు, కృష్ణా పశ్చిమ డెల్టా ఉపాధ్యక్షులు బి.శరాబంది, నీటి సంఘాల అధ్యక్షులు యార్లగడ్డ బుచ్చిరావు, కూచిపూడి మోహన్‌రావు, రాగం కల్యాణ్, కొండెపు శ్రీనివాసరావు, అంజయ్య, బసవశంకర్ పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు


ఢిల్లీలో కేంద్రమంత్రి దత్తాత్రేయను కలిసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

నిజాంపట్నం: దేశ జనాభాలో అధిక శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభల్లో ఇతర రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అయిదు రోజులు ఢిల్లీలో పర్యటించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, మాజీ ప్రధాని దేవగౌడ, బీజేపీ జాతీయ కార్యదర్శి రామ్‌దేవ్‌లను కలసి బీసీ సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీల అభ్యున్నతిని పట్టించుకున్నవారే లేరన్నారు. జనన, గణన నిష్పత్తిప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగ ప్రమోషన్‌లలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అదేవిధంగా పీహెచ్‌డీ పూర్తి చేసిన యువకులకు జ్యోతిరావు పూలే ఫెలోషిప్‌ను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. బీసీలకు సంబంధించిన పలు సమస్యలు అభివృద్ధి అంశాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


గుళ్ళపల్లిలో ఎక్స్ కవేటర్‌తో ముఠుగు తొలగింపు

విద్యార్థి దశలో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

రూరల్ సీఐ వీరాంజనేయులు

రేపల్లె: విద్యార్థి దశ నుంచే చిన్నారులు జ్ఞాన సముపార్జన, సాంకేతిక, సమాచార శాస్త్ర విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని రూరల్ సీఐ వీరాంజనేయులన్నారు. శనివారం మార్ట్‌ఫోర్ట్ స్కూల్‌లో విద్యార్థులతో క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ, సామాజిక సేవ అలవర్చుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం చిన్నారులు చేసిన క్రీడావందనం, మార్చ్ పాస్ట్, పిరమిడ్ ఆసనాలు ప్రదర్శించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపల్ జోస్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపల్ ఎన్‌యస్ జోసఫ్, పేటేరు గ్రామసర్పంచ్ గోలి నాంచారమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రూరల్ సీఐ వీరాంజనేయులుకు జ్ఞాపికను అందిస్తున్న ప్రిన్సిపల్ జోస్ ఇమ్మానియేల్, మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

ముమ్మరంగా పంట కాల్వల మరమ్మతులు

చెరుకుపల్లి: ఖరీఫ్‌సాగుకు రైతన్నలు సన్నద్ధం కానున్న నేపథ్యంలో పంట కాల్వల మరమ్మతులను అధికారులు ముమ్మరం చేశారు. కాల్వల ద్వారా నీటి విడుదల ఇప్పటికే జరిగిపోయింది. చివరి భూములకు నీరు ఇంకా కాల్వల ద్వారా అందలేదు. ఈ నేపథ్యంలో గుళ్ళపల్లి చానల్‌లో శనివారం పూడిక తీత పనులను చేపట్టారు.

చానల్‌లో ముఠుగుతోపాటు అడ్డంకులను తొలగించి చానల్ మరమ్మతులు చేపట్టారు. ఆరుంబాక నీటి సంఘ అధ్యక్షుడు బొలగాని సుబ్బారావు పనులను పర్యవేక్షించారు.

రెవెన్యూ శాఖ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ శేషకుమార్

చెరుకుపల్లి: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శేషకుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామ సభలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామసభలో అడంగల్, పట్టాదార్ పాస్ పుస్తకాలు, భూమి చేర్పులు, మార్పులు, పేర్ల సవరణ చేసుకోవచ్చన్నారు. ఈ నెల 16 నుంచి 30 వరకు మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో డీటీ సుందరమ్మ, వీఆర్వో, వీఆర్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో జీవాలకు అందని వైద్యం


మూతపడిన పల్లపట్లలోని పశువైద్యశాల భవనం

నిజాంపట్నం: మండలంలో ప్రభుత్వ పశు వైద్య శాలల్లో సేవలు అందక పశువులను కోల్పోతున్న దుస్థితి నెలకొంది. పల్లపట్ల గ్రామంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో సిబ్బంది కొరత వల్ల సుమారు రెండు సంవత్సరాల నుంచి నామమాత్రపు సేవలు మాత్రమే అందుతున్నాయి. అదేవిధంగా దిండి, కొత్తపాలెం పంచాయతీల్లో ప్రభుత్వ వైద్యశాల లేకపోవటంతో ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. సకాలంలో వైద్యం అందక పశువులను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. వేసవి కాలంలో పశువులకు అనేక వ్యాధులు సోకటంతో వైద్య సలహాలు, సూచనలు అందక పశుపోషకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

నిజాంపట్నం, కూచినపూడి, అడవులదీవి, పల్లపట్ల గ్రామాల్లో మాత్రమే పశు వైద్యశాలలు ఉన్నాయి. వాటిలో కూడా సిబ్బంది సమృద్ధిగా లేకపోవటంతో ఉన్న సిబ్బంది డిప్యుటేషన్‌పై వేరే గ్రామాలకు వెళ్లటంతో వైద్యసేవలు నామమాత్రంగానే అందుతున్నాయి. పల్లపట్ల పశువైద్యశాల ఉన్నప్పటికీ రెగ్యులర్ వైద్యులు లేక వైద్య సేవలు స్తంభించటంతో లింగినేనివారిపాలెం, చింకపాలెం, ముత్తరాజుపాలెం, పట్టపువారిపాలెం, అల్లపర్రు గ్రామాల్లో పశువులకు జబ్బు చేసిన పుడు పల్లపట్ల వైద్యశాలలో చికిత్స చేయించేవారు. గత రెండు సంవత్సరాల నుంచి రెగ్యులర్ వైద్యులు లేక రైతులు నానా ఇక్కట్లు పడుతున్నారు.

పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిజాంపట్నం మండలంలోని పశువైద్య సిబ్బంది కొరతను తీర్చాలని పశుపోషకులు కోరుతున్నారు.

ఉత్సవమూర్తుల విగ్రహాలు బహూకరణ

అమరావతి: స్థానిక అమరేశ్వరస్వామి ఆలయంలో పురాతన ఉత్సవ మూర్తుల విగ్రహాలు అరిగిపోవడంతో వాటి స్థానంలో బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి వార్ల విగ్రహాలను ఆలయ పాలకమండలి సభ్యులు కొండవీటి నాగార్జున, నేరళ్ల హనుమంతరావులు బహూకరించారు.

తమిళనాడు నుంచి రూ.45 వేల ఖరీదైన రెండు విగ్రహాలను ఆలయ అర్చకులకు అందజేశారు. రెండు విగ్రహాలను ఆలయ పవిత్రోత్సవంలో భాగంగా సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం


భృగుబండలో అధ్వానంగా ఉన్న మురుగుకాల్వలు

సత్తెనపల్లి: సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, ముప్పాళ్ళ, పెదకూరపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో పారిశుధ్యం పడకేస్తుంది. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతుంది. దీనివల్ల పారిశుధ్యం క్షీణించి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో రోగాలు సంభవిస్తాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం మెరుగునకు మంజూరయ్యే ఎన్‌హెచ్‌ఆర్ నిధులు సక్రమంగా ఖర్చు చేయటంలేదని తెలుస్తుంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రతి గ్రామంలో పారిశుధ్యం మెరుగునకు ఏప్రిల్ మాసంలో పంచాయితీకి రూ.10 వేల చొప్పున ఎన్‌హెచ్‌ఆర్ నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో పంచాయతీ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వీధుల్లో చెత్త నిల్వలు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరిచి మురుగు కాల్వల వద్ద వీధుల్లో బ్లీచింగ్ చల్లాల్సి ఉంది. అవసరాన్ని బట్టి రసాయనిక మందులు చల్లాలి. నిధులు డ్రా చేస్తున్న సంబంధిత ఉద్యోగులు సక్రమంగా వినియోగించటం లేదని తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎం బ్యాంకు జాయింట్ ఖాతాలో జమయ్యే ఎన్ఆర్‌హెచ్ నిధులను వారి ఇద్దరి సంతకంతో డ్రా చేయాలి. ఆ నిధులతో వారిద్దరి పర్యవేక్షణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. కానీ మొక్కుబడిగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేనికారణంగా దుర్వినియోగం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత పంచాయతీ అధికారులు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపై దృష్టి సారించి ప్రజలు రోగాలబారిన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ముప్పాళ్ళ మండలంలోని గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం


సింపోజియంలో పాల్గొన్న విద్యార్థినులు

విద్యార్థులకు జాతీయ ఉద్యమంపై సింపోజియం

సత్తెనపల్లి: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రగతి పాఠశాలలో శనివారం విద్యార్థులకు జాతీయ ఉద్యమంపై సింపోజియం, డిబెట్ పోటీలను ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ మక్కెన అచ్చయ్య ప్రారంభించారు. 120 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు సేకరించిన సమాచారాన్ని పేపర్ ప్రజెంటేషన్ రూపంలోను, డిబెట్ రూపంలోను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో బహుమతులు అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మక్కెన పద్మజ తెలిపారు.

ఖాళీ స్థలాలను యజమానులు శుభ్రం చేసుకోవాలి : కమిషనర్


బి.శ్రీనివాసరావు

సత్తెనపల్లి: పురపాలక సంఘంలోని ఖాళీ స్థలాలను ప్రైవేటు స్థలాల యజమానులు శుభ్రం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు సూచించారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేయటం వల్ల చుట్టు ప్రక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. దీనివల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను శుభ్రం చేసుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ప్లాస్టిక్ గ్లాస్‌లు, కవర్లు విక్రయించరాదన్నారు. వ్యాపారులు కూడా పురపాలక సంఘానికి ఈ విషయంలో సహకరించాలన్నారు. వర్షాల నేపథ్యంలో పట్టణంలోని మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా గృహాలను నిర్మించిన వారు క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు పురపాలక సంఘానికి పూర్తి స్థాయిలో చెల్లించాల్సిన రుసుం చెల్లించాలన్నారు.

'సంప్రదాయాల ప్రాముఖ్యత తెలిపేందుకే ర్యాంప్ షో'

సత్తెనపల్లి: భారతదేశంలో బిన్న మతాలు, భిన్న జాతులు, ఆచార సంప్రదాయాలు, కట్టుబొట్టూ ఉన్నందున వీటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసేందుకే షోను నిర్వహించామని విద్యాకేంద్రం పాఠశాల డైరెక్టర్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని విద్యా కేంద్రం పాఠశాలలో శనివారం ర్యాంప్ షో నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి షోలో పాల్గొన్నారు. విద్యాకేంద్రం ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు గంటా నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి వెంకటనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థినుల ర్యాంప్ షో

ద్విచక్రవాహనదారులు హెల్మెట్లను ధరించాలి

ముప్పాళ్ళ: ద్విచక్రవాహనదారులు హెల్మెట్లను ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ భుజంగరావు అన్నారు. ముప్పాళ్ళలో హెల్మెట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న 20 మంది ద్విచక్ర వాహనదారులపై శనివారం కేసులు నమోదు చేసి రూ.2500 అపరాధరుసుం విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించటంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకొనే అవకాశం ఉందన్నారు.

16 నుంచి రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు

సత్తెనపల్లిరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 16 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ శంకరబాబు శనివారం తెలిపారు. అడంగుల్‌లో మార్పులు, చేర్పులు, చుక్కల భూము ల వివరాలు, సర్వే అర్జీలు, సెక్షన్- 22-ఎ కింద పొందుపరిచిన ప్రభుత్వ భూముల వివరాల మార్పులు, మీకోసం, మీ భూమి మీ సేవ ద్వారా వచ్చిన అర్జీలు, రెవెన్యూ సమస్యల ఫిర్యాదు సేకరించటం వంటి వాటిపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. గ్రామసభలు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద జరుగుతాయన్నారు. 16న పెదమక్కెన, 17న గుడిపూడి, నందిగామ, 18న కంటెపూడి, కొమెరపూడి, 19న గోరంట్ల, కట్టమూరు, 22న రెంటపాళ్ళ, పా కాలపాడు, 23న భట్లూరు, ఫణిదం, 24న అబ్బూరు, భీమవరం, 26న లక్కరాజుగార్లపాడు, కంకణాలపల్లి, 29న ధూళిపాళ్ళ, భృగుబండ, 30న వడ్డవల్లి, సత్తెనపల్లిలో సభలు జరుగుతాయన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రహదారికి మట్టితోలించి ఇబ్బందులు తొలగించరూ!


నడవటానికి వీలులేకుండా ఉన్న గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ ప్రక్కన రహదారి

భీమవరం(సత్తెనపల్లిరూరల్): రహదారికి మట్టి తోలించి తమ ఇబ్బందులు తొలగించరూ... అంటూ మండలంలోని భీమవరం గ్రామస్థులు అధికారులను వేడుకుంటున్నారు. గ్రామంలోని ఎన్టీఆర్ బొమ్మ పక్కన ఉన్న ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో నీరు నిలిచి చిత్తడిగా మారింది. ఆ రోడ్డు మార్గంలో ఉన్న గృహాల వారు ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఈ మార్గంలో నందిగామ, గుడిపూడి గ్రామాలకు వెళ్ళే డొంకరోడ్లు ఉన్నాయి. గ్రామంలోని రైతులు తమ పొలాలకు వెళ్ళాలన్నా ఈ మార్గంలోనే వెళ్ళాల్సి ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటి ఎదురుగా ఉన్న అరుగుల మీద కూర్చోవాలంటే వాహనాలు వచ్చిన సమయంలో బురదచింది మీద పడుతుందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారికి మట్టి తోలించి చదునుచేసి తమ ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్ కార్యక్రమం


రూరల్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తను చీపుర్లతో ఊడుస్తున్న లిథమ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సత్తెనపల్లిరూరల్: మండలంలోని ధూళిపాళ్ళ వద్ద గల లిథమ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం పట్టణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. రైల్వేస్టేషన్, ఏరియా వైద్యశాలలోని ఆవరణలో ఉన్న వ్యర్థాలను ఏరివేశారు. ఆవరణలను చీపుర్లతో శుభ్రంగా ఊడ్చారు. అనంతరం రూరల్ పోలీసుస్టేషన్ ఆవరణను కూడా శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికులకు, ఆసుపత్రిలోని రోగులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ కేవీజే కుమార్ ప్రారంభించగా ప్రిన్సిపాల్ శివారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టి.చంద్రశేఖరరావు, డీన్ స్లీవారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వరసాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	గౌతమ్‌నంద

ఆంధ్రజ్యోతి
సత్తెనపల్లి
5
గుంటూరు ● ఆదివారం 13 ఆగస్టు 2017
సత్తెనపల్లి। ముప్పాళ్ల। మేడికొండూరు

ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాల కరువు

ముప్పాళ్ళ: మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు లేక వైద్య ఆరోగ్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 14 గ్రామాలు ఉండగా కేవలం నాలుగు ఉప కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలినవి పంచాయతీ కార్యాలయాల్లోను, ప్రభుత్వ భవనాల్లోను నిర్వహిస్తున్నారు. దీంతో సరైన సదుపాయాలు లేక ఏఎన్ఎంలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఇరుకుపాలెం, దమ్మాలపాడు, మాదల, రుద్రవరం గ్రామాల్లో మాత్రమే శాశ్వత భవనాలు ఉన్నాయి. పలుదేవర్లపాడులో 15 సంవత్సరాల క్రితమే దాతల స్థల సహాయంతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరింది. నార్నెపాడు, పలుదేవర్లపాడు, బొల్లవరం, గోళ్ళపాడు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్వహిస్తున్నారు. చాగంటివారిపాలెం, లంకెల కూరపాడు గ్రామాల్లో గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నారు. కుందులవారిపాలెం, ముప్పాళ్ళలో అద్దె భవనాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సకాలంలో వైద్యసేవలు అందాలనే ఉద్ధేశ్యంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాలు శాశ్వత భవనాలు లేకపోవటంతో ఆశించిన మేర ఉపయోగపడటం లేదు. సరైన భవనాలు లేకపోవటంతో సిబ్బంది కూడా స్థానికంగా నివాసం ఉండటంలేదు. దీంతో గ్రామాలలో చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిన వారు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రం భవనాల నిర్మాణంపై దృష్టి సారించలేదని వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


శిథిలావస్థలో ఉన్న పలుదేవర్లపాడు ఆరోగ్య ఉపకేంద్రం



గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం


తొండపి పశువైద్యశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం

ఉన్నతాధికారులకు తెలియజేశాం



నాలుగు గ్రామాల్లో మాత్రమే శాశ్వత భవనాలు ఉన్నాయి. మిగిలినవి అద్దె భవనాల్లో ఏఎన్ఎంలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య ఉపకేంద్రాల పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేశాను. త్వరలోనే ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించేలా చర్యలు చేపడతాం. **- డాక్టర్ శ్రీజ్యోతి.**

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి


అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న అన్న అమృతహస్తం వంట సామగ్రి

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అన్న అమృత హస్తం పథకంలో భాగంగా వంటసామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఒక్కొక్క కేంద్రానికి రూ.5 వేల చొప్పున నిధులను కేటాయిస్తూ నగదును పంచాయతీ ఎకౌంట్‌లో జమచేసింది. వంట సామగ్రి కొనుగోలు బాధ్యత పంచాయతీలకు అప్పగించింది. మండలంలో ముప్పాళ్ళ, ఇరుకుపాలెం సెక్టార్ల పరిధిలో 43 వరకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క దానికి 5 వేల చొప్పున 43 కేంద్రాలకు రూ.2 లక్షల 15 వేల వరకు నగదును ఆయా పంచాయతీలకు అందజేసింది.

ఇప్పటివరకు సుమారు 25కి పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని కొనుగోలు చేసినట్లు సూపర్ వైజర్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరలోనే కొనుగోలు చేస్తామన్నారు.


పట్టణంలోని 9వ వార్డు మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషాలు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు.
- సత్తెనపల్లి.


లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో శనివారం ముందుగానే కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గోపిక, కృష్ణుడి వేషాలు ధరించారు. కృష్ణాష్టమి ప్రాధాన్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.
- సత్తెనపల్లి.



ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 11 కేసుల విచారణ

తెనాలి క్రైం : స్థానిక ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యాలయంలో శనివారం 11 కేసులు విచారణకు రాగా ఒకటి పరిష్కారం అయింది. పది వాయిదా పడినట్లు వన్ టౌన్ కానిస్టేబుల్ జి.మల్లేశ్వరరావు తెలిపారు. ఫ్యామిలీ కౌన్సిలర్లుగా ఖాజా సాంబశివరావు, రావూరి శివశంకరరావు, వడ్లమాను వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.సౌజన్య, వెచ్చా ఉషారాణి, మాదినేని వెంకటేశ్వర్లు వ్యవహరించినట్లు చెప్పారు.

దాల్‌మిల్ కార్మికుల సమ్మె విరమణ

తెనాలి క్రైం : కూలీ రేట్లు పెంచాలని కోరుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్న దాల్‌మిల్ ముఠా కార్మికులు ఎట్టకేలకు శనివారం సమ్మె విరమించారు. దాల్‌మిల్ అసోసియేషన్ తెలిపిన అంగీకారం ప్రకారం సమ్మె విరమించి తమ విధులకు హాజరైనట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పేర్కొన్నారు. కార్మిక శాఖాధికారి ఆర్.వెంకటేశ్వర్లు సమక్షంలో జరిపిన చర్చల్లో 50 కేజీల బస్తా రూ.5.70 బోనస్ రూ.7500-8500లకు, పీఎఫ్ రూ.7000-9000 వేలకు పెంపు చేసేందుకు ఒప్పందం కుదిరిందని చెప్పారు. కార్యక్రమంలో దాల్‌మిల్ అసోసియేషన్ ప్రతినిధులు నంబూరు వెంకట కృష్ణమూర్తి, పొన్నూరు నాగసూర్యశశిధరరావు, తటవర్తి సూర్యనారాయణ, జి.శివప్రసాదరావు, అద్దేపల్లి శ్యాంసుందర్, కార్మిక సంఘాల ప్రతినిధులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలి, చుక్కపల్లి శేషగిరిరావు, జి.వెంకట సుబ్బయ్య, కంచర్ల శివయ్య, శివారెడ్డి, అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఎనిమిది మంది అరెస్టు



కొల్లిపర : మండల పరిధిలోని పొట్టిదిబ్బ సమీపంలో శనివారం పోలీసులు కోడి పందేల స్థావరంపై దాడి చేశారు. ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద రూ.52,200, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జూదం, కోడి పందేలు, బహిరంగ మద్యపానం చట్ట విరుద్ధమన్నారు. గ్రామాల్లో కోడి పందేలు, జూదం విషయం పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులు



శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ జయలక్ష్మి తదితరులు

తెనాలి క్రైం: ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో మండలం అంతటా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని కఠెవరం గ్రామ దళిత వాడలో అంబేద్కర్ విజ్ఞాన వికాస్ భవన నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రూ.25 లక్షలతో అంబేద్కర్ భవన ఏర్పాటు చేసుకోవడం ముదావహమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంపల శివ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు, టీడీపీ నేతలు కంచర్ల ఏడుకొండలు, కంచర్ల చంద్రశేఖర్, పవన్ కుమార్, ప్రభుదాసు, నాగభూషణం, గ్రామ పెద్దలు సలగల రఘురామయ్య, మధిర సాంబయ్య, కంచర్ల మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఏఎస్ఎన్ విద్యార్థులు



విద్యార్థులతో కరస్పాండెంటెండ్ శివకుమార్, ప్రిన్సిపాల్ రాంచంద్

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు కేరళ రాష్ట్రం అలెప్పిలో ఈ నెల 14 నుంచి జరగనున్న సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. 47 కేజీల విభాగంలో కొర్రపాటి స్వాతి, మన్నెం భార్గవి, 52 కేజీల విభాగంలో తోట లావణ్య, 63 కేజీల విభాగంలో కె.స్వాతి, పురుషుల విభాగంలో 83 కేజీల విభాగంలో తోట గోపీనాథ్, 105 కేజీల విభాగంలో పి.శివసాయిప్రకాష్, 66 కేజీల విభాగంలో తెల్లమేకల గోపీ, 76 కేజీల విభాగంలో ఆర్.గోపీకృష్ణలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కొలసాని రాంచంద్ చెప్పారు. ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఎం ఫార్మసీ విద్యార్థులు సీనియర్స్ విభాగంలో 52 కేజీల విభాగంలో గంధం సుప్రియ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్, కోచ్ నల్లక శేషగిరిరావులు శనివారం అభినందించారు.

'స్వాతంత్ర్యం-మహిళలు' పై సదస్సు రేపు



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

తెనాలి క్రైం : గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో ఆగస్టు 14వ తేదీన జరిగే సదస్సును జయప్రదం చేయాలని డివిజన్ కన్వీనర్ ఎన్.రాజ్యలక్ష్మి సూచించారు. శనివారం స్థానిక ఎస్ఎన్ఎఫ్ కార్యాల యంలో జరిగిన శ్రామిక మహిళ సమావేశంలో ఆమె మాట్లాడారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యం-మహిళలు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నారని ఆమె వివరించారు. దేశ జనాభాలో సగంగా ఉన్న మహిళల స్థితిగతులపై జస్టిస్ పి.రజని, హైకోర్టు న్యాయమూర్తి హేమలత ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అరుణ, విజయలక్ష్మి, శివకుమారి, విజయకుమారి, మార్తమ్మ, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తైలాభిషేక మహోత్సవాలు



అబ్దుల్ రజాక్‌బాషా

తెనాలి క్రైం : అభిషేకం ద్వారా దేవుడి శక్తి కలిగి ఉండాలని రెవరెండ్ అబ్దుల్ రజాక్‌బాషా సందేశమిచ్చారు. మండలంలోని హాఫ్‌పేట బైబిలు మిషను ఎదుట ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగు తున్న బైబిలు మిషను తైలాభిషేక మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. స్వస్థిశాల వ్యవస్థాపక అధ్యక్షుడు రెవరెండ్ అబ్దుల్ రజాక్‌బాషా తైలాభిషేక ప్రార్థనలు నిర్వహించారు. అభిషేకం ద్వారా ఆత్మను, జ్ఞానం, దేవుడిశక్తిని పొందాలని సూచించారు. ఏ మనిషిని మనం దూషించరాదని, ద్వేషించరాదని అన్నారు. అధిక సంఖ్యలో క్రీస్తు ఆరాధకులు తైలాభిషేక మహోత్సవ ప్రార్థనలో గడిపారు. వారందరికీ ఆశీర్వాద భోజనం అందజేశారు. సభలను డి.సత్యబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో రెవరెండ్ జాన్ ఏసు రత్నం, కె.ఐజక్, శేఖర్ బాబు, జాన్ క్రిష్టాఫర్, కృపావరం, ప్రభాకర రావు, యేసేబు, సుందర్‌సింగ్, సమూయేలు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా తొలి చెంపపెట్టు



నివాళులర్పిస్తున్న డాక్టర్ చందు సాంబశివుడు, కాంగ్రెస్ నేతలు

తెనాలి క్రైం : దేశంలో బ్రిటీష్ పాలనకు తొలి చెంపపెట్టుగా క్విట్ ఇండియా ఉద్యమం నిలిచిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ, నెహ్రూ, ఇందిర పలువురి నేతలకు నివాళులర్పించారు. క్విట్ ఇండియా పిలుపులో భాగంగా 1942 ఆగస్టు 12న తెనాలిలో రైలును నిలిపివేయగా నాటి పోలీసులు విచక్షణారహితంగా ఏడుగురిపై కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్నారని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు హరిదాసు గౌరీశంకర్, షేక్ మహబూబ్, ఎన్.మల్లికార్జునరావు, షేక్ ఖలీల్, బి.శ్రీను, అమృతరాజు, దిలీప్, అయ్యప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాథన్ సేవలు అజరామరం



రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

తెనాలి క్రైం: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్.రంగనాథన్ జయంతి శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ తెనాలి శాఖ కార్యాలయంలో నిర్వహించారు. పలువురు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. గీతాంజలిమూర్తి, బాలరాజు, కృష్ణరాజులు రంగనాథన్ సేవలు అజరామరమని తెలిపారు. కార్యక్రమంలో అయినాల మల్లేశ్వరరావు, కన్నెగంటి వెంకట్రావు, శ్రీనివాసరావు, రాజశేఖరరాజు, జి.నాగయ్య తదతరులు పాల్గొన్నారు.

తెనాలి రైతు బజారులో

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-48, వంకాయ-22, బెండ-17, మిర్చి- 28, కాకర-14, బీర-14, క్యాబేజి- 22, క్యారెట్-66, దొండ-14, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-35, గోరుచిక్కుడు-24, దోస-15, సొర-07, పొట్ల-5, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-36, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 32, కీర-26, బీన్స్-72, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- నేనే రాజు నేనే మంత్రి, **స్వరాజ్-** నక్షత్రం , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ** - దువ్వాడ జగన్నాథం, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - దండుపాళ్యం, **లక్ష్మి-** లై, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** అవంతిక

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 08644-225900

16 నుంచి రైతు సేవలో రెవెన్యూ శాఖ

తహసీల్దార్ వెంకటరమణమూర్తి

కొల్లిపర : రైతులకు సంబంధించిన రెవెన్యూ రికార్డుల చేర్పులు, మార్పులు కోసం మండలంలోని గ్రామాల్లో రైతుల సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటరమణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆదేశాల మేరకు రైతుల సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలు ఈ నెల 16వతేది నుంచి 31వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతాయన్నారు. మండలంలోని రైతులు భూమికి సంబంధించిన మార్పులు, చేర్పులు ఉంటే గ్రామ సభల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఆధారాలు అందజేయాలన్నారు. ఈ నెల 16వతేదిన అత్తోట, 17న కుంచవరం, దంతలూరు, 18న సిరిపురం, 19న చివలూరు, 21న వల్లభాపురం, 22న మున్నంగి, 23న పిడపర్రు, 24న తూములూరు, 26న అన్నవరం, బొమ్మువానిపాలెం, 28న చెముడుబాడు, 29న దావులూరు, 30న కొల్లిపర గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటరమణమూర్తి

ఘనంగా సూర్యప్రకాశరావు సంస్మరణ సభ

తెనాలి టౌన్ : తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్‌లో వడ్లమూడి సూర్యప్రకాశరావు సంస్మరణ సభ శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజ్వలిత తెనాలి ఆధ్వర్యంలో వేడుక కన్నుల పండువగా జరిగింది. తెనాలి, పరిసర ప్రాంత హార్మోనిస్టులు పలువురికి వడ్లమూడి సూర్య ప్రకాశరావు స్మారక పురస్కారాలను వేదికపై అందజేశారు. ముఖ్యఅతిథిగా పెండేల వెంకట్రావు సూర్యప్రకాశరావు సేవలను కొనియాడారు. అనంతరం పురస్కార గ్రహీతలకు అవార్డులు అందజేశారు. బొల్లిముంత కృష్ణ, సైదారావు, చిలకా ప్రసాద్, ఎ.ప్రభాకరరావు, చిలకా నాంచారయ్య, తుమ్మల సాంబశివరావు, సీహెచ్ చంద్రశేఖర్, బి.శ్రీనివాసరావు, ఎ.దాసు, డి.సుబ్రహ్మణ్యం, శ్రీరాజు, సీహెచ్ శ్రీనివాసరావు, యోహాను, చిరంజీవి, కొల్లేటి రమేష్, అడవి రాముడు, ఆర్.ఉమా మహేశ్వరరావు, బాలకోటేశ్వరరావు పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమ నిర్వాహణకు చేయూతనిచ్చిన ప్రజ్వలిత వ్యవస్థాపకుడు నాగళ్ల వెంకటదుర్గాప్రసాద్‌కు హార్మోనిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సభ అనంతరం సూర్యప్రకాశరావు అనుంగు శిష్యుడు ఎం.రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో మహానందీశ్వర నాట్యమండలి తెనాలి వారితో భక్త చింతామణి నాటక ప్రదర్శన నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకట్రావు

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న నిరంకుశ పాలన

వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త శివకుమార్

మున్నంగి (కొల్లిపర) : రాష్ట్రంలో నిరంకుశ పాలన రాజ్యమేలుతోందని వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మున్నంగిలో గడప గడపకు వైసీపీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందడంలేదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేశారని వివరించారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోడేటి చంటి, జడ్పీటీసీ సభ్యురాలు భట్టిప్రోలు వెంకటలక్ష్మి, సర్పంచులు వేమూరి దీనమ్మ, కట్టా భారతి, మండల ఉపాధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, బొల్లిముంత పోతురాజు, అబ్దుల్ రజాక్, పాలకేంద్రం అధ్యక్షుడు ఆరిగ వీరారెడ్డి, వైసీపీ నాయకులు ఆరిగ కోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, లంకిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, బొల్లిముంత పాపారావు, మంద్రు రాజు, పిల్లి గంగాధర్, అడపాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని అందజేస్తున్న వైసీపీ సమన్వయకర్త శివకుమార్



కవాతు నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు



దేశభక్తి గీతాలకు నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

పరస్పర కేసుల నమోదు

తెనాలి క్రైం: స్థానిక బస్టాండ్ సమీపంలో శనివారం చిరువ్యాపారం చేసే ఒక మహిళ, తన వెనక బైక్‌పై ఆగిన వ్యక్తిని దుర్భాషలాడింది. ఇద్దరు ఘర్షణకు దిగి పరస్పరం దాడికి పాల్పడ్డారు. ఇద్దరి ఫిర్యాదు మేరకు స్థానిక టూ టౌన్ వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

లారీని ఢీకొన్న ఆటో

భట్టిప్రోలు: రహదారి పక్కన నిలిపిన లారీని వెనక నుండి ఆటో ఢీకొట్టిన ఘటన ఇది. స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలో ఆగిన లారీని శుక్రవారం భట్టిప్రోలు నుంచి చెరుకుపల్లి వైపు వెళుతున్న ఆటో ఢీకొట్టింది. ఆటో ముందుభాగం నుజ్జునుజ్జు అయింది. ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

గృహనిర్మాణ పత్రాల పంపిణీ

భట్టిప్రోలు: మండలంలోని అద్దేపల్లిలో రెండు సంవత్సరాల క్రితం అగ్నిప్రమాదంలో ఆరు గృహాలు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. సంఘటనలో బాధితులైన కసుకుర్తి భారతి, బడుగు సుభాషిణి, చేబ్రోలు జానేషు, నీలా సుభాషిణి, చేబ్రోలు మణిమ్మలకు గృహాలు మంజూరు కాగా వారికి శనివారం మంజూరు పత్రాలు అందజేశారు. అనివార్య కారణాల వల్ల మిగిలిన ఒక్క బాధితుడికి గృహం మంజూరు కాలేదని అతనికి కూడా త్వరలో గృహం మంజూరు చేయిస్తామని టీడీపీ నాయకులు తెలిపారు. రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు ఇచ్చిన హామీ మేరకు బాధితులకు గృహాలు మంజూరు చేయించారని నాయకులు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.మరియమ్మ, మండల కన్వీనర్ వై.శ్రీనివాసరావు, కె.సుందరరావు, యడ్ల జయశీలరావు, ఎస్.సుబ్బారావు, బి.శ్రీనివాసరావు, వి.శేషు, ఈడె శ్రీనివాసరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రణరంగ్‌చౌక్ వద్ద దృశ్య మాలికలు



దేశ సమైక్యతను నృత్యరూపకంలో ప్రదర్శిస్తున్న విద్యార్థులు



స్వాతంత్ర్య సమరయోధుడు శివరామకృష్ణయ్యను సత్కరిస్తున్న మంత్రులు



స్వాతంత్ర్య సమరయోధురాలు చెన్నుపాటి విద్యను సత్కరిస్తున్న మంత్రులు

ప్రైవేట్ విద్యార్థులకు ఆర్థిక సాయం



మాట్లాడుతున్న జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీధర్

తెనాలి క్రైం : ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సిరిపురపు శ్రీధర్ తెలిపారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. పేద విద్యార్థిని విద్యార్థుల కోసం భారతీ విద్యా పథకం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే వారికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. 1 నుంచి 10 తరగతులు, ఆపై ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఎంబీబీఎస్, బీఈడీ, లా చదివే వారికి ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపీ బ్రాహ్మిణ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటుగా పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, విద్యకు సంబంధించిన ధ్రువపత్రాలు సమర్పించాలని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు స్థానిక లేదా జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో తెనాలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జూటూరు సత్యనారాయణ, కౌన్సిలర్ ముదిగొండ శైలజ, డి.సుబ్రహ్మణ్యం, అబ్బూరి సామ్రాజ్యలక్ష్మి, సోమాటి సుబ్రహ్మణ్యం, వీఎన్ఎల్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కేశినేని నాని పరామర్శ

దుగ్గిరాల: ఇటీవల మండలంలోని మంచికల పూడికి చెందిన కోగంటి విజయ్‌కుమార్ మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని శనివారం పరామర్శించారు. విజయకుమార్ చిత్రపటం వద్ద నాని నివాళు లర్పించారు. కార్యక్రమంలో కోగంటి అజయ్ కుమార్, సుధీర్‌కుమార్, కాట్రగడ్డ నారాయణ రావు, టీడీపీ నేతలు కేసనేని శ్రీధర్, యేమినేని కోటేశ్వరరావు, అశోక్, లంకా రవీంద్ర, వాకా శ్రీను, యేమినేని బాబూరావు, మరీదు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ



(అబ్బనగూడవల్లి)వేమూరు : గ్రామానికి చెందిన కొండూరు నాగరత్నం అనే మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బం దుల్లో ఉంది. తనకు ప్రభుత్వం నుంచి సాయం అందించాలని ముఖ్యమంత్రికి అర్జీ పెట్టుకుంది. స్పందించిన ముఖ్యమంత్రి తమ సహాయ నిధి నుంచి రూ.35 వేలు చెక్కును మంత్రి నక్కా ఆనందబాబుకు పంపారు. ఆ చెక్కును మంత్రి శనివారం గుంటూరులోని ఆయన స్వగృహంలో నాగరత్నం కుటుంబానికి అందజేశారు.

పూరిల్లు దగ్ధం



కొల్లూరు : విద్యుదాఘాతానికి పూరిల్లు దగ్ధం అయిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానిక అంబేద్కర్ కాలనీలో ఆల పాటి చౌదరి అనే వ్యక్తికి సంబంధించిన పూరిం ట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెల రేగాయి. ఆ సమయంలో కుటుంబ సభ్యు లంతా సమీపంలోని పొలంలో వరి నారు పీకేం దుకు వెళ్లారు. చుట్టుపక్కల వారు మంటలను గమనించి ఆర్పేందుకు చేసిన ప్రయత్నాలు చేశారు. స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారు లకు సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం వచ్చేలోపు ఇంటిలోని వస్తువులన్నీ పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగి నట్లు బాధితులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు ప్రమాదం జరిగిన తీరును పరిశీ లించి వివరాలు నమోదు చేసుకున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

దుగ్గిరాల: వ్యక్తి అదృశ్యంపై దుగ్గిరాల పోలీ సులు కేసు నమోదు చేశారు. మండలంగ్రామం తుమ్మపూడికి చెందిన షేక్ మహ బూబ్ జానీ(45) గతనెల 9వ తేదీ నుంచి కనిపిం చడం లేదంటూ భార్య జరీనా శనివారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.మురళి తెలిపారు. 9వ తేదీ సాయం త్రం ఆరు గంటల సమయంలో ఇంజక్షన్ చేయించుకు వస్తానని ఇంటి నుంచి వెళ్లిన జానీ తిరిగి రాలేదని, ఆయనకి మతి స్థిమితం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

సమస్యలను పరిష్కారానికి రెవెన్యూ సభలు

దుగ్గిరాల: రైతుల సమస్యల పరిష్కారానికి రం గ్రామసభల ద్వారా కృషిచేయాలని తహసీ ల్దార్ ఎం. స్వర్ణలత పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ మండలంలోని 14 గ్రామాల్లో గ్రామసభలపై సిబ్బందితో శనివారం మాట్లాడారు. సర్వేయర్ విజయ్‌చార్లెస్, ఆర్ఐ పణికుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మనోసృజనాత్మకతకు డిజిటల్ క్లాసులు



డిజిటల్ క్లాస్‌కు హాజరైన విద్యార్థులు

వేమూరు: విద్యార్థుల్లో శాశ్వత బోధనాను భూతిని అందించేందుకు, అంతర్గతమైన సృజ నాత్మక శక్తిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాసుల విధానం ఎంతో మేలు చేస్తోంది. మానసిక శాస్త్రవేత్తలు విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వానికి రెండు సూచ నలు చేసింది. విన్న దాని కన్న చూసిందే ఎక్కువ జ్ఞాపకం ఉంటుంది. చూసిన ప్రక్రి యను స్వయంగా చేసి చూపిస్తే మరింత జ్ఞానం పొందుతారని తెలిపారు. ఈ సూచన లను దృష్టిలో పెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిజిటల్ క్లాసుల విభాగాన్ని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. తొలి విడతగా గుంటూరు జిల్లాలో 59 ఉన్నత పాఠ శాల్లోనే దీనిని ప్రవేశపెట్టారు. డైట్ కళాశాల పర్యవేక్షణలో ఈ విధానం అమలులో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సంబ ంధిత టైమ్‌టేబుల్‌ను ముందుగానే ప్రధానోపాధ్యా యులకు జిల్లా పర్యవేక్షకులు వాట్సాప్ సమాచారం అందిస్తున్నారు. దీని ఆధారంగా స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా 6 నుండి 10 తరగతుల విద్యార్థుల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియాలకు వేర్వేరుగా సబ్జెక్టుల వారీగా ఈ క్లాసులు నడుపుతున్నారు. ఈ ప్రక్రియ సాగిస్తున్న పాఠశాలల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. 8, 9, 10 తరగతుల వారికి ఏడు, 6, 7 తరగతుల వారికి ఆరు సబ్జెక్టుల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. పాఠ్యాంశాలకు చెందినవే కాకుండా జనరల్ నాలెడ్జ్‌కి చెందిన అనేక అం శాలు, గణితం, సైన్స్‌కు చెందిన ప్రయోగాత్మక అంశాలను కూడా విశద పరచడం జరుగుతోంది. ఈ విధానం ద్వారా విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచుకుంటున్నారు. వారిలోని సృజనాత్మకశక్తి ద్వారా ఆయా తరగతుల్లో మంచి ఫలి తాలు కూడా సాధిస్తున్నారు. సైన్స్ విభాగానికి సంబం ధించి ఆలోచిస్తే డిజిటల్ ద్వారా తెలుసుకున్న అంశాలను తిరిగి స్వయంగా పరిశోధనాత్మకంగా తెలుసుకునేందుకు పాఠశాలల్లో ల్యాబ్స్ లేవు. వాటి ఏర్పాటు అవసరమని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ ప్రక్రియ తమకెంతో ప్రయోజనకారిగా ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ విధానం ప్రవేశ పెట్టాలని విద్యార్థి లోకం కోరుతోంది.

సబ్జెక్టు మరిచిపోలేం



డిజిటల్ క్లాసుల ద్వారా పిక్చర్ చూసి విషయం తెలుసుకోవడం ద్వారా ఎక్కువ ప్రయోజనం కలుగు తోంది. ముఖ్యంగా సబ్జెక్టు మరిచి పోలేం. ఈ విధానం ఎంతో బాగుంది.
- టి.అశ్విత, విద్యార్థిని

అవగాహన పెరిగింది



టెక్ట్స్ బుక్స్ ద్వారా అర్థం కాని వాటిని చూసి అవగాహన పెరిగింది. డిజిటల్ క్లాసుల విధానం దోహద పడుతుంది. ముఖ్యంగా సైన్స్ పరి శోధనలకు ల్యాబ్స్ ఏర్పాటు అవసరం.
- టి.ప్రేమ్‌చంద్, విద్యార్థి

నిరంతర శిక్షణ



పాఠశాలల్లో నిరంతర శిక్షణను అందించగలుగుతున్నాం. ఏ సమ యంలోనైనా నెట్ ద్వారా సంబంధిత క్లాసులు నిర్వహించవచ్చు. ఉపా ధ్యాయులు సెలవు పెట్టినా ఫర్వాలే దు. **- ధూళిపాళ్ల లక్ష్మి, హెచ్ఎం**

పేకాట స్థావరంపై దాడి

● రూ.3 లక్షల 885లు స్వాధీనం ● 11 మంది జూదరులు అరెస్టు



నగదు స్వాధీనం చేసుకుంటున్న ఎస్ఐ, పోలీసులు

కొల్లూరు : పేకాట స్థావరంపై పోలీసులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గాజుల్లంక శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడుల్లో 11 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3 లక్షల 885 నగదును స్వాధీ నం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. జూదరులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన వివ రించారు. దాడుల్లో ఎస్ఐ, పోలీసు సిబ్బంది సాధారణ దుస్తుల్లో పాల్గొనడం గమనార్హం.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

అమృతలూరు : రైతుల భూముల రికార్డుల మార్పులు, చేర్పులకు మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు ని ర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామసభల్లో ఏవైనా సవరణలు ఉంటే పరిష్కారిం చనున్నట్లు వివరించారు. 16న కూచిపూడి వీఆర్వోఓ కార్యా లయం, 17 యడవూరు, 18 మూల్పూరు, 19 పెదపూడి, 21 కోరుతాడిపర్రు, వామనగుంటపాలెం, 22 మోపర్రు, 23 తురు మెళ్ళ, 24 అమృతలూరు, 26 పాంచాళవరం, 30 ప్యాపర్రు, 31వ తేదీన బోడపాడు పంచాయతీ కార్యాలయాల వద్ద, 27న గోవాడ, 28 యలవర్రు, 29 ఇంటూరు గ్రామకచేరీల వద్ద గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

గ్రైటనాల్జెస్‌లో శ్రీకృష్ణాష్టమి సందడి



శ్రీకృష్ణుడి వేషధారణలో అలరిస్తున్న చిన్నారులు

దుగ్గిరాల: మండలంలోని మోరంపూడి గ్రైటనాల్జెస్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం నిర్వహించారు. డైరెక్టర్ వంగర హేమచంద, సెక్రటరీ ఉదయార్కులు విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యతను తెలియజేశారు. చిన్నారులు పలు వురు శ్రీకృష్ణుడు, చిన్నికృష్ణుడు వేషధారణలతో అలరించారు. చిన్నారులు గోపికా, కృష్ణుల నృత్యంతో కనువిందు చేశారు. చిన్నారులతో ఉట్టి కొట్టించి పండుగ రెండ్రోజులు ముందుగానే వచ్చిందా.. అన్నంత సందడి చేశారు. తల్లిదండ్రులు శ్రీకృష్ణవేష ధారణలో చిన్నారులను చూసి మురిసిపోయారు. పాఠశాల ప్రాం గణంలో కృష్ణాష్టమి వేడుకలు కనువిందు చేశాయి.

బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సాయం



మాట్లాడుతున్న కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీధర్

కొల్లూరు : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనున్నట్లు జిల్లా బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త సిరిపురపు శ్రీధర్ తెలిపారు. శనివారం కొల్లూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీ విద్యా పథకం ద్వారా ఒకటి నుంచి పీజీ వరకు చదివే వారికి ఈ పథకం ద్వారా ఆర్థిక సాయానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.ఏపీ బ్రాహ్మిణ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. విద్యార్హత, ఇతర ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల న్నారు. వేద విద్య, విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభు త్వం ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. సమావేశంలో వేమూరు నియోజకవర్గ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సమన్వయ కర్త మేడూరి శ్రీనివాసమూర్తి, బ్రాహ్మణ సంఘ నాయకులు జనస్వామి, గోపాలకృష్ణమూర్తి, సుధీర్, కార్తికేయ, విశ్వనాథ్, గాడేపల్లి శివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసమాఖ్య ఈసీ సభ్యులకు శిక్షణ

చినకంచర్ల (శావల్యాపురం): మండలంలోని చినకంచర్ల గ్రామంలో శనివారం గ్రామ సమాఖ్య ఈసీ సభ్యులకు వెలుగు, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రూపులో నాయకత్వ మార్పులు చేసుకుంటూ ఉండాలని, బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించాలని, సంఘాలు బలోపేతం చేయాలని అన్నారు. ఆర్థిక వనరులను పెంచుకుంటూ గ్రూపుల్లోని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.



వలలో పడొద్దు!

- పెరుగుతున్న సైబర్ నేరాలు
- వివరాలు చెబితే ఖాతాలు ఖాళీ
- తెలియని నంబర్ల నుంచి వస్తున్న ఫోన్‌కాల్స్
- స్పందించవద్దంటున్న సాంకేతిక నిపుణులు

రూ.25వేలు పోయాయి

హలో.. రమణారెడ్డి గారేనా?, మీ ఏటీఎం నంబరు కాలపరిమితి ముగిసింది కార్డుపై ఉన్న నంబరు చెప్పగలరా అని ఫోన్ వచ్చింది. నంబరు చెప్పేలోపే అకౌంట్‌లో డబ్బులు కట్ అయినట్టు సెల్‌కు మెసేజ్ వచ్చింది. తక్షణమే కెనరా బ్యాంకుకు వెళ్లి మెసేజ్ చూపించా. బ్యాంక్ సిబ్బంది ఖాతాను హోల్డ్‌లో పెట్టారు. అప్పటికే రూ.25వేలు ఖాతా నుంచి డ్రా అయిపోయాయి.

- కంది రమణారెడ్డి, వెల్లటూరు

నగదు మాయం..

ఎవరూ తీయకపోయినా స్టేట్‌బ్యాంక్‌లో ఉన్న నగదు రూ.7,500 తీస్తున్నట్లు కాశ్మీర్‌లో ఆర్మీలో పనిచేస్తున్న నా భర్త ఆళ్ల కోటిరెడ్డి ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. ఆయన ఫోన్ చేసి వివరాలు అడిగారు. ఎవరో ఫోన్ చేసి హిందీలో మాట్లాడుతూ అకౌంట్ నంబరు చెప్పమని అడిగారంటూ తెలిపా. వెంటనే ఆయన బ్యాంకు వెళ్లి విషయం తెలియజేయాలని సూచించారు. ఖాతాను హోల్డ్‌లో పెట్టడం జరిగింది.

- ఆళ్ల కోటేశ్వరి, పేరూరుపాడు

బొల్లాపల్లి : ప్రపంచదేశాలన్నీ ఇంటర్నెట్‌లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రతిఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ ఉంది. అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ల రోజురోజుకు పెరిగిపోతున్నారు. ప్రస్తుతం బ్యాంక్ ఖాతాదారులు వివరాలు చెబితే ఖాతాలు ఖాళీ అయిపోతున్నాయి. హలో.. మీ ఏటీఎం కార్డు కాలపరిమితి ముగియనుంది. దయచేసి కొత్త కార్డు రెన్యువల్ చేయడానికి ఏటీఎం కార్డుపై ఉన్న నంబరు చెప్పగలరంటూ ఫోన్ చేసి ఖాతాలోని నగదును దోచుకుంటున్నారు. ఇంటర్నేషన్ నంబర్లతో ఫోన్లు చేసి సమాచారం అడిగిన వెంటనే వివరాలు చెప్పే లోపే మొబైల్ బ్యాంకింగ్, పాస్‌వార్డ్, స్మార్ట్‌ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం, ఫొటోలు వెళ్లిపోతాయి. నేరగాళ్లు సునాయాసంగా ఖాతాల్లోని డబ్బులను ఖాళీ చేస్తారు. ఇలాంటి సంఘటనలు వినుకొండ నియోజకవర్గ స్థాయిలో చాలా జరిగాయి. బ్యాంక్ అధికారులను సంప్రదిస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. చాలా మంది సొమ్ముపోగొట్టుకున్న బాధితులు స్టేషన్ల చుట్టూ తిరగలేక మౌనంగా ఉండిపోవాల్సి వస్తుంది. నిరక్షరాస్యులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు.





బ్యాంక్ వివరాలు చెప్పొద్దు...

మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం వినియోగదారులకు ఇంటర్నేషనల్ కాల్స్ తెలియని నంబర్లతో ఫోన్ చేస్తే బ్యాంక్‌కు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వకూడదు. సాధ్యమైనంతవరకు ఫోన్ కట్ చేయడం ఉత్తమం. బ్యాంక్ అకౌంట్‌లపై అనుమానాలు ఉంటే నేరుగా బ్యాంక్‌కు వెళ్లి అధికారులను సంప్రదించాలి. ఏటీఎం సెంటర్లకు వెళ్లినప్పుడు పిన్ నంబరు ఇతరులకు తెలియకుండా చూసుకోవాలి.

- ఎస్ఐ ఎం.విజయ్‌చరణ్

మున్సిపల్ వైస్ చైర్మన్ గృహప్రవేశం



ఎమ్మెల్యే జీవీ దంపతులను సన్మానిస్తున్న వైస్‌చైర్మన్ పెండెల దంపతులు

వినుకొండ: మున్సిపల్ వైస్‌చైర్మన్ పెండెల శ్రీనివాసరావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ దంపతులు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులను ఘనంగా సత్కరించారు.

డీసీసీ అధ్యక్షుడు మక్కెనకు పరామర్శ



మక్కెన చినరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ

వినుకొండ : పితృ వియోగం చెందిన డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావుకు వైసీపీ గురజాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసు మహేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీలు స్థానిక రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం పరామర్శించారు. మక్కెన చినరామయ్యకు నివాళులర్పించారు.

వైభవంగా బొల్లా గృహప్రవేశం


వినుకొండ: వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని లాయర్స్‌స్ట్రీట్‌లో ఇటీవల ఆయన నూతనంగా గృహన్ని నిర్మించారు. గురువారం ఆయన గృహంలోకి ప్రవేశించగా, శుక్రవారం ఉదయం హోమాలు, సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఈ పూజల్లో బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబసభ్యులందరూ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా హాజరైన ప్రజలు బ్రహ్మనాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విజ్ఞాన్ సంస్థల ఎండీ లావు కృష్ణదేవరాయలు, పలువురు వైసీపీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నేతలు, వివిధ పార్టీల నాయకులు తరలివచ్చారు.



గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన విజ్ఞాన్ సంస్థల ఎండీ లావు కృష్ణదేవరాయలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు





చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

వినుకొండరూరల్: ఆటోబోల్తా పడి ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని కోటప్పనగర్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. మండలంలోని గోనుగుంట్లవారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పాలడుగు వేణుబాబు, కొట్టె ఆదినారాయణ చిరు వ్యాపారులు. ఏల్చూరు వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో కోటప్పనగర్ సమీపంలోకి రాగానే ఆటో లైట్లు ఒక్కసారిగా ఆగిపోవడంతో రోడ్డు కనిపించగా బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనచోదకులు 108కు సమాచారం ఇచ్చారు. వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమచికిత్స అనంతరం ఓ ప్రైవేటు హాస్పటల్‌కు తీసుకెళ్లారు.

సాగర్‌జలాలను సింగరచెరువుకు విడుదల చేయాలి

సీపీఐ నాయకులు

వినుకొండ: సాగర్‌జలాలను సింగరచెరువుకు తక్షణమే విడుదల చేయాలని సీపీఐ నేతలు కోరారు. పట్టణ సమీపంలోని ఉప్పరపాలెం వద్ద గల సింగరచెరువును సీపీఐ నేతల బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీరు అందించే సింగరచెరువుకు సాగర్ జలాలను విడుదల చేసి చెరువును పూర్తిసామర్థ్యంతో నింపాలన్నారు. దీని ద్వారా వినుకొండ మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సాగర్ కుడికాలువ పనులు జరుగుతున్నాయనే నెపంతో నీరు విడుదల చేయకుండా కుంటిసాకులు చెబుతున్నారని, చెరువులో నీటి సామర్థ్యం రోజురోజుకు తగ్గిపోతూ పట్టణానికి మంచినీటి ముప్పు పొంచి ఉండే ప్రమాదం ఉందన్నారు. అధికారులు తక్షణమే సింగరచెరువును నింపేందుకు సాగర్ జలాలను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సండ్రపాటి సైదా, బూదాల చిన్నా, మారుతివరప్రసాద్, సిలార్, ఎన్.శ్రీనివాసరావు, దానియేలు, బూదాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సింగరచెరువును పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

వర్షాల కోసం రాములవారికి పొంగళ్లు

నూజెండ్ల: మండల కేంద్రమైన నూజెండ్లలో వర్షాల కోసం రాములు వారికి పొంగళ్లను శనివారం నిర్వహించారు. గత ఐదు వారాలుగా గ్రామంలోని యోగయ్య స్వామి పాదులకు భక్తులు జలాభిషేకం నిర్వహించారు. ఆదివారం యోగయ్యస్వామికి పొంగళ్లు చేసి నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు పడి గ్రామం సుభిక్షంగా ఉండాలని సామూహిక వనభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సొసైటీ ఆధ్వర్యంలో తాగునీటి బోరు ఏర్పాటు

అంగలూరు(ఈపూరు): మండలంలోని అంగలూరు గ్రామంలో పీఏసీఎస్ నిధులతో శనివారం సొసైటీ కార్యాలయం వద్ద బోరు వేయించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు ఫ్లోరైడ్ నీటితో అవస్థలు పడుతున్న ప్రజల కోసం రూ.3లక్షల సొసైటీ నిధులతో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం ముందుగా బోరు వేయించడం జరిగిందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగుల సుబ్బయ్య, టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు మునుగోటి మల్లయ్య, నర్రా రమణయ్య, రాంబాబు, సొసైటీ కార్యదర్శి కన్నెదారి కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

ఈపూరు: జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకోవడం ద్వారా విజ్ఞానాన్ని సంపాదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

వినుకొండ: స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డులోని హర్ష హైస్కూల్లో కష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఉట్టి కొడుతున్న హర్ష హైస్కూల్ విద్యార్థులు

● **ఈపూరు:** మండల గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం జరుపుకున్నారు. ఈపూరు, వనికుంట, ఊడిజర్ల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రీకృష్ణాష్టమి గురించి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. పిల్లలతో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేయించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, పద్మజారాణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఊడిజర్లలో కృష్ణాష్టమి వేడుకల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

వినుకొండ: ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కాలేజీ వద్ద ఏఐఎప్ఎఫ్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని, ఈ 81 ఏళ్ల పోరాటాల్లో విద్యార్థుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిందన్నారు. నేడు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పలురకాల విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. సంక్షేమ హాస్టళ్లను నిర్మించి పేద, బలహీన వర్గాలకు అన్నివర్గాలతో కూడిన విద్యను అందించాలని పోరాటం నడిపిందన్నారు. ఏఐఎస్ఎఫ్ చేసిన అనేక పోరాటాల ద్వారా విద్యారంగంలో మార్పులు చోటు చేసుకొని ప్రభుత్వాలు విద్యార్థులకు రావాల్సిన అన్నిరకాల సంక్షేమకార్యక్రమాలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా నాయకులు ఎస్‌కె.కరీం, రవి, బాబు, ఇస్మాయిల్, విష్ణు, అనిల్ తదితరులు పాల్గొన్నరు.


జెండాతో ఏఐఎస్ఎఫ్ నాయకులు

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

కాంగ్రెస్ పార్టీ నేతల ఆర్థికసాయం


దుస్తులు, ఆర్థికసాయాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వినుకొండ: స్థానిక ఇందిరానగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న హబీబుల్లా అనే మహిళకు డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు తండ్రి మక్కెన చినరామయ్య జ్ఞాపకార్థం రూ.5వేలను, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల ప్రసాద్, ముత్తినేని వెంకటేశ్వర్లు, మక్కెన వేణు, రెడ్డి వెంకటరత్నం, పొట్లపాడు వలి, ఎలిశెట్టి నరసింహారావు, మైల శ్రీను, శాఖమూరి శివనాగేశ్వరరావు, ముత్తినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమం

శావల్యాపురం: వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో శావల్యాపురం నుంచి పిచికలపాలెం వెళ్లేదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు గుంతలు తీసే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కిలో మీటరుకు 400 మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటడం జరుగుతుందని, వీటిని సంరక్షణ చేసేందుకు డ్వాక్రా సంఘాల్లోని పేదమహిళలకు మూడు సంవత్సరాలకు రూ.2.25లక్షలను ప్రభుత్వం అందజేస్తుందని సీసీ రమణారెడ్డి తెలిపారు. మండలంలో 10 కిలోమీటర్ల మేర మొక్కలు నాటడానికి సిద్ధం చేస్తున్న తెలియజేశారు.


మొక్కలు నాటడానికి గుంతలు తీయిస్తున్న సిబ్బంది

కొండలరాయునిపాలెంలో సంగం డెయిరీ బోనస్ పంపిణీ

నూజెండ్ల: మండలంలోని కొండలరాయునిపాలెం గ్రామంలో సంగం డెయిరీ మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు బోనస్‌ను శనివారం పంపిణీ చేశారు. గ్రామంలోని పాల సేకరణ బి-సెంటర్‌లో రూ.7.56లక్షలను పాల ఉత్పత్తిదారులకు అందజేశారు. అత్యధికంగా పాలు పోసిన ఎన్. శ్రీనివాసరావుకు రూ.35,889, ఎన్. నాసరయ్యకు రూ.33,552, జె.సీతారామయ్య రూ. 27,851 అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పాడి పరిశ్రమ గ్రామీణ ప్రాంత రైతులకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగండెయిరీ డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, పాల కేంద్రాల అధ్యక్షకార్యదర్శులు జె.లింగారావు, ప్రసాద్, సూపర్‌వైజర్ రామకోటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ మేనేజర్ యోగేశ్వరరావు

పాత ప్రభుత్వాస్పత్రి శిథిల భవనం కూల్చివేత

● ముస్సిపాలిటీకి అప్పగించాలని మంత్రి ప్రత్తిపాటి సూచన

చిలకలూరిపేట టౌన్ : పట్టణ నడిబొడ్డున 12 సెంట్ల విస్తీర్ణంలో నిరుపయోగంగా ఉన్న పాత ప్రభుత్వాసుపత్రి శిథిల భవనాన్ని కూల్చివేస్తున్నారు. 60 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనంలో 15 సంవత్సరాల వరకు సామాజిక ఆసుపత్రి కొనసాగింది. జనాభాకు తగిన విధంగా సేవలు అందించేందుకు భవనం సరిపోకపోవడంతో చీరాల రహదారిలో నిర్మించిన నూతన భవనంలోకి సామాజిక ఆసుపత్రిని మార్చారు. నాటి నుంచి రెండు సంవత్సరాల వరకు ఈ ఆసుపత్రిలో మలేరియా విభాగం కొనసాగుతూ వచ్చింది. అయితే భవనం శిథిలావస్థకు చేరడంతో వారు ఖాళీ చేశారు. ఖాళీగా ఉన్న భవనంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడం, పెరిగిన పిచ్చిచెట్లు కారణంగా పాములు, పందులు, కుక్కలు సంచరిస్తుండడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు భవనాన్ని కూల్చివేయాలని వైద్యాధికారులకు మంత్రి ప్రత్తిపాటి సూచించారు. ఈ నేపథ్యంలో టెండరు దక్కించుకున్న మచిలీపట్నంకు చెందిన కాంట్రాక్టర్ భవనాన్ని కూల్చివేసే పనులు చేపట్టాడు. వాణిజ్య ప్రాంతంలో ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం స్థలాన్ని మున్సిపాలిటీకి బదలాయించాలని వైద్యవిధానపరిషత్ అధికారులకు మంత్రి సూచించారు. ఈ విస్తీర్ణంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడమా? లేదా వైద్యశాలకు సంబంధించిన కార్యకలాపాలకు వినియోగించుకోవడమా? అన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బదలాయింపు పూర్తయితే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే అవకాశం ఉంది.

కారుచోలలో ఎక్సైజ్ అధికారుల దాడులు

యడ్లపాడు: మండలంలోని కారుచోల గ్రామంలో ఎక్సైజ్ సీఐ బి.లత ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం బెల్టు దుకాణం నిర్వహిస్తున్న సయ్యద్ జానీబాషాను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 14 మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జానీబాషాను చిలకలూరిపేట కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు సీఐ లత పేర్కొన్నారు.